www.jagritiweekly.com
సంపుటి : 76 సంచిక : 22 పుటలు : 60

# జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ ఫాల్గుణ అమావాస్య
08-14 ఏప్రిల్ 2024
వెల : ₹20/-







## సహనం... అసహనం..

## ఉషోదయంతో పరిచయం

అందరికి ఉగాది శుభాకాంక్షలు...

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

अँधेरा हटेगा...
सूरज निकलेगा...
कमल खिलेगा...

చీకట్లు తొలగిపోతాయి...
సూర్యుడు ఉదయిస్తాడు...
కమలం వికసిస్తుంది...

**06 ఏప్రిల్ 2024**

జాతీయవాదాన్ని నరనరాన నింపుకొని దేశంకోసం, పార్టీకోసం, ప్రాణాలర్పించిన కార్యకర్తలను స్మరించుకుంటూ..

ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు కృషి సల్పిన బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, మద్దతుదారులందరికీ పేరుపేరునా

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**పోరెడ్డి కిషోర్ రెడ్డి**
రాష్ట్ర అధికార ప్రతినిధి, భాజపా – తెలంగాణ


SRI ADI SHANKARACHARYA
Hampi Raja Gopuram
16 Carners
Golden Mukha Kamala
Donated by Sri Krishna Devaraya
Sri Vidyaranya Swamyji Blessing to
Harihara Bukkarayalu ( 1336 )
SRI BHUVANESHWARI DEVI
SRI VIRUPAKSHA SWAMY (SWAYAMBHU). HAMPI
SALIGRAMAS
SRI CHAKRA
SRI VIDYARANYA SWAMYJI PADUKA

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

**జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

కె. దుర్గారెడ్డి అసోసియేట్ ఎడిటర్
సబ్ ఎడిటర్ **9959991304**

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ




ముఖపత్ర కథనం

**సహనం.. అసహనం..**

6లో

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

**విడి ప్రతి రూ.20**

**5 సం॥ల చందా రూ.4000** | **సంవత్సర చందా రూ.850**

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust,**
**92001006140532 5, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

నిమిషాలూ, గంటలూ ఎన్ని కాలగర్భంలో కలిసిపోయాయో ఎవరు చెప్పగలరు? కానీ వీటిలో మొత్తం మానవ సమాజ ప్రస్థానాన్ని మలుపు తిప్పినవి అతి స్వల్పమే. వాటిలోనే ఉన్నాయి కొన్ని క్షణాలు – చరిత్ర వినీలాకాశంలో చారిత్రక ఘట్టాలని వేగుచుక్కల్లా ధగధగ మెరిపించినవి. విశ్వమానవాళి కళ్లు చెదిరేటట్టు చేసినవి. మొత్తం మానవాళి దృష్టిని తమ వైపు తిప్పుకున్నాయవి. శోభకృత్ నామ సంవత్సరం అలాంటి ఘడియను తెచ్చింది. అదే, అయోధ్యలో బాలక్‌రామ్ ప్రాణప్రతిష్ఠ జరిగిన మహత్తర క్షణం. క్రోధినామ సంవత్సరంలోకి మనం ప్రవేశిస్తున్న క్షణంలో ఈ సంగతి స్మరించుకోవడం అనివార్యం కదా!

ముందుగా క్రోధి శుభాకాంక్షలు. ఒక జాతి చిరస్మరణీయమని భావించే ఆ క్షణం దగ్గరకి చేరడానికి ముందు ఎంతో పోరాటం ఉంటుంది. సంఘర్షణ ఉంటుంది. తపస్సు ఉంటుంది. అయోధ్యలో నిర్మించుకున్న రామ మందిరంలో రామచంద్ర ప్రభువును దర్శించుకునే అసాధారణ అవకాశం ఇచ్చింది శోభకృత్ . ఆ మధ్యలో దాదాపు ఏడు శోభకృత్‌లు వచ్చి వెళ్లాయి. అందుకే ఈ శోభకృత్ వేరు. కటిక దారిద్ర్యం నుంచి భారత్ బయటపడిందని ఇప్పుడు చెప్పుకోవచ్చు అన్న సర్వేక్షణ ఈ శోభకృత్ తెచ్చిన శుభ వర్తమానమే. ఉగాది పచ్చడిలోని షడ్రుచులను జీవితానికి వర్తింపచేస్తారు. కాలానికి కూడా రుచులు ఉంటాయి. కొన్ని కొన్ని లక్షణాలనే రుచులతో పోల్చుకోవచ్చు. అందులో చేదు ఘటనలు ఉంటాయి. మధురక్షణాలు ఉంటాయి. కానీ హిందూ సమాజం చిరకాలం పాటు చేదునే ఎక్కువగా మింగవలసి వచ్చింది. మధురక్షణాలు కొన్నే ప్రాప్తించాయి మనకి. కానీ కాలం జీవనం మీద అనుభవాలను ముద్రించి వెళుతుంది. తరువాత ఎప్పుడో కాలాన్ని సమీక్షించుకున్నప్పుడు మాత్రమే ఆ అనుభవసారం లోతేమిటో, విలువెంతో గుర్తిస్తాం. ఆ అనుభవం తమను ఎలా మలిచిందో, జాతిని ఎలా శిల్పించిందో అప్పుడే బాధితులకు అర్థమవుతుంది. నిర్వేదాల నుంచీ, నిస్త్రాణల నుంచి బయటకు తెచ్చిందీ అదేనని కూడా అర్థమవుతుంది. అందుకే అంటారు,

**శాలివాహన 1945 శ్రీ శోభకృత్ ఫాల్గుణ అమావాస్య**

*లోపలి పేజీలలో...*



ప్రత్యేక వ్యాసం

**'శోభ'కు ప్రేమమయి.. 'క్రోధి'కి వినయాహ్వానం**

12లో



ప్రాచీన శాస్త్రం

**తిథి, వార, నక్షత్రాదులెలా ఏర్పడతాయి?**

22లో



కొత్త ధారావాహిక నవల

**జన్మ**

– సంబరాజు లీల (లట్టుపల్లి)

26లో

# జాగృతి

## సంపాదకీయం



పూజ్య డాక్టర్‌జీ
1889-1940

# క్రోధికి స్వాగతం

కత్తిరించిన వత్తులే దివ్యంగా వెలుగు తాయి. ఎదురుగాలిలో నావను నడిపే సరంగుకే ఆత్మవిశ్వాసం ఎక్కువ. ఇదే భారతీయ సమాజానికీ వర్తిస్తుంది. సంస్కృతికి సంబంధించి, దాని పరిరక్షణ పోరాటానికి సంబంధించి సమీప గతమంతా హిందువులు చూసినది ప్రతికూలతనే. దేశంలో పరాయిపాలన ముగిశాక కూడా హిందువులు దేబిరించవలసిన దుస్థితిలో ఉండిపోవడం ఏమిటి? అయోధ్యలో రామమందిరం నిర్మించుకోవడానికి 490 ఏళ్లు ఆగవలసి రావడం అలాంటిది కాదా! ఎన్ని జీవితాలు ఆ పోరాటంలో ముగిశాయి! ఇంకెన్ని ప్రాణాలు ఎదురుచూపుల మధ్య రాలిపోయాయి! అంటే మన ముందు తరం చేదును మింగి మన తరాలకి మధురక్షణాన్ని మిగిల్చింది. అలాంటి మరొక మధురక్షణం దాదాపు ఏడు దశాబ్దాల క్రితం సోమనాథ్ మందిరంలో లింగ ప్రతిష్ఠను తెచ్చింది. అంటే ఇంత సుదీర్ఘ స్వతంత్ర భారత చరిత్రలో హిందువులకు దక్కినవి రెండే రెండు మధురక్షణాలు. వాటి మధ్యకాలం 70 ఏళ్లు.

క్రోధి మధురక్షణాలకు వేదిక కావాలని ఆశించవచ్చు. అందుకు దోహదం చేయగల వాతావరణం ఇప్పుడు నెలకొన్నది. ఈ దేశంలో మూడు మహా పుణ్యక్షేత్రాలను హిందువులు సగౌరవంగా చూసుకోవాలని అనుకుంటున్నారు. అందులో మొదటగా చెప్పుకునేది అయోధ్య. మిగిలిన రెండు–కాశీ, మధుర. ఈ రెండు క్షేత్రాలు కూడా పూర్తిగా హిందువుల పరమైన క్షణాలకు అవసరమైన నేపథ్యాన్ని క్రోధి ప్రోది చేస్తుందని ఆశించడం మన కర్తవ్యం. హిందువులు అధిక సంఖ్యాకులే అయినా వాటి విముక్తి కోసం సహనంతోనే ఎదురు చూస్తున్నారు. దీనికంతకూ కారణమైన ముస్లింల మీద న్యాయ పోరాటం ద్వారానే గెలవాలన్న ధ్యేయంతో ఉన్నారు. ఆ ధోరణి పోరాటకాలాన్ని పెంచినా లక్ష్యాన్ని మాత్రం చేర్చగలుగుతుంది. అయోధ్య పోరాటంలో అదే రుజువైంది. జ్ఞానవాపి (కాశీ) కృష్ణమందిరం (మధుర)లను హిందువులకు అప్పగించడానికి దారులు క్రమంగా సుగమం అవుతున్నాయి. చట్టం ప్రకారం హిందూ సమాజానికి సానుకూల వాతావరణం ఏర్పడుతున్నది. ఆ వాతావరణం ఇంకాస్త సానుకూలమయ్యే క్షణాలను మనం క్రోధిలో చూడగలుగుతాం కూడా. కానీ సోమనాథ్, అయోధ్య ప్రాణప్రతిష్ఠల మధ్య ఉన్నంత సుదీర్ఘకాలాన్ని భరిస్తూ మీనమేషాలు లెక్కించే నిరర్థక నిరీక్షణకు మాత్రం ఇకపై హిందువులు సిద్ధపడరనే చెప్పాలి. దీనిని అవతలి పక్షం గుర్తించడమూ అత్యవసరమే. ప్రపంచ వ్యాప్తంగా ఆ వర్గం ధోరణి పట్ల పెరుగుతున్న ప్రతికూల వాతావరణాన్ని వాస్తవికంగా గమనించి అయినా, మార్పు దిశగా నడుచుకోవలసి అవసరం కనిపిస్తుంది. సంస్కరణల బాట పట్టవలసిన సమయం కూడా వచ్చింది.

క్రోధి నామ సంవత్సరం మనకిచ్చేవి ఇంకా చాలా ఉన్నాయనే అనిపిస్తుంది. పౌరసత్వ సవరణ చట్టం, ఉమ్మడి పౌరస్మృతి అమలు వంటి సామాజిక అనివార్యాలు కూడా క్రోధి తీరుస్తుందనే అనుకుందాం. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థికశక్తులలో మూడో స్థానానికి దేశాన్ని తీసుకు వెళ్లాలన్న నేటి ఢిల్లీ పాలకుల ఆశయానికి క్రోధి అండదండలనిస్తుందనీ, ఇవ్వాలనీ చేతులు జోడించి వేడుకుందాం. ఆక్రమిత కశ్మీరం తిరిగి భారత భూభాగంలో చేరాలని ఎందరో కోరుకుంటున్నారు. దీనిని అత్యాశగా పరిగణించవలసిన అవసరం లేదు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలన్న ఆశయంతో పరిపాలన సాగిస్తున్న ఇవాళ్టి ప్రభుత్వాల ఆశయాలను క్రోధి దీవిస్తుందనే నమ్మవచ్చు.

**సర్వేజనాః సుఖినోభవంతు.** ★

08 ఏప్రిల్ 2024, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




40లో

కథ

**ద్యోతకం**

– నెల్లుట్ల నవీన్‌చంద్ర





| | | |
|---|---|---|
| ఉషోదయంతో పరిచయం (ప్రత్యేక వ్యాసం) | – | 16 |
| ఫిరాయింపుల్లో దొందూ దొందే... (తెలంగాణ) | – | 32 |
| అమలుకాని హామీలు.. జనం కళ్లకు గంతలు.. (ఆంధ్రప్రదేశ్) | – | 34 |
| వాస్తవ వాది... కమలాదేవి (మహిళ) | – | 36 |
| అవీ ఇవీ | – | 38 |
| తెలుగు సినిమా త్రైమాసిక ఫలితాలు! (సినిమా) | – | 44 |
| భారత 'పతాకధారి' ఆచంట శరత్‌కమల్ (క్రీడ) | – | 45 |
| శ్రీ క్రోధి నామ సంవత్సర రాశిఫలాలు | – | 52 |

మార్చి నెల నాలుగో వారంలో భారతదేశంలో జరిగిన రెండు ఘటనలను పరిశీలిస్తే చాలా విషయాలు తేటతెల్లమవుతాయి. దేశంలో మతం పేరుతో ఎవరు సమీకృతమవుతున్నారో చాలా సులభంగానే అర్థమయ్యేటట్టు చేస్తాయి ఆ రెండు ఉదంతాలు. హోళి సందర్భంగా మార్చి 24న హైదరాబాద్ నగరం సమీపంలోని ఘట్‌కేసర్ లోని చెంగిచర్ల పిట్టలబస్తీలో హోళి వేడుక జరుపుకుంటున్న కొందరు హిందూ మహిళల మీద ముస్లిం గూండాలు దాడి చేశారు. అక్కడే నమాజ్ జరుగుతున్నందువల్ల పాటలు పెట్టుకుని వేడుక చేసుకుంటున్న హిందువుల మీద మూకుమ్మడి దాడి చేశారు మతోన్మాదులు. మరునాడు కూడా దాడి చేశారు. బజ్రంగ్‌దళ్, బీజేపీ, హిందూ వాహిని తదితర సంస్థల నాయకులు టి. రాజాసింగ్, బండి సంజయ్, మౌనిక సుంకర, బీజేపీ హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి మాధవీలత వంటివారు వెంటనే వెళ్లి పరామర్శించారు. దాడి తరువాత అక్కడ



తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినాయి. రాజాసింగ్‌ను గృహ నిర్బంధంలో ఉంచారు. బండి సంజయ్ వెళ్లినప్పుడు తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అప్పటికే అక్కడ 150 మంది పోలీసులు మోహరించి ఉన్నారు. యథాప్రకారం ఈ ఉదంతం చాలా చిన్నది అన్నట్టే అధికారులు, పోలీసులు, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించాయి. భారత రాష్ట్ర సమితి అసలు నోరే మెదపలేదు. రంజాన్ పవిత్ర మాసంలో ముస్లింల మీద (దాడికి దిగినప్పటికీ) కేసు పెట్టే మహాపాపం చేయలేమని పోలీసులు మొదట చెప్పారని వార్తలు వచ్చాయి. అక్కడికి హిందువులు కర్రలు, కత్తులు పుచ్చుకుని బారులు తీరలేదు. అసలు అదొక విషయమే కాదన్నట్టు కూడా వ్యవహరించారంటే అతిశయోక్తి కూడా కాదు. ఒక్క హిందూ సంస్థలు మాత్రమే వెళ్లాయి. బజ్రంగ్‌దళ్ వారు రాకపోతే మమ్మల్ని చంపి

# సహనం...

మన దేశంలోని అతిపెద్ద మైనారిటీ మతం తీరే సపరేటు. ఒక ఎమ్మెల్యే సహా పలువురిని హత్య చేసి, భూకబ్జాలకు పాల్పడి ఉత్తర్‌ప్రదేశ్‌లో పెద్ద మాఫియా డాన్‌గా చెలామణి అయ్యాడు ముఖ్తార్ అన్సారీ. ఆ నేరాలతో జైలు శిక్ష అనుభవిస్తూ, ఇటీవలే గుండెపోటుతో మరణించిన అన్సారీ అంత్యక్రియలకు వేలమంది హాజరయ్యారు. కానీ, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం మరణించినప్పుడు వందలలో కూడా అంత్యక్రియలకు రాలేదు. ఈ రెండు ఘటనలను పోల్చి చూసినప్పుడు మనకు అర్థం అయ్యేది ఒక్కటే, మైనారిటీకి దేశం కన్నా మతం ముఖ్యమని. తమ మతాన్ని నమ్మనివారిని హింసించాలని, హననం చేయాలని చెప్పే మతగ్రంథాలే ఇవాళ్లికి వారికి ఆదర్శం. అందుకే ఆ పనులను పుణ్యకార్యాలుగా భావిస్తూ ఆచరించేవారి సంఖ్య కూడా తక్కువేమీ కాదు. అందుకే సనాతనులు ఆనందోల్లాసాలతో ఊరేగింపులు, పండుగలు చేసుకోవడంపట్ల వారికి ప్రసన్నత ఉండదు. భారతదేశంలో ముస్లింలలో మెజారిటీ బలవంతంగా మతం మారినవారే అని చరిత్ర చెప్తుంది. ప్రవక్త చెప్పినమాటలను ప్రశ్నించ కూడదని, విశ్వాసంతో అనుసరించాలని ముల్లా మౌల్వీలు వారిని పక్కదోవ పట్టిస్తుండడం వల్లనే వారికీ, ఇతరులకూ కూడా సమస్యలు. దీనిని ఎదుర్కోవాలన్న చైతన్యం హిందువులలో కనిపించినా అది అన్ని ప్రాంతాలలో, అది కూడా సంపూర్ణ స్థాయిలో లేదు. అందుకే, హిందువులపై దాడులు ఇంకా కొనసాగుతున్నాయి.

ఈ క్రమంలో హిందువులలో జాగృతిని తీసుకు వచ్చేందుకు, ఇస్లాం చరిత్రపై పరిశోధన చేసిన కొందరు అధ్యయనకారులు భారత్‌కు వ్యతిరేకంగా షేర్ షా సూరీ, అక్బర్, అహ్మద్ షా అబ్దాలీలు చేసిన జిహాద్‌పై లోతుగా చర్చించిన విషయాన్ని మనం చెప్పుకోవాలి. వామపక్ష చరిత్రకారులు, ముస్లింలు షేర్‌షా, అక్బర్ సెక్యులరిస్టులంటూ అల్లిన కథనాలలో వాస్తవం ఎంతో మధ్యయుగాల నాటి వారి దండయాత్రలు చెబుతాయి. ఆ దురాక్రమణదారుల చరిత్ర నిన్నమొన్నటి చరిత్రకారులు చెప్పిన సుద్దులను తునాతునకలు చేసినట్టే ఉంటాయి. ఆ తర్వాత వచ్చిన నవ భారత సెక్యులరిజం ప్రవచకుడు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, వేర్పాటువాద మతానికన్నా, జాతీయవాదమనే ఆదర్శానికి ప్రాధాన్యం ఇచ్చిన భారత జాతీయవాద పిత అంటూ అక్బర్‌ను కొనియాడే స్థాయికి వెళ్లిన విషయాన్నీ పట్టి చూపారు. నిజానికి పాకిస్తాన్ ఆచరిస్తున్న ఇస్లాంను కొత్తగా ఏమీ కనుగొనలేదని, అది ఎనిమిదివ శతాబ్దం నుంచి భారతదేశంలో (దక్షిణాసియా లేదా భారత్–పాక్ ఉపఖండం) ఉందని ఆయన అంటారు. అంతేకాదు, రక్తపిపాసతో కూడిన మతోన్మాద ఇస్లాంకు పెట్టని కోటగా భారత్ ఉంది, ఉంటుంది అని కూడా వారు హెచ్చరించడం గమనార్హం. నిజానికి ఈ దేశంలో మెజారిటీల కంటే మైనారిటీలకే ఎక్కువ హక్కు అన్న





పూజ్య డాక్టర్‌జీ
1889-1940

ఉండేవారని పిట్టలబస్తీ వారు బాహాటంగానే చెప్పారు.

మరొకటి, సరిగ్గా వారానికి జరిగింది ఉత్తరప్రదేశ్‌లో:

అతడి మీద ఎమ్మెల్యేని చంపిన కేసు ఉంది. వందలాది నేరాలకు కేసులు ఉన్నాయి. అతడు జైలులోనే చనిపోయాడు. పేరు ముఖ్తార్ అన్సారీ. మొదట ఉత్తరప్రదేశ్‌లో పెద్ద గూండా. తరువాత రాజకీయవేత్త అవతారం ఎత్తాడు. కానీ యోగి వచ్చిన తరువాత రాష్ట్రంలో అడుగు పెట్టడానికి భయపడిపోయాడు. చాలాకాలం పంజాబ్ జైళ్లలో గడిపాడు. కానీ చివరికి ఉత్తరప్రదేశ్ జైలుకే రావలసి వచ్చింది. ఇతడే హఠాత్తుగా గుండెపోటుతో చనిపోయాడు. ఇతడి అంత్యక్రియలు స్వస్థలం యూసుఫ్‌పూర్‌లో జరిగాయి. ఈ అంత్యక్రియలకు ముస్లింలు కిక్కిరిసిపోయారు. ఆ ఫోటోలు మీడియాలో వచ్చాయి. ఆ జనాన్ని అదుపు చేయడం పోలీసుల వల్ల కాలేదు.

ఇదే ఇక్కడి మెజారిటీకీ, మైనారిటీకీ నడుమ ఉన్న తేడా.

హిందువులు సహనశీలురు. అయితే అది బలమా? బలహీనతా? అని ప్రశ్నించుకోవలసిన సమయం ఎప్పుడో వచ్చింది. ఇలాంటి సమయాలు చాలానే వచ్చాయి. కానీ ఏనాడు హిందువులు, హిందూ సంఘాల పెద్దలు అవతలి వర్గం మీద దాడి కోసం జట్టు కట్టలేదు. కానీ ఇదే అవతలి వర్గం అలుసుగా తీసుకుంటున్నదని ప్రస్తుతం చాలామంది నిశ్చితాభిప్రాయానికి వచ్చారు.

అన్సారీ అంత్యక్రియల ఉదంతం, చెంగిచర్ల ఉదంతం లోక్‌సభ ఎన్నికలు 45 రోజులలో జరుగుతాయనగా చోటుచేసుకున్నాయి. కాబట్టి ఆ కోణం నుంచి ఈ రెండు ఉదంతాలను, గతంలో జరిగిన వాటిని అంచనా వేయడం అవసరం.

# అసహనం..

రీతిలో నెహ్రూ వంటివారు చేసిన ప్రవచనాలతోనే వారిలో ఒక ప్రత్యేక మనస్తత్వం పుట్టుకొచ్చింది.

**ఆధునిక చరిత్రలో...**

భారతదేశ విభజనను తప్పనిసరి చేసిన ‘డైరెక్ట్ యాక్షన్ డే’ (ప్రత్యక్షచర్య) ప్రస్తావన లేకుండా ఈ దేశంలోని ముస్లింల మనస్తత్వాన్ని అర్థం చేసుకోవడం కష్టమేమో! ఎందుకంటే, సామాన్య ముస్లింలు కూడా తమ హిందూ మిత్రులు, పొరుగువారు, పరిచయస్తులపై ప్రతాపాన్ని చూపించిన సందర్భమది. తాము హిందువులతో కలిసి ఉండలేం కనుక తమకు ప్రత్యేక దేశం కావాలన్న డిమాండ్‌తో హిందువులపై అకృత్యాలు, అత్యాచారాలు చేసేందుకు ఉద్దేశించినదే డైరెక్ట్ యాక్షన్ డే.

**విభజన కోసం నాటిన విద్వేషాలు**

ఇస్లాం శాంతిని కోరుతుందని, బోధిస్తుందని పదే పదే చెబుతూ ఉంటారు. అయితే వారి జీవనంలో అత్యంత ముఖ్యమైన పవిత్రమైన రంజాన్‌లో అయినా ఆ సూత్రం అమలయిందా? చెప్పడం కష్టమే. నాటి బెంగాల్ ప్రధానమంత్రిగా ఉన్న సుహ్రావర్ది నేతృత్వంలో రుధిరధార ప్రవహించింది వారి పవిత్ర రంజాన్ మాసంలోనే కావడం అందరం గుర్తుపెట్టుకో వలసిన విషయం! నాటి ఉర్దూ పత్రికలు, కరపత్రాలూ అన్నీ కూడా మహమ్మద్ ప్రవక్త బదర్ యుద్ధంలో కాఫిర్లను హననం చేసి, వారి నుంచి మక్కాను ఎలా స్వాధీనం చేసుకున్నదీ వివరించడమే కాదు, ఆ విజయంతో పాటుగా పవిత్ర ఖురాన్ ఆవిష్కృతమైన పవిత్ర మాసంలోనే పాకిస్తాన్ కోసం మన పోరాటాన్ని ఆరంభించాలనే ‘ఆలిండియా ముస్లిం లీగ్’ రంజాన్ నెలను ఎంపిక చేసుకుందంటూ పేర్కొన్నాయి. ఈ విషయాన్ని ఆగస్టు 16, 1946కు ముందు ప్రచురితమైన ఉర్దూ పత్రికలు చదివి ఎవరైనా ధ్రువీకరించుకోవచ్చు.

ప్రత్యక్షచర్య దారుణాల అనంతరం భారతీయ ముస్లింలలో పవిత్ర రంజాన్ మాసంలో తాము చేయవలసిన ‘పవిత్ర కార్యాలు’ ఏమిటో బోధపడటమే కాదు, చేసేందుకు సాహసమూ వచ్చిందనే విషయం మనకు పదే పదే రుజువవుతూ వస్తోంది. ఎందుకంటే, ఈ మాసంలోనే కాదు ఎప్పుడు హిందువులను జిహాద్‌లో హననం చేసినా, అతడికి గాజీగా గౌరవమే కాక, ముస్లిం ఉమ్మా (రాజ్యం/ ప్రపంచం)లో అత్యున్నత స్థానం దక్కుతుంది. జిహాద్‌లో మరణించిన ముస్లిం షహీద్ (అమరుడు) కావడమే కాదు, నేరుగా ఖురాన్‌లో పేర్కొన్న స్వర్గానికి వెళ్లి... ఖయామత్ కె దిన్ కోసం ఇతరులతో కలిసి ఎదురు చూస్తారని విశ్వాసం. అయితే, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సదరు దిన్ ఎన్నటికీ రాదంటూ అసెంబ్లీలోనే స్పష్టం చేయడం మరొక విషయం. మదరాసాలలో పిల్లలకు ఈ విషయాలే నూరిపోస్తుంటారు. అందుకే, హిందువుల శ్రీరామ నవమి ఉత్సవాలు, హనుమజ్జయంతి, దుర్గాపూజ, గణేశ ఉత్సవాల ఊరేగింపుల మీద దాడులు

జరగడం. ఇవన్నీ హిందూ సంఘాలు, సంస్థలు చెప్పినవి కావు. నిఘా విభాగం వెల్లడించినవే.

కాగా, మక్కా యవనికపై ఇస్లాం అవతరించక ముందు ప్రపంచంలో ఏ ఒక్కరూ దానిని పట్టించుకో లేదని, బదర్ యుద్ధంలో పోరాడిన వారిని అవతలి పక్షం అంతమొందించి ఉంటే ప్రపంచంలో ఎక్కడా ఎవరూ అల్లాను ప్రార్థిస్తూ ఉండేవారు కాదని ఇస్లాం అధ్యయనకర్తలు అభిప్రాయం. “జిహాద్‌కు వివరణ పత్రం ఖురాన్” అంటారు వారు. పదమూడు వందల ఏళ్లుగా ఇస్లాం అంటే ఏమిటో హిందువులకి తెలుసంటారు. ఎందుకంటే, వారి దాడులు, అనంతర దోపిడీలు, విధ్వంసాలు, అత్యాచారాలు అన్నీ వారికి అనుభవంలోకి వచ్చిన విషయాలే. ‘ఇస్లాం ఒక నిరంకుశ అతివాదం నుంచి పుట్టిన సిద్ధాంతమని, నేటికీ అది తన రంగు మార్చుకోలేద’న్నది వారి అభిప్రాయం. ప్రపంచవ్యాప్తంగా వారి



రోడ్డు మీద నమాజ్

కార్యకలాపాలను గమనించిన ఎవరికైనా, దానిలోని వాస్తవం అవగతమ వుతుంది.

రంజాన్ మాసంలో కాఫిర్ల (తమ మతానికి చెందని పాపులు)పై విజయం సాధించడం కోసం ఏ పని చేసినా తమకు వందరెట్లు వేయిరెట్లు పుణ్యం వస్తుందని నమ్ముతారు. ఆ వర్గంలో అందరిచేతా నమ్మిస్తారు కూడా. కాఫిర్లకు ఎంత ఇబ్బందిని కలిగిస్తే వారికి అంత పుణ్యం, ఇక చంపినవారైతే నేరుగా స్వర్గానికే వెళ్లిపోతారు వంటి పిచ్చి నమ్మకాలను మసీదులలో, మదరాసాలలో కూర్చున్న ముల్లాలు, మౌలానాలు బోధిస్తుండటం వల్ల దేశవ్యాప్తంగా టైమ్‌బాంబులు తయారవుతున్నాయి. వీటిని నిర్వీర్యం చేసేందుకు అస్సాం, ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో ప్రభుత్వపరంగా యత్నాలు ప్రారంభమై నప్పటికీ, సాధారణ హిందువులు కూడా అవతలివారి సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రత్యేక దేశం ఎవరి కోసం?

పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్తాన్‌లలో పీడిత హిందూ, సిక్కు, బౌద్ధ, పార్సీ, క్రైస్తవులకు కోరితే భారత పౌరసత్వం ఇస్తామని బీజేపీ ప్రభుత్వం సీఏఏ (పౌరసత్వ సవరణ చట్టం) ప్రకటించినప్పటి నుంచే కొన్ని వర్గాల కడుపులో బాధ మొదలైంది. హిందువులతో తాము కలిసి ఉండలేం కనుక తమకు మతం ఆధారంగా ప్రత్యేక దేశం విభజించి ఇవ్వాలని పట్టుబట్టి, పోరాటం చేసి 1947లో దానిని సాధించుకున్నారనే విషయాన్ని విస్మరించి, ఆ ఇస్లామిక్ దేశంలో కూడా కొందరు ముస్లింలు పీడనకు గురవుతున్నారు కనుక వారిని కూడా భారత్‌లోకి రానివ్వాలనే గానాన్ని మొదలుపెట్టారు. దీని కోసం కూడా సుప్రీం కోర్టుకు వెళ్లడాన్ని మన ఉదారవాద సెక్యులరిస్టులు సమర్థించడం వారి మూర్ఖత్వమా లేక వెనుక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? వాస్తవానికి కరోనా–19 మహమ్మారి దేశాన్ని చుట్టుముట్టడంతో లాక్‌డౌన్ ప్రకటించక పోయి ఉంటే సీఏఏకు వ్యతిరేకంగా షాహీన్‌బాగ్‌లో ప్రారంభించిన ఉద్యమం పవిత్ర మాసంలో ఇంకెంత రక్తాన్ని ప్రవహింపచేసి ఉండేదో!

## విద్యతో సంబంధం లేని మూఢత్వం

దేశంలో పుట్టగొడుగుల్లా పుట్టుకువచ్చిన మదరాసాలు గరుపుతున్న విద్య సమాజ, దేశ వినాశనానికి కారణం అవుతోంది. అలా అని, సెక్యులర్ సంస్థలలో చదువుకున్న వారిలో ఇటువంటి మూర్ఖత్వం దూరం అవుతున్నదా అంటే అదీ లేదు. చాలాకాలం ముస్లింలలోని అవిద్య వల్ల అశాంతిని సృష్టిస్తున్నారని, వారు అమాయకులని వాదన ఉండేది. కానీ ఇటీవల అదంతా అబద్ధమని తేలింది. ఒక పవిత్ర ముస్లిం పళ్లు తోముకోవడం ఎలా, గడ్డం ఎంత పొడుగ్గా ఉంచుకోవాలి వంటి చిన్న విషయాల నుంచి జిహాద్ వరకూ మహమ్మద్ ప్రవక్త చెప్పిన, చేసిన పద్ధతులనే అనుసరించాలి. వ్యక్తిగత చౌరవకు కానీ నిర్ణయానికి కానీ ఇస్లాం ఎక్కడా ఆస్కారం ఇవ్వదు. ఏదైనా విషయంలో సందేహం తలెత్తితే ఆ ముస్లిం మసీదులోని ముఫ్తీ వద్దకు వెళ్లి, అలాంటి పరిస్థితి ప్రవక్తకు ఎదురైతే ఏం చేస్తాడనే విషయంపై ఫత్వాను పొందాలి. అయితే, అటువంటి పరిస్థితులను ప్రవక్త ఎదుర్కొన్నట్టుగా ఎక్కడా ఆధారాలు మనకు కనిపించవని ఇస్లాంను అధ్యయనం చేసినవారు అంటారు. చిత్రమైన విషయం ఏమిటంటే, ఇస్లాంలో అల్లా గురించి చర్చించవచ్చు కానీ, మహమ్మద్ ప్రవక్త గురించి చర్చించడం నిషిద్ధం. అతడిని కొనియాడేందుకు మాత్రమే ముస్లింలకు స్వేచ్ఛ ఉంటుంది. ఇంత స్వేచ్ఛ, శాంతి కలిగిన సిద్ధాంతమిది.

## ‘మదరసాలు రాజ్యాంగ విరుద్ధం’

ఇటీవలే అలహాబాద్ హైకోర్టు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మదరసా విద్యా చట్టం, 2004 సెక్యులరిజ భావనను అతిక్రమిస్తోంది కనుక రాజ్యాంగ విరుద్ధమంటూ ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆ విద్యార్థులకు సాధారణ విద్యా సంస్థలలో చోటు కల్పించాలని ఆదేశించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 21, 21–ఎ కింద 14 ఏళ్ల లోపు వయసు పిల్లలకు సార్వత్రిక, నాణ్యమైన పాఠశాల విద్యను కల్పించడంలో మదరాసాలు విఫలమవుతున్నాయంటూ కోర్టులో దాఖలైన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఆ చట్టాన్ని కొట్టివేసింది. ఇప్పటికే యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం జరిపిన విచారణలో 13వేల అక్రమ మదరాసాలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు తేలింది. ముఖ్యంగా, నేపాల్ సరిహద్దులలో ఉన్న మహారాజ్‌గంజ్, శ్రావస్తి, బెహ్రైచ్ సహా ఏడు జిల్లాల్లో ఒక్కొక్క జిల్లాలో 50కి పైగా మదరాసాలతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు సిట్ దర్యాప్తులో తేలింది. గత 25 ఏళ్లలో అక్రెడిటేషన్ ప్రమాణాలను నెరవేర్చకుండా నడుస్తున్న మొత్తం 23వేల మదరాసాలను కనుగొనగా, అందులో 5వేలు అవసరమైన గుర్తింపులేకుండా సాగుతున్నాయి. పైగా, ఈ సరిహద్దు ప్రాంతంలో ఉన్న 80 మదరాసాలకు రూ.100 కోట్ల నిధులు వచ్చాయన్న విషయాన్ని సిట్ ఖరారు చేసింది. భారత్‌పై జిహాద్ కోసం శాంతిప్రియులుగా చెప్పుకునే మైనార్టీ పడుతున్న తపన దీని ద్వారానే మనం అర్థం చేసుకోవచ్చు.

## సాంకేతిక యుగంలో జిహాదీలు

తాజా ఉదంతం పరిశీలిస్తే, ఆలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి చెందిన హారిస్ ఫరూకీ ఎఎంయు విద్యార్థుల గ్రూపును ప్రారంభించాడు. అతడు చదువులో ఎప్పుడూ నెంబర్ వన్, స్నేహపూర్వక వ్యక్తి, చాలా పాపులర్. వీటన్నింటితో పాటుగా అతడు ‘ఐఎస్ఐఎస్ భారత్ విభాగం’ అధిపతి. ఈ పండుగల మాసంలో ఐఈడీలను పాతాలని కుట్ర పన్నుతున్న

అతడిని అస్సాం ఎస్‌టిఎఫ్ పట్టుకుంది. ఐఎస్ఐఎస్‌తో ప్రభావితమై చేరతానంటూ పేర్కొన్న గువాహతిలోని ఐఐటి విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాదాపు ఏడాదిన్నర కిందట కూడా యూపీ ముఖ్యమంత్రిపై గోరఖ్‌పూర్ మఠంలో దాడి చేయాలనుకున్న యువకుడు కూడా ఐఐటి విద్యార్థే, చదువుకున్న కుటుంబం నుంచి వచ్చిన వాడే అయినప్పటికీ, వారిలో మూఢత్వం పరాకాష్ఠకు చేరుకోవడమన్నది గమనించి, అప్రమత్తంగా ఉండవలసిన విషయం.

మొన్నటికి మొన్న అభంశుభం ఎరుగని ఇద్దరు పసివాళ్లను అకారణంగా ఇద్దరు గొంతుకోసం చంపడమే కాదు, వారి రక్తాన్ని కూడా తాగారంటూ వచ్చిన వార్తలు విన్నవారికి ఎవరికైనా ఒళ్లు గగుర్పొడచక మానదు. ముఖ్యంగా బాధిత కుటుంబంతో పరిచయం కలిగి ఉన్నవారే ఈ పని చేయడం వెనుక హేతుబద్ధత వెదకడం మన మూర్ఖత్వమే అవుతుంది. పెద్దగా చదువులేని మహమ్మద్ జావేద్, సాజిద్ అన్న యువకులిద్దరూ అతివాద ఇస్లాం ప్రబోధకుడు జకీర్ నాయక్ మాటలతో స్ఫూర్తి పొందారని తెలుస్తోంది.

ఇదిలా ఉండగా, 2010లో బరేలీ జిల్లాలో జరిగిన హిందూ, ముస్లిం అల్లర్లకు బాధ్యుడు, బీజేపీ అధికార ప్రతినిధి నూపుర్ శర్మ ఇంటి నుంచి బయటకురాలేని పరిస్థితి కల్పించిన బరేల్వీ నాయకుడు తౌకీర్ రాజా కూడా పరారీలో ఉన్నాడు. ఈ అల్లర్ల వెనుక అతడి కుట్ర, హస్తం ఉన్నాయని దర్యాప్తులో తేలడంతో తౌకీర్‌ను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. కాగా, ముందస్తు బెయిలు తెచ్చుకునేందుకు యత్నించిన అతడికి అది లభించకపోవడంతో పలాయనం చిత్తగించేశాడు.

**హిందూ సమాజం అప్రమత్తంగా ఉన్నదా?**

మతం పేరుతో బహిరంగంగా మేమేమైనా చేస్తాం, మీరు చేస్తే మాత్రం ఒప్పుకోం అన్నది మన దేశంలోని అతిపెద్ద మైనార్టీల వాదన. రోడ్లకు అడ్డంగా అందరికీ ఇబ్బంది కలిగిస్తూ నమాజు చేసినా, మసీదులపై లౌడ్ స్పీకర్లను బిగించి సాధ్యమైనంత బిగ్గరగా రోజుకు ఐదుసార్లు నమాజు చదివినా, హిందువుల ఆడపిల్లలను మోసం చేసి మరీ పెళ్లి చేసుకుని మతం మారుస్తాం (లవ్ జిహాద్) కానీ మా ఆడపిల్లల జోలికి వస్తే మిమ్మల్ని చంపేస్తాం అన్న మానసికతను ఒక వర్గం కలిగి ఉన్నా, భారతదేశంలో మతహక్కు, స్వేచ్ఛా హక్కు వగైరాల ముసుగులో నడిచిపోతుంటాయి. అయితే, ఇటీవలి కాలంలో వచ్చిన సోషల్ మీడియా వల్ల ప్రపంచంలో చీమ చిటుక్కుమన్నా తెలుస్తోంది. అయితే ఇది రెండంచుల కత్తి కావడంతో హిందువులు అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉంది.

**హిందువుల తాత్వికతే సెక్యులర్**

దేశంలో విద్యా వ్యవస్థ, మేధావుల మాటలు, బయటనుంచి వచ్చిన సిద్ధాంతాల కారణంగానూ హిందువులు 'సెక్యులరిజం' అనే సాలెగూటిలో నుంచి బయిటపడలేకపోతున్నారు. బాలీవుడ్ రచయిత జావేద్ అక్తర్ 1998లో వాజ్‌పేయిని వేసిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, 'ఆర్ఎస్ఎస్ లేదా బీజేపీ కారణంగా భారత్ సెక్యులర్ కాలేదు, ఇక్కడ ఉన్నవారిలో 82శాతం ప్రజలు హిందువులు కావడంవల్లనే భారతదేశం సెక్యులర్ అయింది. హిందువుల ఆలోచన తాత్వికతే ఈ దేశాన్ని సెక్యులర్ చేస్తుంది. వారు ఇతరులలాగా ఒకే పుస్తకానికి లేదా ఒకే ప్రవక్తకు కట్టుబడి లేరు. దేవుడుని విశ్వసించని వ్యక్తి కూడా హిందువే. హిందుత్వం అందరినీ సమానంగా స్వీకరిస్తుంది', అంటూ సనాతన ధర్మసారాన్ని సులువుగా, అక్తర్‌కు చెంప పెట్టులా వివరించేశారు.


**ఇస్లాంలోని తెగలన్నిటికీ భారత్‌లో మనుగడ!**

భారతదేశంలో కనిపించినన్ని మతాలు మరే దేశంలోనూ కనిపించవు. ఇతర మతాల విషయం





ఐఎస్ఐఎస్ భారత్ విభాగం అధిపతి, అతని అనుయాయుడు



పూజ్య డాక్టర్‌జీ

1889-1940

పక్కన పెట్టి, ఇస్లాంలోని వివిధ తెగల విషయాన్ని పరిశీలిస్తే, భారతదేశంలోనే పరస్పరవిరుద్ధ భావజాలం ఉన్నవి కూడా, తామర తంపరలా పెద్ద సంఖ్యలో ఎక్కువగా ఉన్న విషయాన్ని గుర్తించాలి. సున్నీ, షియాలుగా విడిపోయిన ఇస్లామిక్ దేశాలలో, ఒక మతానికి చెందినవే అయినా ఇతర తెగలను ఎంతగా అణచివేస్తారో మనకు పొరుగుదేశం పాక్ ఉదాహరణ చాలు. భారతీయుల జన్యువులలోనే ఎదుటివారి జీవనవిధానాన్ని వారి స్వంత విషయంగా భావించి ఆమోదించడం ఉన్నది కనుకనే మన దేశం సెక్యులర్ దేశంగా కొనసాగగలుగుతోంది. కానీ, పరమత సహనం పేరుతో మనను మనం అతిగా మోసం చేసుకోవడం కూడా సరికాదు. 'మోతాదు మించిన ఏదైనా విషంతో సమానమే. అది హిందువుల సహనమైనా' సరే.

గుర్రం అటూ ఇటూ చూడకుండా గంతలు కట్టి పరుగెత్తించినట్టుగా మైనార్టీలను పరుగెత్తిస్తున్న మతగురువులను, మేధావులను ఒక తరంలోనే మార్చడం సాధ్యమయ్యే పనికాదు. కనుక, హిందువులే అవసరమైన సమయంలో ప్రజాస్వామ్యయుతంగా నిరసనలు ప్రదర్శించడం నేర్చుకోవాలి. హిందువులకు సహనమనేది వారసత్వంగా వచ్చిన మాట వాస్తవమే, అయితే పోరాటం కూడా వచ్చిందనే విషయం వారు మర్చిపోయారు. దాదాపు 18వందల ఏళ్లపాటు ప్రపంచ జీడీపీకి 25 నుంచి 35శాతం వరకు దోహదం చేసిన భారతదేశానికి ఆత్మరక్షణ అంటే ఏమిటో తెలియదనుకోవడం శుద్ధతప్పు. సంపద ఉన్నప్పుడు దాని రక్షణకు కూడా ఏర్పాట్లు ఉంటాయి. అయితే, భారతదేశం విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించుకుని అందుకు అనుగుణంగా జీవించడంవల్ల వారు ఇస్లామిక్ దాడుల దుష్టత్వాన్ని ఊహించలేకపోయారు. ప్రతి ఏడాదీ చెడుపై మంచి గెలుపుని వేడుకగా చేసుకుంటాం. దుష్టశిక్షణ, శిష్టరక్షణ అనేది మన ధర్మంలోనే ఇమిడిపోయి ఉన్న విషయాన్ని వర్తమానంలో మనం గుర్తు పెట్టుకుంటే చాలు. మరొక్క విషయం మేధావులు గుర్తించాలి. మెజారిటీ మతోన్మాదం మైనారిటీ మతోన్మాదం కంటే ప్రమాదం అన్న అత్యంత హీనమైన వాదనను కట్టిపెట్టాలి. ముస్లింల పరిస్థితి, ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా తయారవుతున్న వాస్తవ పరిస్థితులు వారికి అర్థమయ్యేటట్టు వాస్తవాన్ని వివరించాలి. తప్పును తప్పుగా చెప్పాలి. ఆధునిక సమాజంలో జీవించేలా వారిని సంస్కరించాలి. అసహనం ఎవరిదో, సహనం అంటే ఏమిటో తెలియ చెప్పడం మరింత అవసరం.

– నీల


షడ్రుచుల సమ్మేళనం
శ్రీ క్రోధి నామ ఉగాది
సంచలనాల ప్రాంగణం
శ్రీ వేంకటేశ్వర
18 Years of Excellence in Education
SREE VENKATESWARA
PAMMI SUDHAKAR REDDY
Secretary & Correspondent
విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి, మిత్రులకు శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధి నామ సంవత్సరాది
ఉగాది మరియు శ్రీరామ నవమి శుభాకాంక్షలు
SREE VENKATESWARA SUCCESS RECORD IN INTER & DEGREE
INTER RECORD
SETTING TRENDS WITH TOP PERCENTILES IN
IIT-JEE
FIRST SESSION-2024
JEE-MAINS 2024
99.902
ABHINAV CHALLA
Ht.No. 240311095900
HIGHEST SUCCESSRATE
OUR CHAMPIONS
B.Com RECORD
SREE VENKATESWARA STUDENTS GOT
3rd & 5th PLACES in B.Com
B.Com OU RANK 3
DURGA AGARWAL
Ht.No.109319401014
B.Com OU RANK 5
VISHALA KULAKARNI
Ht.No.109319401058
100% PLACEMENT ASSISTANCE
IIT-JEE, EAPCET, CA లతోపాటూ...ప్రభుత్వ ఉద్యోగాల సాధనకై ప్రత్యేక శిక్షణ అందిస్తున్న ఏకైక అత్యుత్తమ విద్యాసంస్థ.
.. ఇంటర్, డిగ్రీలలో ఈ ఘన విజయాలను ఇంకెక్కడైనా చూసారా? ఆలోచించుకోండి! నిర్ణయం మీదే!!
JUNIOR COLLEGES - DILSUKHNAGAR-846699 0909, CHAMPAPET-846699 0303
DEGREE COLLEGES - NARAYANAGUDA-9248 03 04 05, DILSUKHNAGAR-846699 5811
ADMISSIONS OPEN
DOST CODE NARAYANAGUDA - 11093 DILSUKHNAGAR - 11277
INTER
MPC | MEC | CEC
MPC+JEE MAINS/EAMCET/REGULAR
MEC+CA FOUND./CLAT/CIVILS/REGULAR
CEC +CIVILS/CEO/CA FOUND./CLAT/REGULAR
DEGREE
B.Com
CA FOUNDATION
GENERAL / COMP. APPLICATIONS
BBA+CRT
SEPARATE WING FOR GIRLS & BOYS
SREE VENKATESWARA
JUNIOR & DEGREE COLLEGES
DILSUKHNAGAR NARAYANAGUDA CHAMPAPET
www.svcollegeshyd.com



మీకు, మీ కుటుంబ సభ్యులకు..
శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది మరియు శ్రీరామనవమి
శుభాకాంక్షలు
A. NARASIMHA REDDY
Chairman Bar Council of Telangana ,
Legal & Legislative affairs Advisor of Telangana State BJP

దేశ ఆధ్యాత్మిక చరిత్రలో మేలిమలుపు తెచ్చిన శ్రీ శోభకృత్ నామ సంవత్సరానికి ఆత్మీయ వీడ్కోలు. శతాబ్దాల అయోధ్య భవ్యమందిర కలను సాకారం చేసిన వత్సరంగా చిరస్థాయిగా నిలిచిపోతుంది. 'శార్వరి'లో (ఆంగ్ల పంచాగం ప్రకారం ఆగస్టు3,2020)లో భూమిపూజ నిర్వహించగా శోభకృత్ (జనవరి 22, 2024)లో బాలరాముడు ప్రతిష్ఠితుడయ్యాడు. శోభకృత్ నుంచి నాలుగేళ్లు వెనక్కి వెళితే, చేదు, తీపి అనుభవాల కలబోత సాక్షాత్కరిస్తుంది. 'వికారి' (2019)నామ సంవత్సరం పేరుకు తగినట్లే సకల వికారాలను విస్తృతస్థాయిలో ప్రదర్శించింది. ఆ ఏడాది ఉత్తరార్థంలో పొరుగు దేశంలో పుట్టిన సూక్ష్మాతి సూక్ష్మక్రిమి (కొవిడ్-10) ప్రపంచాన్నే గడగడలాడించింది. మరుసటి సంవత్సరం 'శార్వరి' (2020). అంటే చీకటి. కొవిడ్ తీవ్రరూపం దాల్చి జనజీవనాన్ని అంధకారమయం చేసింది. వ్యవస్థలు కుదేలయ్యాయి. ఒక్క మాటలో... బతుకులే తలకిందులయ్యాయి. 'ప్లవ' (2021) అంటే దాటడం అని, ప్రతికూల పరిస్థితులను అధిగమిస్తుందని భావం. ఆ ప్రకారమే కొవిడ్‌తో సతమతమైన జనజీవనాన్ని చిగురింప చేసి కొంత ఊరటనిచ్చింది. శుభకృత్' (2022) కొవిడ్ పూర్వ పరిస్థితులకు బాటలు వేసింది. ఇప్పుడు నిష్క్రమిస్తున్న 'శోభకృత్' (2023) శుభాలు నింపింది. దాని వారసుడుగా వస్తున్న 'క్రో-ధి' పేరులా కాకుండా లోకహితకారిణి అవుతుందని అభిలషిస్తూ స్వాగతం పలుకుదాం.

# 'శోభ'కు ప్రేమమయి..

సూర్యుడు మేషరాశిలో ప్రవేశించిన పుణ్య కాలం వసంత రుతువుకు మొదటి రోజు. అదే ఉగాది పర్వదినం. విధాత చైత్ర శుద్ధ పాడ్యమిని సృష్టి ఆరంభానికి సుముహూర్తంగా ఎంచుకున్నాడని 'నిర్ణయ సింధు' పేర్కొంటోంది. ఈ తిథి నాడే. శ్రీమన్నారాయణుడు మత్స్యావతారం ధరించి సోమకుడిని పరిమార్చి వేదాలను రక్షించిరోజు, శాలివాహనుడు పట్టాభిషిక్తుడైన రోజు ఉగాదేనట. చైత్ర శుద్ధ పాడ్యమి నాటికి ద్వాపర యుగం పూర్తయి కలియుగం ప్రారంభమైందని, కృష్ణావతారం ముగిసిన నాడే కలి ప్రవేశించినందున ఉగాదిని జరుపుకోవడం ఆచారంగా మారిందని చెబుతారు.

ప్రళయం తరువాత చైత్ర శుద్ధ పాడ్యమి నాడు విధాత సృష్టిని ఆరంభించారని (చైత్రమాసి జగద్బ్రహ్మససర్జ ప్రథమేహని...) 'హేమాద్రి' అనే ధర్మశాస్త్రం పేర్కొంటోంది. కృతయుగం వైశాఖ శుద్ధ విదియ నాడు, త్రేతాయుగం కార్తిక శుద్ధ నవమినాడు, ద్వాపరయుగం శ్రావణ శుద్ధ త్రయోదశి నాడు, ఈ (కలి)యుగం చైత్ర శుద్ధ పాడ్యమి నాడు ప్రారంభమయ్యాయని విష్ణుపురాణ భారతాదులు చెబుతున్నాయి. అదే 'ఉగాది'. 'ఉ' అంటే నక్షత్రం, 'గ' అంటే గమనం. 'ఉగ' అంటే.. నక్షత్రం గమనం. 'ఉగాది' అంటే నక్షత్ర గమనాన్ని లెక్కింపు మొదలు పెట్టిన రోజు అని కొందరి అభిప్రాయం. కొన్ని పండుగల విషయంలో తిథి, నక్షత్రాలే ప్రధాన పాత్ర వహిస్తాయని పంచాంగకర్తలు చెబుతారు, ధర్మ శాస్త్రాలూ పేర్కొంటున్నాయి. ఉదాహరణకు ఉగాదినే తీసుకుంటే... సూర్యోదయానికి పాడ్యమి ఉంటేనే సంవత్సరాది. మధ్యాహ్నానికి చవితి, నవమి తిథులు ఉంటేనే వినాయక చవితి, శ్రీరామనవమి. అర్ధరాత్రి వేళకు అష్టమి తిథి ఉంటేనే కృష్ణాష్టమి.



ఈ పండుగను ప్రధానంగా తెలుగు రాష్ట్రాలు, మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాలలో ప్రత్యేకంగా జరుపుకుంటారు. ఈ రోజు (ఉగాది) నూతన సంవత్సరానికి ఆరంభం కనుక 'సంవత్సరాది'అనీ వ్యవహరిస్తారు. ఇది తెలుగు, కన్నడ, మరాఠీయులకు తొలిపండుగ. చాంద్రమానం రీత్యా ఇది సర్వప్రథమైన రోజు. రెండు తెలుగు రాష్ట్రాలు, కర్ణాటకలో ఉగాదిగా, మహారాష్ట్రలో 'గుడి పాడ్వా'గా, తమిళులు 'పుత్తాండ'గా, మలయాళీలు 'విషు', బెంగాలీలు 'పొయ్‌లా బైశాఖ్, సిక్కులు 'వైశాఖీ' అనీ పేరుతో...ఇలా వివిధ ప్రాంతాల వారు సంవత్సరాదిని జరుపుకుంటారు. రాష్ట్రాలను బట్టి పండుగ పేర్లు, ప్రాంతాలను బట్టి దానిని జరుపుకునే తీరు వేర్వేరుగా ఉండవచ్చు గానీ, నూతన సంవత్సరం ఆరంభం మాత్రం ఒక్కటే.

సృష్టి కారకుడు బ్రహ్మను మొదటగా, తరువాత షోడశోపచారాలతో ఇష్ట దేవతారాధన చేసి ఈ ప్రసాదాన్ని స్వీకరించాలి. దీనివల్ల సర్వ అరిష్టాలు, గ్రహదోషాలు, ప్రమాదాలు, అనారోగ్యాలు, సమస్త ఇబ్బందులు తొలగి దీర్ఘాయుష్షు, వజ్రకాయం లభిస్తాయని పూర్వాచార్యులు పేర్కొన్నారు.

**'త్వామష్ట శోక నరాభీష్ట మధుమాస సముద్భవ నిబామి శోక సంతప్తాం మామశోకం సదాకురు'..** (మధుమాసంలో పుట్టినటువంటి, శోక బాధలను దరిచేరకుండా చేసే ఓ నింబ కుసుమమా నన్ను ఎల్లప్పుడూ శోకరహితుడుగా చేయి) శ్లోకం పఠిస్తూ ఉగాది ప్రసాదాన్ని స్వీకరించాలంటారు.

ఇతర పండుగలు, వ్రతాల మాదిరిగా ఉగాది ఏదో ఒక దేవుడినో, దేవతనో ఉద్దేశించి చేసుకునేది కాదు, ఇష్ట దేవత(ల)ను అర్చించి జరుపు కుంటారు. ఈ సందర్భంగా అవకాశం ఉంటే ఆవునేతితో దీపారాధన చేసి, హారతి ఇవ్వాలని పండితులు చెబుతారు. సంవత్సరాదినాడు కలశస్థాపన చేసి నాలుగు రోజులపాటు దేవీపూజలు చేయడం వలన అపమృత్యుభయం ఉండదని 'ధర్మసింధువు' తెలియచేస్తోంది.

ఆ రోజే (చైత్ర శుద్ధ పాడ్యమి) వసంత నవరాత్రులు ప్రారంభమవుతాయి. ఈ సమయంలో



డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

# 'క్రోధి'కి వినయాహ్వానం



శ్రీమద్రామాయణం, సుందరకాండ పారాయణం, అఖండ రామనామ జపాన్ని నిర్వహిస్తారు. కొత్త సంవత్సరంలో భగవదనుగ్రహంతో సర్వ శుభాలు కలగాలన్న ఆకాంక్షే ఈ పర్వదిన ప్రధాన ఉద్దేశ్యం. ఈ సమయంలో శక్తిస్వరూపిణి లలితా పరమేశ్వరిని ఆరాధించాలని పురాణాలు పేర్కొంటున్నాయి. ఈ నవరాత్రుల చివరినాడు శ్రీరామచంద్రుడు జన్మించాడని, ఈ కాలంలో విష్ణువు లేదా దుర్గతో పాటు శ్రీరాముడు, హనుమను ఆరాధిస్తే మంచిదని పురాణాలు పేర్కొంటున్నాయి. రామలక్ష్మణులు నవరాత్రులలో అమ్మవారిని అర్చించారని చెబుతారు.

**ఆరు రుచులు అనుభూతుల ప్రతీకలు..**

జీవితమంటే సంతోషానందాలు, శుభశోభానాలే కాదు. సుఖదుఃఖాలు, కష్టనష్టాలు,లాభనష్టాల వంటి అనుకూల, ప్రతికూలాల సమాహారం. ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు అదే చెబుతున్నాయి. తీపి, పులుపు, చేదు, కారం, ఉప్పు, వగరు... రుచులు జీవితంలోని సంతోషం, బాధ, ఉత్సాహం, నేర్పు, సహనం, సవాళ్లకు సంకేతాలు. ఏడాది పొడవున అనుభవంలోకి వచ్చే వాటిని సమానంగా స్వీకరించాలన్న సందేశాన్ని ఇస్తున్నాయి.

**'శతాయర్ వజ్రదేహాయ సర్వ సంపత్కరాయ**
**సర్వారిష్ట వినాశాయ నింబకుసుమ భక్షణమ్'**


వేప పూత పచ్చడిని ఆరగించడమే సకల అరిష్టాలకు సరైన విరుగుడు' అని శాస్త్రవచనం.

**పంచాగ శ్రవణంతో వికాసం**

కాలం భగవత్ స్వరూపమైతే దాని నడకను వివరించడమే పంచాగ పఠన లక్షణమని, ఉగాది నాడు పంచాగం వినాలని పెద్దలు చెబుతారు. ఏడాది పొడవును ఆచరించే శ్రౌతస్మార్తాది కర్మలన్నిటి కాలవిశేషాలను తెలియచెప్పేది 'పంచాగం' కనుక దానిని అర్చించి, భగవత్ సన్నిధి (ఆలయాలలో)లో వినిపించాలని పెద్దలు చెబుతారు. పంచాగం అంటే కేవలం తిథులు, వర్జ్యాల లాంటి నమ్మకాలు కావు. అప్రమత్తం చేయడం కూడా. కొన్ని తిథులను దుష్టమైనవిగా భావిస్తూ భయపడాలని కాదు. ఏడాది పొడవున ఎదురుకాగల పరిస్థితులు, సమస్యలను అంచనావేసి, వాటిని అధిగమించేందుకు అనుసరించవలసిన విధానాలు, పట్టువిడుపుల గురించి ముందుగానే హెచ్చరించడం లాంటిది.

తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం అనే ఐదింటి కలయికే 'పంచాగం'. వీటిని దేవతా స్వరూపాలుగా సంభావించి నిత్యం స్మరించుకోవడం కాలదేవతాశక్తిని ఆరాధించడమేనని ఆధ్యాత్మికవేత్తలు చెబుతారు. ***'శ్రీకళ్యాణ గుణావహం రిపుహరం దుస్వప్న దోషాపహం/గంగాస్నాన విశేష పుణ్యఫలదం గోదాన తుల్యం నృణాం/ఆయుర్వృద్ధిదముత్తమం శుభకరం సంతాన సంపత్ప్రదం/నానాకర్మ సుసాధనం సముచితం పంచాంగ మాకర్ణ్యతామ్'*** (పంచాంగ శ్రవణం వలన సంపదలు కలిగి సద్గుణాలు అలవడతాయి. శత్రువులు నశిస్తారు. చెడుకలలు తొలగిపోతాయి. గంగాస్నాన, గోదాన ఫలితం లభిస్తుంది. ఆయుష్షు పెరుగుతుంది. సంతానం కలుగుతుంది. అంటే వంశాభివృద్ధి సంప్రాప్తిస్తుంది) అని 'పంచాగం' శ్రవణం విశిష్టతను శ్లాఘించారు. చంద్రుడి గమనం ద్వారా తిథి, నక్షత్రాలను తెలుసుకోవడాన్ని చాంద్రమానం అంటారు. తెలుగువారు దీనినే పాటిస్తారు.

రాశి ఫలాలకు అనుగుణంగా కార్యక్రమాలు రూపొందించుకుంటూ గెలుపుదారిలో సాగిపోవాలన్నది పంచాంగ శ్రవణంలోని అంతస్సూత్రం. గ్రహ సంచారం గందరగోళంగా ఉన్నప్పుడు తగిన పరిహారాలను పంచాగకర్తలు సూచిస్తారు. పంచాగం అంటే రాజపూజ్యాలు, ఆదాయ వ్యయాలను తెలుసుకొని సంబర పడడమో,బెంబేలెత్తి పోవడమో కాదు. అనారోగ్య స్థితిలో ఆహార నియమాలు పాటించినట్లే, గ్రహాలు అనుకూలించనప్పుడు


పూజ్య డాక్టర్‌జీ
1889-1940

(తిరుగు బాటు చేసేటప్పుడు) అనుసరణీయ తీరును సూచిస్తుంది. ఈ పట్టువిడుపుల గురించి హెచ్చరించడమే పంచాంగ పఠనంలోని అంతరార్థం.

ఒకనాడు ప్రత్యేకించి రెడ్డి, విజయనగరం రాజుల కాలంలో తెలుగుగడ్డపై ఉగాది వేడుకలు ఘనంగా జరిగేవని చరిత్ర చెబుతోంది. ఇవీ వర్తమానంలో ఆలయాలకే పరిమితమయ్యాయి. ఈ పర్వదినం నాడు శ్రేయోభిలాషులను, వృత్తి ప్రదాతలను, అధికారులను కలిసి అభినందించుకోవడం, కృతజ్ఞతలు చెప్పుకోవడం ఆచారం. అయితే పాశ్చాత్య సంస్కృతి వెల్లువెత్తిన నేపథ్యంలో ఆంగ్ల సంవత్సర ఆరంభానికి ఉన్న విలువ 'ఉగాది'కి దక్కడం లేదనే ఆవేదనా ఉంది.

ఉగాది నాడు పంచాగ శ్రవణంతో పాటు కవిసమ్మేళనాలు,సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ పెద్ద ముచ్చట. ఇటీవలి దశాబ్దాల క్రితం వరకు ఎందరో ప్రసిద్ధ కవులు ఆ 'సమ్మేళనాల'లో వసంత రుతుశోభను ఆహ్లాదంగా, వైభవోపేతంగా ఆవిష్కరించేవారు. కవితలలో కేవలం తమ తమ పాండిత్య పటిమను ప్రదర్శించడమే కాకుండా సమకాలీన సమస్యలను ప్రస్తావిస్తూ, వాటి పరిష్కారానికి సూచనలు చేస్తూ, సమసమాజ, ఆదర్శ సమాజ కాంక్షను వ్యక్తీకరించేవారు.

**తిరుమలేశుడి ఆస్థానోత్సవం**

తిరుమలలోని శ్రీనివాసుడికి నిర్వహించే ప్రధాన ఉత్సవాలలో 'ఉగాది ఆస్థానం' ఒకటి. ఆలయ కార్యక్రమాలు, ఉత్సవాలు ఉగాది నుంచే ప్రారంభమవుతాయి. ఆ రోజు సాయంవేళలో భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి మాడవీథుల్లో ఊరేగుతూ భక్తులకు దివ్యమంగళరూపంతో దర్శనం అనుగ్రహిస్తారు. 'నిత్యోత్సవం'గా వ్యవహరించే ఇది నలభయ్ రోజుల పాటు..అంటే వైశాఖ శుద్ధ దశమి వరకు కొనసాగుతుంది.

**జీవితమంటే సంతోషానందాలు, శుభశోభానాలే కాదు. సుఖదుఃఖాలు, కష్టనష్టాలు, లాభనష్టాల వంటి అనుకూల, ప్రతికూలాల సమాహారం. ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు అదే చెబుతున్నాయి. తీపి, పులుపు, చేదు, కారం, ఉప్పు, వగరు... రుచులు జీవితం లోని సంతోషం, బాధ, ఉత్సాహం, నేర్పు, సహనం, సవాళ్లకు సంకేతాలు.**




అందరూ ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో ఉంటూ
హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలని కోరుకుంటూ...
హిందువులందరికి
శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది
మరియు శ్రీరామ నవమి
శుభాకాంక్షలు
సండడి సురేందర్ రెడ్డి
భాజపా ప్రధాన కార్యదర్శి, భాగ్యనగర్, మలక్‌పేట జిల్లా. సెల్ : 9440276728


హిందూ బంధువులందరికి...
ఉగాది మరియు శ్రీరామ నవమి
శుభాకాంక్షలు
AMRUTHA
Children's hospital
24 HOURS EMERGENCY SERVICES AVAILABLE
R.T.C. Bus Stand Back Side, R.B. Nagar, Shamshabad, Ranga Reddy Dist. T.S. - 501218.
Contact : 08413-222967 | 78939 00706 | Email: amruthachildrenshospital7@gmail.com

*With best compliments from*

# Sree Madhava Handlooms

**Mfrs of : Gadwal Handloom Zari Sarees**



**GOPAL RAO AKBOTE**
**Mob: 9440703366**

**SURESH AKBOTE**
**Mob: 9440395966**

**NAVEEN AKBOTE**
**Mob: 9866074440**

**SHIVA AKBOTE**
**Mob: 9701008666**

6-3-19, Ved Nagar, Gadwal - 509125
Jogulamba Gadwal Dist, Telangana

Branch at: Flat 102, Indra Estates Opp. Union Bank,
Currency Chest, Narayanaguda, Hyderabad-500029

Email:sreemadhavahandlooms@gmail.com

**For trade enquiries Contact : 9701008666**

'నాయాన్యకాలే శిశిరోష్ణ వర్షా:/ కాలేన సర్వం లభతే మనుష్య: కాలం రాకుండా శీతాకాలం గానీ, వేసవి కాలం గానీ, వర్షాకాలం గానీ రాదు. కాలం చేతనే మానవులు అన్నింటిని పొందుతున్నారు. అన్ని విషయాలలోను కాలం మనకు పంచాంగం వలననే తెలుస్తుంది. ఆహా, పంచాంగం ఎంత గొప్పది! పంచాంగం తెలుసుకోవడం అంటే కాలాన్ని తెలుసు కోవడమే. కాలం చేతనే రాత్రులు, పగళ్లు ఏర్పడుతున్నాయి. అమావాస్య, పౌర్ణమి మొదలైనవి కాలంతోనే ఏర్పడుతున్నాయి. చెట్లకు పూలు, పండ్లు కాలం వల్లనే పుష్పించి ఫలిస్తున్నాయి (జాగృతి/మార్చి 30, 1998). ఇదంతా ప్రకృతికీ, మనిషికీ ఉన్న బంధాన్ని తెలియచెప్పే కాలం. ఈ కాలంతోపాటు, సామాజిక, సాంస్కృతిక వాతావరణంలో వచ్చిన మార్పులూ ఉన్నాయి. చరిత్రనూ, చరిత్ర ప్రస్థానాన్నీ మలుపు తిప్పినవి అవే. వాటి చోదకశక్తీ కాలమే. ఈ కాలం గురించి తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఆ కాలం తాత్వికతని అద్భుతంగా గుర్తించిన సమకాలీనుల గురించి కూడా తెలుసుకోవాలి. ఒక గొప్ప పరిణామమే ఏ యుగానికైనా శ్రీకారం చుడుతుంది. అలాంటి మహానుభావులలో ఒకరు డాక్టర్ కేశవరావ్ బలీరామ్ హెడ్గెవార్ (డాక్టర్‌జీ). ఆయన స్థాపించిన సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్. 20వ శతాబ్దంలో ఆరంభమై నూరేళ్ల పండుగ వైపు అడుగులు వేస్తున్న సంస్థ. అలాంటి సంస్థను స్థాపించిన వ్యక్తి జన్మదినం ఉగాది కావడమూ విశేషమే. డాక్టర్‌జీ జీవితం, సందేశం ఆధునిక చరిత్రలోనే అద్భుతం, నిరుపమానం. వాటిని సమకాలీనులతో పాటు, సమీపగతంలోని వారు తమ వ్యాసాలలో వర్ణించారు. వాటికి దాదాపు ప్రతి ఉగాది జాగృతి వేదికయింది. అంతటి వ్యక్తి సమున్నత జీవిత చిత్రాన్ని చిత్రించే పనిని తన 75 సంవత్సరాల కాలంలో జాగృతి శక్తిమేరకు నిర్వహిం చింది. అందుకే ఈ ఉగాది ప్రత్యేక సంచికలో జాగృతి వెలువరించిన కొన్ని ఉగాది సంచికల గురించి పరిచయం చేసుకుందాం.



1949



1954



1957

'స్వాతంత్య్రం సిద్ధించిన తరువాత మొదటి ఉగాది సర్వధారిదే' అంటూ సాగిన సంపాదకీయం (జాగృతి/మార్చి 30,1949, ఇది విరోధినామ సంవత్సరంలో రాశారు) ప్రభుత్వం కొత్తదైనా సర్వేజనా: సుఖినోభవంతు అన్నట్లు శాంతి సౌఖ్యాలు పొందవచ్చని ప్రజలు భావించారు అని వ్యాఖ్యానించింది. కానీ కశ్మీర్, సెక్యులరిజం వంటి సమస్యలు దేశాన్ని శాంతంగా ఉండనివ్వడం లేదంటూ ఈ సంపాదకీయం వాస్తవికంగానే ఆరోపించింది. 'శతాబ్దాలుగా భారతావని మీద ఆవరించిన చిమ్మచీకటి తొలగి, కొత్త సూర్యోదయాన్ని దర్శిం చడం ఎప్పుడు సాధ్యపడుతుందని డాక్టర్‌జీ వేసుకున్న ప్రశ్నకు సమాధానమే –సంఘటిత హిందూ సమాజం. హిందువుల ఐక్యతే ఈ దేశానికి నవోదయం' అని జాగృతి (మార్చి 20, 2023) వ్యాఖ్యానించింది.

స్వరాజ్యం వచ్చిన నాటి నుంచి ఆర్‌ఎస్‌ఎస్ తపన జాతీయత ఆధారంగా ఈ దేశంలో జీవనం సాగాలి. అందుకు అనుగుణమైన ప్రభుత్వం రావాలనే. ఆర్‌ఎస్‌ఎస్ తపనే జాగృతి తపన కూడా. అందుకే ఆ రెండు సంపాదకీయాలు ఒకే విధంగా వ్యాఖ్యానించాయి. ఉగాది అంటే తెలుగువారికీ, భారతావని ఇతర ప్రాంతాలలోని చాలామందికి కూడా కొత్త సంవత్సర ఆరంభ దినం. కానీ ఆర్‌ఎస్‌ఎస్‌కు ఉగాది అంటే సాంస్కృతిక ప్రాధాన్యంతో పాటు, జాతీయతకు సంబంధించిన సందర్భం కూడా. ఆ రోజు సంఘ వ్యవస్థాపకులు పూజ్య డాక్టర్ కేశవరావ్ బలీరామ్ హెడ్గెవార్ జయంతి. అందుకే జాగృతి ఉగాది సంచికలు డాక్టర్‌జీ జీవనయాత్రను దర్శింపచేయడమే ప్రధాన ధ్యేయంగా రూపొందాయి. అంటే అదంతా భారత స్వాతంత్య్ర సమరానికి ఉన్న నేపథ్యమే. పరిపూర్ణ జాతీయ దృక్పథం నుంచి భారత జాతీయ కాంగ్రెస్ నెమ్మదిగా వెనక్కి తగ్గుతున్న దృశ్యాన్ని కళ్లకు కట్టేదే. ముస్లింలను బుజ్జగించే విద్యను నేర్చుకుంటూ, అధికారంలో ఉన్న క్రైస్తవ బ్రిటిష్ రాజ్యాన్ని మంచి చేసుకునే పనిలో దేశీయతను కాంగ్రెస్ క్రమంగా విస్మరిస్తున్న కాలాన్ని పట్టి చూపేదే కూడా.

డాక్టర్‌జీ, సంఘ ఆవిర్భావ కాలం, అడుగులు వేస్తున్న తీరులను అక్షరబద్ధం చేయడానికే ఉగాది సంచికలు పరిమితం కాలేదు. సంస్కృతి, సాహిత్యం, ఖగోళంతో మనిషికి ఉన్న బంధం, రాజకీయ సామాజిక పరిస్థితులను ప్రత్యేక శ్రద్ధతో జాగృతి నివేదించింది. 1949 నుంచి 2023 మధ్య వెలువడిన ఉగాది సంచికలలో కొన్నింటి గురించి:

మార్చి 30, 1949: సంపాదకీయం 'విరోధి'. ఆ సంవత్సరం ప్రపంచంలో సంభవించిన పరిణామాలు పరిచయం చేశారు. అమెరికా, చైనా, ఇండోనేషియా, రష్యా, డచ్, దక్షిణాఫ్రికాలో భారతీయుల పరిస్థితి వంటి అంశాలను చిన్న సంపాదకీయంలో పరిచయం చేశారు. ఈ తప్పటడుగులే కమ్యూనిజం వ్యాప్తికి దోహద పడుతున్నాయని ఆరోపించింది ఈ సంపాదకీయం.

ఈ సంచికకు బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి, శతావధాని 'సంవత్సరాది' వ్యాసం అందించారు. 'ఇతర పండుగ దినాలలో బొత్తిగా కనపడని నింబ కుసుమ భక్షణం (వేపపువ్వును పరగడుపున తినడం) ఈ పండుగలో కొత్తది ఉంది.' అన్నారు తిరుపతి వేంకటకవులలో ఒకరు చెళ్లపిళ్ల. ఉగాది ప్రసాదం, పంచాంగంలోని ప్రత్యేకతలను వివరిస్తూ, సంవత్సరాది, ఉగాది పదాల వ్యుత్పత్తుల గురించి ఆ మహా పండితుడు అత్యంత సులభమైన భాషలో అందించారు. ఈ సంచికలోనే 'శ్రద్ధాంజలి' పేరుతో డాక్టర్‌జీకి ఇచ్చిన అక్షర నివాళి నిజంగా స్మరణీయమైనది. 'నేను హిందువునని చెప్పుకో లజ్జిస్తూన్న యుగంలో 'హిందువు' అని పిలవబడడం గర్వించదగిన విషయమని భావిస్తూ, ప్రాంతీయ భాషాదివైమనస్యాలకు అతీతులై సంఘనోద్యమాన్ని నిర్మించి ఒక దృఢశక్తిని సాధించి 'పొల్లు మాటలు జాతిని ఉద్ధరించలేవు' అని చాటారు' అని రాసింది సంపాదకమండలి. శంకర భగవత్పాదులు, విద్యారణ్య, వివేకానంద వంటి





1965




1968




1989




1998




2020

# ఉషోదయంతో పరిచయం

మహా పురుషుల మాదిరిగానే చరిత్రలో పరిగణించ వలసిన మహనీయులు డాక్టర్‌జీ. ఇలాంటి అంచనాతో 'శిథిలమై పోతున్న రాష్ట్రానికి సంఘటనా మంత్రద్రష్ట డాక్టర్‌జీ' పేరుతో ఇదే సంచికలో వ్యాసం ప్రచురించారు. ఉన్నవ లక్ష్మీనారాయణ రాసిన 'స్వరాజ్యము– భారతీయ సంస్కృతి' వ్యాసం కూడా ప్రచురించారు. విక్రమశకం (శ్రీపూర్ణ), నేటి మన ఆర్థిక దుస్థితి– తరుణోపాయం' (జేసీ కుమారప్ప) ఇతర వ్యాసాలు ఉన్నాయి.

పేష్వా దర్బారు నేపథ్యంతో 'త్యాగం' (రత్నం) కథ, 'ఆంధ్ర కర్ణాటక సారస్వతములు' (ఆచార్య పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి) వ్యాసం ఇందులో ఉన్నాయి.

'పావిత్ర్యాన్ని, సత్యశాంతి మోక్షాలను, సర్వకాలాత్మక 'జాగృతి'ని, మానవ పురోభివృద్ధిని, ఉత్తమ రసానందాన్ని ఆదర్శంగా పెట్టుకోని కళ కళ కాదు. అది రాక్షసము, పైశాచికము అయి మానవ జాతి నాశనానికి ముఖ్యకారణమవుతుంది' అంటూ మొదలయ్యే అడవి బాపిరాజు వ్యాసం (కళ– ఆదర్శము) కూడా ఈ సంచికలో ఉంది. ఈ వ్యాసం లోనే దామెర్ల రామారావు ప్రస్తావన కనిపిస్తుంది. కళకు జరుగుతున్న అవమానాన్ని బాపిరాజు విపులీకరించారు అంటూ సంపాదకులు ఒక వ్యాఖ్య కూడా రాశారు.

'మంచిచెడ్డలు' శీర్షికతో ఈ సంచికలో వెలువ రించిన వ్యాసం విశిష్టమైనది. ఆ మంచిచెడ్డలు జన బాహుళ్యానికి వర్తిస్తాయి. ప్రతి రాజకీయ పక్షం 'ప్రజానీకం' అనే పదాన్ని ఉపయోగించుకుని ప్రచారం చేస్తుంటుంది. రచయిత పెమ్మరాజు గోపాలకృష్ణమూర్తి అన్నారు. కానీ జనాభిప్రాయం ఒక్కొక్క పర్యాయం ఆవేశం ఆధారంగా ఉంటుంద న్నది ఆయన అభిప్రాయం. 'ఒకప్పుడు ఈ ప్రజానీకం వాస్తవానికి విరుద్ధంగా కూడా ఊహిస్తుంది. సావర్కార్‌కు గాంధీ హత్య కేసులో సంబంధ ముందన్నారు ప్రజలు. లేదన్నారు న్యాయమూర్తులు' అని ఈ వ్యాసంలో పేర్కొనడం– ఆలస్యమైనా చారిత్రక సత్యాలు వెలుగులోకి రావడం తథ్యమని చెప్పడం కోసమే అనిపిస్తుంది.

'బంగరు లేడి' (విశ్వనాథ, శ్రీమద్రామాయణ కల్పవృక్షం నుంచి), 'నిశాచరత్వం నడుపుతూ/ పిశాచ జీవితం గడుపుతూ/ నశించకుండా బ్రతకడం నాకు మాత్రం చాతగాదు/ అణగిన నిరుపేదవాడు/ ఆకాశం దాకా పెరిగి / లోకాలను మింగేసే/ ఆ కాలం వస్తున్నది. దూరం దూరం...' అంటూ ముగిసే రాయ్ హీరాలాల్ మోర్యా కవితకు మైత్రేయ తెలుగు అనువాదం ఇందులో ఉన్నాయి. కరుణశ్రీ రాసిన చక్కని సీసం ఇందులో ఉంది. 'తెలుగు వెలుగులు' శీర్షికతో రసవత్తరంగా సాగింది, ***'నాగార్జునాద్రి నున్నని పాలరాలపై / శ్రీలు చిందించె మా శిల్పబాల/ విద్యానగర మంజులోద్యాన వీథుల/నవ్యతల్ నెరపె మా కావ్య కన్య/ త్యాగరాయల ప్రేమరాగ డోలికలలో/ కమ్మగా నూగే మా గానలక్ష్మి/ ఏకశిలాపురీ ప్రాకార శిఖరాల/ విహరించె మా వీర విజయరాజ్ఞి ...***

***దిక్కుదిక్కుల కీర్తి చంద్రికలు నింప/ వెలుగు వెలార్చుకొనియె మా తెలుగుతల్లి/ నా పురా వైభవా నంద నందనమున/ నవ్వుకొన్నవి నవ వసంతు ములెన్నొ'.*** ఒక గొప్ప సందర్భం కోసం వెలువరించే ప్రత్యేక సంచిక ఎలా ఉండాలో ఈ సంచిక తెలియచేస్తుందంటే అతిశయోక్తి కాదు. చెళ్లపిళ్ల, విశ్వనాథ, అడవి బాపిరాజు, ఉన్నవ లక్ష్మీనారాయణ, కరుణశ్రీ వంటి మహామహుల రచనలతో తీర్చిదిద్దిన సంచిక ఇది. అలాగే డాక్టర్‌జీ వ్యక్తిత్వాన్ని మనకు పరిచయం చేయడానికి విశేషమైన ప్రయత్నం జరిగింది.

వికృతి నామ సంవత్సరంలో (మార్చి 19, 1950) వెలువడిన ఉగాది ప్రత్యేక సంచిక తొలినాటి సంఘ పెద్దలను పరిచయం చేస్తూ వ్యాసం అందించారు. 'రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ రథ చోదకులు: హిందూ సంఘటనోద్యమ సూత్రధారులు' శీర్షికతో వెలువడిన ఈ వ్యాస రచయిత కృష్ణారావ్ మొహరీల్. ఈ వ్యాసకర్త ఫోటో కూడా ఇచ్చి డాక్టర్‌జీ ప్రియతమ అనుచరుడు అని రాశారు. ఈ వ్యాసంలో గురూజీ, బాబాసాహెబ్ ఆప్టే, దాదారావ్ పరమార్థ్, అప్పాజీ జోషీ, ఏక్‌నాథ్ రానడే, బాలాసాహెబ్ దేవరస్, గజాననరావు జోషీ, బాపూరావ్ మోఘే (ఆంధ్రప్రాంత ప్రచారక్), భావూరావ్ దేవరస్, బాబారావ్ భిడే, వసంతరావ్ ఓక్, భగవాన్‌దాస్, భయ్యాజీ దానీ, యాదవరావ్ జోషీ, రాజాభావూ పాతూర్‌కర్, లేఖరాజశర్మ, రాజాభావూ దేగ్వేకర్ పరిచయాలు ఉన్నాయి. వీరందరి ఫోటోలను ఇందులో దర్శించుకోవచ్చు కూడా. ఆదర్శశిఖరం పేరున డాక్టర్‌జీకి పద్యరూపంలో కిరణ్ నివాళి ఘటించారు. విప్లవమూర్తి పేరుతో 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ వీరుడు మంగళ్‌పాండే గురించి వ్యాసం (కిరణ్) రాశారు. ఏప్రిల్ 4,1954 ఉగాది సంచికలో కూడా చాలా విశేషాలు ఉన్నాయి. 'ఉగాది: నవయుగాది' శీర్షికతో దివాకర్ల వేంకటావధాని రాసిన వ్యాసం ప్రచురించారు. చాలా చక్కని కవిత్వానికి చోటు ఇచ్చారు. 'స్వాగతము (బులుసు వేంకటేశ్వరులు), 'భరతమాతా (శ్రీనివాస కాశ్యప), ఉగాది సుమబాల (జూలూరి హనుమంతరావు), మధుగీతి (కవిరత్న), మాతృగీతి (కవికొండల వేంకట రావు), బంగారపు కత (కనకదండి గోపాలకృష్ణశాస్త్రి), ఏటేటా (వెంబు) ఉగాదిని స్వాగతించిన కవిత్వహారమే. ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి రాసిన ఏది ఉత్తమ సాహిత్యం? మరొక చక్కని అంశం. తాళంచెవులు (కథ, శండిల), కలుపుమొక్క (కథ, కర్రా చంద్రశేఖరశాస్త్రి) వంటివి ఉన్నాయి. అయితే 'ఉగాది ప్రతిజ్ఞ' పేరుతో ప్రచురించిన అంశం

*Wish You Happy Sri Krodhi Ugadi & Sri Rama Navami*

# BHAGYANAGAR LABORATORIES

## Manufacturers of Micronutrient Fertilizers

BHAGYA- an effective solution for plant mineral needs

CHELATED EDTA MICRONUTRIENT FERTILIZERS AS PER FCO

Zinc EDTA 12%

Iron EDTA 12%

*We also manufacture:*

- EDTAs of Magnesium, Manganese, Calcium, Copper, Boron
- EDTA Chelated micronutrient fertilizer mixtures
- Inorganic sulfate micronutrient fertilizer mixtures

Chelated/Sulfate micronutrient fertilizer mixtures as per respective State Govt. Specifications

**Opportunity / Offer**

Bhagyanagar Laboratories is currently marketing its micronutrient fertilizer products through major fertilizer companies that are being marketed under their brand. It is looking to:

- Establishing franchise relationships with fertilizer / agro- input wholesalers and retailers.
- Marketing tie ups with established fertilizer/agro companies who wish to complement and / or fortify their existing fertilizer products / agro-inputs.
- Tie ups with Government bodies / cooperatives.

S-12, E E I E, Phase II, Balanagar, Hyderabad, 500 037 Telangana, India
Tel: +91 40 23078309 / 23073795 | bhagyalabs@rediffmail.com

# VIJAYANAGAR COLLEGE OF COMMERCE

(Affiliated to Osmania University) (College Code:1234) (Estd: 1973)
Sponsored by Vijayanagar Vidya Samithi
Vijayanagar Colony, Hyderabad - 57. Tel: 040-23340129/040-23342927

50 YEARS OF EXCELLENCE 1973 - 2023

Admissions through Degree Online Services Telangana [DOST]
Our College Id for DOST is 11234

**COURSES OFFERED**

B. Com General | B. Com Computer Applications

All the students are advised to get their mobile phone linked with AADHAAR. They are also advised to apply for Caste Certificate and Income Certificate

Scholarship and Bus Pass as per TS Government Rules | Best Qualified Faculty | Well Equipped Computer Lab & Library
Nominal Fee | Very Long Run NCC and NSS Wings | Encouragement for Sports and Games

# VIJAYANAGAR JUNIOR COLLEGE

(Govt. Aided) (Recognized by B.I.E., Government of Telangana) (Estd: 1984)
Sponsored by Vijayanagar Vidya Samithi
Vijayanagar Colony, Hyderabad - 57. Tel: 040-23342927/040-23340129 and 040-35864861

**COURSES OFFERED : Intermediate (MPC, MEC and CEC)**

Scholarship and Bus Pass as per TS Government Rules
Close Supervision and Nominal Fee
Best Qualified Faculty and Well Equipped Library

Prof. G. GOPAL REDDY
President
Vijayanagar Vidya Samithi

Sri M. RAJAMAHENDER REDDY
Secretary
Vijayanagar Vidya Samithi

VNCC & VNJC - THE RIGHT CHOICE FOR A BRIGHT CAREER

# అశ్విన్స్ స్పెషాలిటీ హాస్పిటల్స్

అశ్విన్స్ స్పెషాలిటీ హాస్పిటల్స్

డోర్ నెం. 6-3-903/ఎ & బి, రాజ్‌భవన్ రోడ్,
సోమాజిగూడ, హైదరాబాద్ - 500 082.





## డా. జి. సూర్యనారాయణ రాజు

M.S., M.Ch., FRCS, FUICC
మాజీ సభ్యుడు, MARB
నేషనల్ మెడికల్ కమిషన్, న్యూఢిల్లీ
సీనియర్ ప్రొఫెసర్ మరియు హెడ్, క్యాన్సర్ సర్జరీ విభాగం
అసోసియేట్ డీన్, రిజిస్ట్రార్, నిమ్స్, హైదరాబాద్

**అనుభవజ్ఞులైన నిపుణులు, అధునాతన డయాగ్నస్టిక్ లాబోరేటరీ**
**స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఆపరేషన్ థియేటర్లు & ఐ.సి.యు. కేర్**

**మా నిపుణులు మీ రోగ నివారణ & కంఫర్ట్ గురించి మాట్లాడతారు**



**DR. D. RAGHUNADHA RAO**
MD, DM FRCP (London), FACP
Chief of Medical Oncology
Dept. of Oncology



**DR. CL. VENKAT RAO**
M.S., FRCS
Sr. Consultant Gastroenterologist
Dept. of Gastroenterology



**DR. P.V. RAO**
MBBS Andhra, MD Madras, DipDiab Zagreb
Ph.D. Endo AIIMS, FRCP London, FACE
Endocrinology and Metabolism



**DR. RAJU S. KALIDINDI**
MD, DM (GENL), MACP
General Physician



**DR. D. LEELA**
MD, DGO, DNB, FRCOG
Chief of Gynaecology,
Gynaec Oncology and Preventive Oncology



**DR. N.V. NEELADRI VARMA**
M.S., M.Ch.
Sr. Consultant Cardiac Surgeon
Dept. of Cardiothoracic Surgery



**DR. P. VIKRANTH REDDY**
MD, DNB (Nephrology), MNAMS
Sr. Consultant Nephrology



**DR. ARUN KUMAR**
Orthopedics
Head of Hematology and
HematoOncology
Dept. of HematoOncology



**DR. GENTE VIKRAM KUMAR**
MBBS, MD (Immuno-Hematology and
Blood Transfusion), Fellowship in Clinical
Hematology (CMC, Vellore)
Consultant Haematologist



**DR. BASUDEV POKHREL**
MBBS, MD (Immunohematology and Blood
Transfusion), Fellowship in Clinical
Hematology (CMC Vellore)
Hematology



**DR. RAMANI G.S.V.**
MBBS, MS, FMAS
Consultant Gynaecologist and GynaeOncologist
Dept. of Gynaecology



**DR. SYED TAHER HUSSAIN**
MBBS, DNB
Consultant General Physician
Dept. of General Medicine



**DR. RAHUL KRISHNA KANUMURI**
MS (Orthopaedics)
Sr. Consultant Orthopaedician
Dept. of Orthopaedics



**DR. GUNDU NARESH**
MBBS, MD, DM (AIIMS)
Consultant Medical Oncologist & BMT
Specialist



**DR. NADEEM AHMED**
MBBS, MD (NIIMS)
DM (Adyar Cancer Institute, Chennai)
ECMO (UK)
Consultant Medical and HematoOncologist



**DR. P. HARSHAVARDHANA VARMA**
MBBS, M.D.
Consultant Pulmonary Physician
Dept. of Pulmonology



**DR. BHUSHAN**
DNB
Consultant, Anesthesiologist
Dept. of Anesthesia



**DR. ASHWIN GIRIDHAR**
MBBS, MS, M.CH, FMAS, FAGE
Sr. Consultant Urology and UroOncology
Dept. of Urology

**సేవలు అందుబాటులో ఉన్నాయి సి.టి. స్కాన్ ▸ ఎక్స్‌రే ▸ ఇ.సి.జి. ▸ 2డి ఇకో ▸ ఎండోస్కోపి ▸ డాప్లర్ ▸ అల్ట్రాసౌండ్ ▸ డిజిటల్ పి.ఎఫ్.టి. ▸ 24X7 ల్యాబ్ & ఫార్మసీ**

### శస్త్రచికిత్స ప్రత్యేకతలు

- క్యాన్సర్ చికిత్సలు
- రొమ్ము శస్త్రచికిత్స
- ఎముక & మృదు కణజాల కణితులు
- గైనకాలజీ & గైనే ఆంకాలజీ
- తల & మెడ ఆంకాలజీ
- లాపరోస్కోపీ సర్జరీ
- న్యూరోసర్జరీ
- ప్లాస్టిక్ & పునర్నిర్మాణ శస్త్రచికిత్స
- సర్జికల్ ఆంకాలజీ
- థొరాసిక్ ఆంకాలజీ
- అవయవ మార్పిడి శస్త్రచికిత్స
- యూరాలజీ, ఆండ్రాలజీ & ఎండో యూరాలజీ
- వాస్కులర్ సర్జరీ
- ఆర్థోపెడిక్ & వెన్నెముక శస్త్రచికిత్స

### వైద్య ప్రత్యేకతలు

- ఛాతీ & పల్మనరీ మెడిసిన్
- గ్యాస్ట్రో ఎంటరాలజీ
- హెమటాలజీ & హెమటో ఆంకాలజీ
- బోన్ మ్యారో మార్పిడి
- జనరల్ మెడిసిన్
- మెడికల్ జెనెటిక్స్ & కౌన్సిలింగ్
- మెడికల్ ఆంకాలజీ
- నెఫ్రాలజీ & డయాలసిస్
- న్యూరాలజీ
- రుమటాలజీ
- అత్యవసర వైద్యం
- ప్రత్యేకమైన శ్రద్ధ

**అశ్విన్స్ క్యాన్సర్ చికిత్స సేవలు భీమవరంలో అందుబాటులో ఉన్నాయి**

1వ ఆదివారము - సర్జికల్ మరియు గైనిక్ ఆంకాలజీ
(అభినవ్ డయాగ్నస్టిక్స్, జె.పి.రోడ్)
2వ ఆదివారము - హెమటాలజీ, రక్త సంబంధిత వ్యాధులు
(లోటస్ డయాగ్నస్టిక్స్, జె.పి.రోడ్)


అపాయింట్‌మెంట్స్ కొరకు సంప్రదించండి
**అశ్విన్స్ స్పెషాలిటీ హాస్పిటల్స్**
(అమరావతి మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క యూనిట్)
ఫోన్: +91-40-2332 3344, +91 94404 45775
asvinssomajiguda@gmail.com www.asvinshospitals.com

అశ్విన్స్ స్పెషాలిటీ హాస్పిటల్స్



గురూజీ ఆప్టే అప్పాజీ జోషీ పరమార్థ్ బాలాసాహెబ్ దేవరస్ ఏక్‌నాథ్ రానడే మూలే గజాననరావు భిడే

ప్రత్యేకమైనది. బ్రిటిష్ వాళ్లు నిష్క్రమించినా దేశంలో కొన్ని విదేశీ స్థావరాలు అప్పటికి ఉన్నాయి. గోవా, యానాం, పుదుచ్చేరి అలాంటివే. 'విదేశీ స్థావరాలు వెంటనే భారత్‌లో విలీనం కావాలి/ అఖండ భారత్ అమర్ రహే' పేరుతో ఉగాది సందర్భంగా ప్రతిజ్ఞ చేయవలసిందని జాగృతి పాఠకులను కోరింది. ఈ సంచిక ముఖపత్రంగా డాక్టర్‌జీ చిత్రం వేశారు. మార్చి 25, 1955 నాటి ఉగాది సంచిక కూడా డాక్టర్‌జీ ముఖచిత్రంతోనే వెలువరించారు. డాక్టర్‌జీకి నివాళిగా ఏకనాథ్‌జీ రానడే రాసిన 'ప్రప్రథమ స్వయంసేవకుడు' వ్యాసం చదవడం గొప్ప అనుభవం. ఆయన అనుయాయులను తయారు చేయాలని అనుకోలేదని అంటారు వ్యాసకర్త. సంస్థను స్థిరమైన సిద్ధాంత పంథాలో నడిపించాలనే ఆయన యోచించారు. అందుకే సంఘ మార్గదర్శిగా కాషాయ ధ్వజాన్ని ఏర్పాటు చేసి తాను కూడా ఒక కార్యకర్తగానే డాక్టర్‌జీ భావించుకున్నారు. ఉగాది గేయాలు శీర్షిక కింద రెండు రచనలకు చోటు కల్పించారు. ఏప్రిల్ 1,1957, మార్చి 28,1960 ఉగాది సంచికలలో ఇచ్చిన వ్యాసాలు కూడా డాక్టర్‌జీ జీవితం గురించి మంచి అవగాహన కల్పిస్తాయి. ఏప్రిల్ 5,1962 నాటి 'పూజ్య హెడ్గెవార్ స్మారక సంచిక' చరిత్రాత్మక మైనది. 'యుగపురుషుడు' పేరుతో ఈ సంచికలో ప్రత్యేక అనుబంధం అందించారు. డాక్టర్‌జీ జీవితంలోని అనేక కోణాలను ఇది స్పృశించింది. గురూజీ ('కర్మయోగి', 'జ్వలంత జీవనశక్తి'), డీటీ సబ్నిస్ ('ధన్యజీవనము'), యాదవరావ్ జోషీ ('ఉద్యమ నిర్మాణశక్తి', 'దూరదర్శిత'), ఏక్‌నాథ్ రానడే ('సంఘ దివ్య గురుత్వాకర్షణ ద్వారా సాత్విక మహాశక్తి నిర్మాణం'), భయ్యాజీ దానే ('సంఘ స్థాపనకు పూర్వరంగం'), పీకే అత్రే ('స్వరాజ్యోద్యమం –సంఘటన'), బాలశాస్త్రి హరదాస్ ('విప్లవో ద్యమంలో'), దీనదయాళ్ ఉపాధ్యాయ ('ఒక్క అడుగు దూరాన మాత్రమే కనిపించే అందరాని వ్యక్తిత్వం'), నారాయణరావ్ తిర్లే ('కేశవ మాధవుల దివ్య సమాగమం'), భాపూరావ్ అభ్యంకర్ ('దైవీ రాష్ట్రవాద ద్రష్ట') ఇంకా డాక్టర్‌జీ అంతిమ సందేశం, కొన్ని



చెల్లపిల్ల, విశ్వనాథ

లేఖలు కూడా ఈ అనుబంధంలో ఉన్నాయి. ఆర్ఎస్ఎస్ స్వాతంత్ర్య సమరంలో పాల్గొనలేదంటూ వచ్చే కువిమర్శలకు ఈ విభాగంలోని రచనలు చక్కని సమాధానం ఇస్తాయి. సంఘ నిర్మాణం, సంఘ స్థాపన, ఆశయం, భారత స్వాతంత్ర్యోద్యమంలో స్వ అనే అంశం లుప్తమైపోయిన తీరు, దానికి విరుగుడు ఆలోచించిన డాక్టర్‌జీ వంటి అంశాలన్నీ ఇందులో చదువుతాం.

మార్చి 29, 1965లో వెలువరించిన ఉగాది సంచికలో డాక్టర్‌జీ సందేశామృతాన్ని పరిచయం చేస్తూ గురూజీ రాసిన రెండు వ్యాసాలు ఉన్నాయి ('పరమపూజనీయ డాక్టర్ హెడ్గేవార్: జీవిత సందేశం, యుగావసరం'). 'హిందువుల కాలజ్ఞానం: ఈ సృష్టి ఎప్పుడు జరిగింది?' (కోట నిత్యానందశాస్త్రి) వ్యాసం ఇందులో ప్రత్యేక అధ్యయనాంశమే. 'ప్రపంచ పంచాంగములన్నిటిలో అత్యంత శాస్త్రీయం హిందూ పంచాంగం' (అస్ట్రలాజికల్ మ్యాగజైన్ నుంచి సేకరించినది) వ్యాసం ప్రచురించారు. వ్యాసకర్త ఎస్ఎమ్ అహమ్మద్ హాష్మీ. సౌరమానం చంద్రమానం అంటే ఏమిటి?, అధికమాసం ఎందుకు ఎప్పుడు వస్తుంది? నెలల పేర్లు ఎలా వచ్చాయి?, తిథులను లెక్కకట్టడం, యోగము కరణము అంటే ఏమిటి వంటి అంశాలతో ఈ వ్యాసం ఉంది. 'వివిధ ప్రాంతీయ ప్రభుత్వాలు సమగ్ర దేశీయ దృష్టితో వ్యవహరించాలి' అన్న శీర్షిక కింద (తొలి పేజీ) ఆర్ఎస్ఎస్ తీర్మానాలను ప్రచురించారు. యథా ప్రకారం డాక్టర్‌జీ జీవిత సందేశాలను కూడా ప్రచురించారు. 'డాక్టర్‌జీ జీవితపు స్మృతులు కొన్ని: లోక సంగ్రహానికీ, సంఘటనా దక్షతకూ ప్రతిబింబం డాక్టర్ హెడ్గేవార్' వ్యాసంలో యాదవరావ్ జోషీ ప్రభృతుల అనుభవాలను ఉటంకించారు.

మార్చి 25, 1968 ఉగాది సంచిక కొన్ని ప్రత్యేకతలు కలిగి ఉంది. అంతకు ముందే జరిగిన దీన్‌దయాళ్ ఉపాధ్యాయ హత్యోదంతం వివరాలు ఇందులో పొందుపరిచారు. ఉపాధ్యాయ గురించి అటల్ బిహారీ వాజపేయి, రజ్జూ భయ్యాల నివాళు లను ప్రచురించారు. అయినా డాక్టర్‌జీ జీవిత విశేషాలకు యథాప్రకారం ప్రాధాన్యం ఇచ్చారు. 'విప్లవయోధులుగా డాక్టర్‌జీ' (వినాయకుడు), 'డాక్టర్‌జీ ఒక మహా సాగరము' (గురూజీ) వ్యాసాలలో అది కనిపిస్తుంది. 'సాయన శాలివాహన శకం' (లంక వెంకటసుబ్రహ్మణ్య శాస్త్రి), భారతీయ విజ్ఞానవేత్త సిద్ధ నాగార్జునాచార్యులు (వల్లూరి సుబ్బారావు) వ్యాసాల సమాచారం ఆసక్తి కలిగిస్తుంది. ఏప్రిల్ 4,1978 జాగృతిని ఉగాది ప్రత్యేక సంచికగా వెలువ రించారు. 'డాక్టర్‌జీ అసమాన వ్యక్తిత్వం' (దోనేపూడి వెంకయ్య), 'సాహిత్యంలో సంవత్సరాది సౌందర్యాలు' (సుచంద్ర) వ్యాసాలు ఉన్నాయి. ఇందులో 'ఈ ఉగాదికి కొత్త శపథం చేయవలెరా/ పోయెనా స్వాతంత్ర్య సంపద ముందెన్నడు రాదురా' అన్న దాశరథి కృష్ణమాచార్య కవిత్వ పంక్తులు జాతిపైన ఉన్న పెద్ద బాధ్యతను గుర్తు చేసేవే. అలాగే, 'తిండి గింజలు లేవు పాప, పిండివంటలెక్కడివి తల్లి' అంటూ కొందరి జీవితాలలోని వాస్తవ పరిస్థితిని చిత్రించిన కవితా పంక్తులను కూడా వ్యాసకర్త అందించడం ఆహ్వానించదగినదే. ఒకే జీవన విధానంలోని అందరు సమానంగా సంతోషించి నప్పుడు కదా పండుగ పరమార్థం నెరవేరేది.

ఏప్రిల్ 3,1989 నాటి జాగృతిని శుక్ల ఉగాది ప్రత్యేక సంచికగా వెలువరించారు. అది డాక్టర్‌జీ






మోఘే | భావూరావ్ దేవరస్ | వసంతరావ్ | యాదవరావ్ | భయ్యాజీ దానీ | భగవాన్‌దాస్ | దేగ్వేకర్ | పాతూర్‌కర్ | లేఖరాజశర్మ

శతజయంతి ప్రత్యేకం కూడా. చక్కని ముఖచిత్రం. 'సంఘ దర్శనమ్' పేరుతో భండారు సదాశివరావు ఈ సంచికకు ఆలోచనామృతం వంటి వ్యాసం అందించారు. 1990లో 'ప్రమోదూత ఉగాది ప్రత్యేక సంచిక' వెలువడింది. అందమైన ముఖచిత్రం. 'హిందూరాష్ట్రం సనాతన సత్యం' పేరుతో రామ్ మాధవ్ రాసిన వ్యాసం ప్రచురించారు. ఇందులో డాక్టర్‌జీ, అరవింద్ ఘోష్‌ల ఆలోచనా విధానంలో కనిపించే ఏకాత్మతను రచయిత ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. 'అరవిందులు గానీ, డాక్టర్‌జీ గానీ తమ ఆలోచనలను, ఊహలను కేవలం గాలిలో చేయలేదు. ఇరువురి ఆలోచనలకు ఒక భూమిక, ఒక మౌలిక ఆధారం ఉన్నది. అరవిందులు దానిని సనాతన ధర్మమంటే డాక్టర్‌జీ దానిని హిందూరాష్ట్రం అన్నారు' అంటారు వ్యాసకర్త. మీరా కృష్ణన్, వేముగంటి నరసింహాచార్యులు, ఐతా చంద్రయ్య, విశాల శ్రీకాంతశర్మ, మన్నవ ఉపేంద్ర రావు (డాక్టర్‌జీ)ల ఉగాది కవిత్వం ఉంది. అయితే ఇందులో మిగిలిన పత్రికలలో వచ్చినట్టు ఉగాది ప్రసాదాన్ని వెక్కిరిస్తూ కార్టూన్లు రావడం కొంచెం వికృతంగానే ఉంది.

'కాల ప్రవాహంలో లీనమవుతున్న ఈశ్వరనామ సంవత్సరం రోత పుట్టించిన పాత ప్రభుత్వాన్ని తనతోబాటు తీసుకొని పోతూ భారతిలో చైతన్యాన్ని నింపే నూతన ప్రభుత్వాన్ని బహుధాన్యకు అప్పగించి పోయింది. ఇది ఒక శుభ పరిణామం. శ్రీబహుధాన్య భారతదేశ చరిత్రలో నూతన శకానికి నాంది పలుకు తుందని ఆశిద్దాం!' మార్చి 30, 1998, జాగృతి ఉగాది ప్రత్యేక సంచిక సంపాదక లేఖలోని పంక్తులివి. నిజమే, అప్పటి నుంచి హిందూ సమాజంలో చైతన్యం వెల్లివిరిసింది. ఒక నిర్లిప్తత వీడిపోయింది. అప్పుడే అటల్ బిహారీ వాజపేయి నాయకత్వంలో తొలి భారతీయ ప్రభుత్వం ఏర్పడింది. అందులో అంతా బీజేపీని సమర్థించేవారు, అంటే భారతీయతను పరిపూర్ణంగా అర్థం చేసుకున్నవారు కాదన్నమాట నిజం. కానీ అది తరువాత స్వతంత్రంగా భారతీయత ఉన్న ప్రభుత్వాలు రావడానికి సోపానంగా ఉపకరించిన మాట వాస్తవం. అందుకే, 'సత్యమేవ జయతే అని చాటి చెప్పే / భారతం/ కేశవమాధవ దత్తాత్రేయుల ఆశీర్వాదము/ జనగణమన-దీనదయాళామృతమూ/ నవమంత్రము/ కొండ నుండి కడలి వరకు ఒకటే ఏకాత్మగీత/ అదిగో వాజపేయి యజ్ఞఘోష' అన్నారు డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ తన 'బహుధాన్యం' కవితలో. 'ఆర్ఎస్ఎస్ స్థాపకులు డాక్టర్‌జీ అంతరంగం: హిందూ సంఘటన' (సరస్వతి రచన) వ్యాసంలోను భారతీయతా ఘంటారావం ఎక్కడో వినిపిస్తూనే ఉంటుంది. యాదృచ్ఛికమో, ప్రయత్న పూర్వకమో తెలియదు కానీ, బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన ఆ సమయంలో 'శ్రీమద్రామాయణంలో సురాజ్యం' అన్న వ్యాసం (డా.కిడాంబి నరసింహా చార్య) ఈ సంచికలో కనిపించడం శుభారంభమేనని పిస్తుంది. అప్పుడే బెంగళూరులో జరిగిన ఆర్ఎస్ఎస్ అఖిల భారత ప్రతినిధి సమావేశాలలో నాటి



**అడవి బాపిరాజు, కరుణశ్రీ**

సరసంఘచాలక్ రజ్జూభయ్యా ప్రసంగం కూడా కొత్త రాజకీయ శకం గురించే ప్రస్తావించింది. హిందుత్వను బాహాటంగా సమర్థించే ఏకైక జాతీయ రాజకీయ పక్షం పట్ల చాలా పార్టీలలో అప్పటి వరకు ఉన్న అంటరానితనం నెమ్మదిగా తొలగిపోతున్న వైనాన్ని ఆచార్య రజ్జూభయ్యా అద్భుతంగా ఆవిష్కరించారు. 'పంచాంగము ప్రాముఖ్యం' శీర్షికతో జొన్నవిత్తుల యజ్ఞనారాయణశాస్త్రి అందించిన వ్యాసం మంచి సమాచారం ఇచ్చింది. 'స్వరాజ్యమైతే సాధించాం: ఇక 'సు'రాజ్యం సాధించాలి' అన్న శీర్షికతో ఇదే సంచికలో వెలువరించిన వ్యాసం (సూర్యపుత్ర) భారతీయులలో పురివిప్పిన జాతీయ భావాలను ప్రతిబింబించేదే. అలాగే బీజేపీకి ఒక అంతిమ లక్ష్యం ఉంది. అది భారతీయ హృదయానికి సంబంధించినది. కాబట్టి ఆ లక్ష్యాన్ని మరచిపోరాదని పేర్కొంటూ నాటి సహసర్ కార్యవాహ్ సుదర్శన్‌జీ మాటలు ఉన్న ఇంటర్వ్యూకు చోటు కల్పించడం సందర్భోచితమే.

మార్చి 15, 1999 ఉగాది ప్రత్యేక సంచికలో డాక్టర్‌జీ ఆలోచన కేంద్ర బిందువుగా వెలువడిన 'మాతాతీమైన హిందుత్వం' వ్యాసం విశిష్టమైనది హిందూ సమాజ సంఘటన గురించి భారతదేశం మొత్తం ఆలోచించక తప్పని వాతావరణం ఎలా ఏర్పడిందో వివరించే ప్రయత్నం ఈ వ్యాసంలో రచయిత చేశారు. హిందువుల ఐక్యత అంటే మైనారిటీలను అణచివేయడమేనన్న దుష్ప్రచారం మొదలయిన సంగతిని కూడా ఈ వ్యాసం వెల్లడించింది. 'వసంత కవి కోయిలలతో ప్రతిధ్వనించే సుకవితోద్యానవనం' పేరుతో ఆచార్య శ్రీవత్స రాసిన సాహిత్య వ్యాసం లోతైన అంశాలను వెల్లడించింది. వేటూరి ప్రభాకరశాస్త్రి, విశ్వనాథ, గుంటూరు శేషేంద్రశర్మ వంటి ఉద్దండుల వసంత వర్ణనలను ఇందులో పరిచయం చేశారు. మార్చి 19, 2001 నాటి ప్రత్యేక సంచికలో డాక్టర్‌జీ జీవితంలోని మరొక విస్మృత కోణాన్ని ఆవిష్కరించింది. ఆయనకు ముస్లింలతో ఉన్న సాన్నిహిత్యం ఎలాంటిదో, 'డాక్టర్‌జీ ముస్లింలతో స్నేహ సంబంధాలు' అన్న వ్యాసంలో పొందుపరిచారు.

ధార్మికదృష్టి, సమరసత, దేశీయత, స్వదేశీ భావన, నాగరికత ఇస్తున్న సందేశం పట్ల అనురక్తి-తార్కికదృష్టి, దేశభక్తి, పుట్టిన నేల మీద మమకారం వంటి అంశాలను ప్రతి పౌరుడిలో ఏకకాలంలో నిర్మించే ప్రయత్నం ఆర్ఎస్ఎస్‌లో జరుగుతుంది. ఇలాంటి బహుముఖీన వ్యక్తి నిర్మాణం చేసే దృష్టికి బీజం వేసినవారు పరమ పూజనీయ డాక్టర్ కేశవరావ్ బలీరామ్ హెడ్గేవార్. ఇవన్నీ దేశం కోసం రోజూ ఒక గంట సేపు ఆలోచిద్దాం అన్న సూత్రంతో సాధ్యం చేయవచ్చునని కూడా ఆయన కనుగొన్నారు. అన్నింటికీ మించి వ్యక్తిపూజ లేని వ్యవస్థ నిర్మాణం కావాలన్న ఆయన ఆశయం అజరామరమైనది. ఎప్పటికీ మార్గదర్శక మైనది. అవే వందేళ్ల సందర్భానికి అతి చేరువగా వచ్చిన ఆర్ఎస్ఎస్‌కు మూలసూత్రాలుగా, శిరోధార్యాలుగా ఉన్నాయి. ఇంత బలీయమైన సంస్థకు అవే బలం. డాక్టర్‌జీ మాటలతో కాదు, ఆచరణతో ఇవన్నీ రుజువు చేశారు. అందుకే భారతదేశంలో అనేక మంది మహనీయులు ఉన్నప్పటికీ డాక్టర్‌జీ స్థానం ప్రత్యేకం. ఆయన 135వ జయంతి సందర్భంగా జాగృతి ఆ మహాపురుషుడికి సవినయంగా అంజలి ఘటిస్తున్నది.

**- జాగృతి డెస్క్**



## హైందవ శాస్త్రీయ విజ్ఞానం

# తిథి, వార, నక్షత్రాదులెలా ఏర్పడతాయి?

## పాశ్చాత్యులకు భారతీయులు పెట్టిన విజ్ఞాన భిక్ష!

"భగవంతుడు ఈ భూమిని ఎందుకు సృష్టించాడు?" అనే ప్రశ్నకు "నభో వైభవము చూచి ఆనందించుటకు" అని గృత్సమదుడనే వేదరుషి జవాబు చెప్పేడు.

మానవ ప్రయత్నం అవసరం లేకుండా – భూమికి వెలుగు ఇవ్వడానికి రెండు వెలుగులను సృష్టికర్త అనుగ్రహించాడు. అందులో ఒకటి పెద్దది చాలా పెద్దది. పగలు మాత్రమే కనబడుతుంది. దానినే సూర్యుడనీ, పొద్దనీ చెప్పుకుంటూ ఉంటాం. అది భూగోళం కంటె 18 లక్షల రెట్లు గొప్ప పరిమాణం కలది. రెండవది చంద్రుడు. చంద్రగోళం చాలా చిన్నది. రాత్రి మాత్రమే ప్రకాశిస్తూ ఉంటుంది. 49 చంద్రగోళాలు చేరితే 1 భూమి అవుతుంది.

చంద్రుడు తిరుగుటెద్దులాగ భూమి చుట్టూ ప్రదక్షిణం చేస్తూ ఉంటాడు. ఒక మాటు తిరిగి వచ్చేసరికి 29 రోజులు–12 గంటల చిల్లర కాలమవుతుంది. తెనుగుభాషలో నెల అంటే చంద్రుడనే అర్థం. తెనుగునాటి పాటక జనం చంద్రోదయమైనపుడు, వేలుపెట్టి చంద్రుని చూపి "అదుగో! నెల పొడిచింది" అంటారు. చంద్రుడు భూమిని చుట్టి వచ్చే కాలానికి కూడా నెల అని పేరున్నది.

స్థూలదృష్టి భ్రమచేత ''సూర్యుడు ఉదయిస్తున్నాడు. అస్తమిస్తున్నాడు. మధ్యాహ్నం అయింది" అని లోకులు అనుకుంటూ ఉంటారే కాని, నిజం తెలుసుకుంటే సూర్యుడికి ఉదయమూ అస్తమానమూ ఇవేమీలేవు. లేవని వేదం చెబుతున్నది. "సవా ఏషనకదాదన –నస్తమేతి–నోదేతి" అనే ప్రమాణంపై సత్యాన్ని వెల్లడిస్తున్నది. భూమి సూర్యుని చుట్టు గానుగెద్దులాగ తిరిగి వస్తున్నది. ఒకసారి తిరిగి వచ్చే సరికి 365 రోజులపైన సుమారు 6 గంటలవుతున్నది. పన్నెండు చాంద్రమాసాలు పూర్తి కావడానికి 854 రోజులపైన ఎనిమిది గంటల చిల్లర అవుతున్నది. చాంద్రమాన,సౌరమాన సంవత్సరాలకు మధ్య తేడా 10 రోజుల దాకా ఉన్నది. ఇది సరిచేసుకోవడానికే మూడేళ్లలోపున ఒక అధికమాసం కావలసివస్తున్నది. 5 ఏళ్లలో 2 అధిక మాసాలు ప్రాపిస్తాయి. భూమి సూర్యుని చుట్టు ప్రదక్షిణం చేసి రావడానికి పట్టేకాలం ఒక సంవత్సరం. చిల్లర్లు తరువాత సరి పుచ్చుకొని సంస్కరించుకోవచ్చును. కాని లోకవ్యవహారంలో 30 రోజులు నెల, 12 నెలలు లేక 365 రోజులు ఒక సంవత్సరం అని వేదరుషి దీర్ఘతముడు నిర్ణయించాడు. రెండువేల సంవత్సరాల క్రిందట జూలియస్ సీజరు సంస్కరించే వరకు, ప్రపంచం అంతటా ఈ ఏర్పాటు అమలు జరిగింది. దీని గురించి ప్రస్తావించుకుందాం.


**వారాలు**


ఏడు రోజులు ఒకవారము. ఏడు సంఖ్య ఎందుకు వచ్చింది?

విశ్వపతికి ఏడుగురు కుమారులు– వీళ్లే గ్రహాలు. భూమికి మిక్కిలి సమీపంలో ఉన్నారని చెప్పుకోవలసిన ఖగోళసంచారులు వీరే. కాగా, ఇరుగు పొరుగు అని అనుకోవలసిన వీరే, భూమికి సగటున రెండు లక్షల నలభైవేల మైళ్ల దూరంలో ఉంటారు. భూమి చుట్టు ప్రదక్షిణం చేసే చంద్రుడు ఇందులో మొదటివాడు. తరువాత సూర్యుడికి అతి సమీపస్థుడూ, సూర్యుని చుట్టూ ప్రదక్షిణం చేసేవాడూ బుధుడు. తరువాత శుక్రుడు. ఆ తరువాత భూమి. భూమికి అవతల అంగారకుడు అనే కుజుడు. కుజునికి ఆవల బృహస్పతి అనే గురుడు. గురుడుకి అవతల శని.

భూమి సూర్యుల మధ్య లెక్కలలో ఎవరు స్థిరంగా ఉన్నారనుకున్నా రెండోవారు పరిభ్రమిస్తున్నారని భావిస్తే ఆ రెండింటికి సంబంధించినంత మట్టుకు జ్యోతిర్గణికపు లెక్కలలో తేడా రాదు. కాబట్టి స్థూల దృష్యా – సులభ గ్రహణార్థం భూస్థానంలో సూర్యుని నిలిపి వారాలు ఎలాగ ఏర్పడ్డాయో కారణం, సూత్రం తెలుసుకొని, నిర్వచించుకుందాం. బైబిలులోగాని, కొరాన్‌లోగాని, ప్రపంచంలో మరే ఇతర దేశగ్రంథాలలోగాని, మత, జాతి, సారస్వతాలలోగాని ఎక్కడా ఈ వారాల మూల ప్రశంస కనబడదు. చిత్రం ఏమిటంటే అన్ని దేశాల ప్రజలూ అన్ని మతాల వారూ అందరూ కూడా ఒకటే వరుస క్రమం నిరంతరంగా అవిచ్ఛిన్నంగా నేటికీ అవలంబిస్తున్నారు. తూర్పు దేశాలూ– పడమటిదేశాలూ–ఉత్తర, దక్షిణ ధ్రువప్రాంతాలూ అని విచక్షణ చేయకుండా ప్రపంచమంతటా ఒకే ఒక సూత్రం నిరభ్యంతరంగా అమలు జరుగుతున్నది. ఈ సూత్రకారుడు దీర్ఘతముడనే నామాంతరంగల మహర్షి మామతేయుడు – ఋగ్వేదం ప్రథమ మండలంలోని 164 సూక్తపు తొలిమంత్రమిదే.

ఈ గ్రహాలను – సూర్యుని నుండి గల దూరమును బట్టి చక్రాకారంలో ఈ వరుసన నిలబెట్టి చూడాలి.




పూజ్య డాక్టర్‌జీ
1889-1940

వారానికి 1 రోజు చొప్పున 7 రోజులు, 7 గ్రహాల మధ్యను పంచ వచ్చును. అయితే ఏ గ్రహం తరువాత ఏ గ్రహ దినము రావాలి అనేది– చిక్కు ప్రశ్న. రోజుకు 60 ఘడియలు. సూర్యోదయం నుండి దినం ప్రారంభం. ప్రారంభ ఘడియ ఏదో ఒక గ్రహానికి ఇచ్చి చూద్దాం. ఉదాహరణ – బుధుడు : మొదటి ఘడియ బుధునిది అయితే దివసములో 1–8–15–22–29 36–48–50–57 ఘడియలు బుధుని ఘడియలవుతాయి. 58 శుక్రునిది; 59 సూర్యునిది; 60వ ఘడియ కుజునిది. 61 అనగా మరునాడు మొదటి ఘడియ బృహస్పతిది అవుతంది; అనగా గురువారం.

బృహస్పతి బుధునికి – వెనుక నుండి లెక్కిస్తే 3వ వాడు. (ముందు నుండి నాల్గవవాడు.) ఒక గ్రహం పేరిట వారం తరువాత – దినం– ఆ గ్రహం నుండి వెనుక నుండి లెక్కపెట్టిన పక్షమున – పై వరుసలో మూడవ గ్రహం పేరుతె ఉండాలి. ముందు నుండి నాలుగైనా – వెనుక నుండి మూడైనా ఒకటే. ఆ మంత్రమిది: 1.164–1

***"అస్య వామస్య పవిత్రస్య హోరు***
***స్తస్య భ్రాతా మధ్యమో అప్యశ్న"***
***తృతీయో భ్రాతా ఘృత పృష్ఠో***
***అప్యాత్రా పశ్యం విశ్పతిం సప్తపుత్రం"***

వేదకాలం నాటికి మన పూర్వులకు తెలిసిన గ్రహాలు ఏడు – ఈ యేడింటి పేర్లతోనే వారంలోని ఏడు దినాలకు పేర్లు రూఢం అయినవి. పై విధంగా దివసమూ– వారము కూడా – గ్రహ సోదరుల మధ్య సరిసమంగా పంపకం చేసినాడు– మహర్షి మామతేయుడు – ఇంచుమించుగా రెండు వారాలు ఒక పక్షం. చంద్రుడు భూమి చుట్టు 2 దినముల 8 గంటలలో తిరిగి రాగలిగినా – భూమి చంద్రునకు కలిసి కొంతదూరము ప్రయాణం సాగించుట కారణంగా – 29 1/2 రోజుల చిల్లరకుగాని ఒక భగణము పూర్తి చేయలేదు. సరే కదా పైన రాసిన గ్రహాలేవీ కూడా–తమ ఇష్టం వచ్చినట్టు సంచరించ లేవు. ఖగోళంలో వాటి కోసం – ప్రత్యేకంగా ఒక రస్తా– ఒకానొక పంథా స్థిరంగా ఉన్నది. ఆ పంథాకు అటూ– ఇటూ– రైల్ స్టేషన్ల వంటివి 27 చుక్కలు – చుక్కల గుంపులు – ఉన్నవి. అవి అశ్విని–భరణి– కృత్తిక– రోహిణి... పూర్వాభాద్ర– ఉత్తరభాద్ర – రేవతి... అనే యోగతారలు. చంద్రుడు ఒక్కొక్క రోజు రాత్రి ఒక్కొక్క చుక్క పక్కని కనబడతాడు. చంద్రునితో కలిసి ఉండే యోగతారను పట్టి దిన నక్షత్రం ఏర్పడుతుంది. ఇవాళ– "మృగశిర నక్షత్రం" అంటే ఈ రాత్రి చంద్రుడు మృగశిరతో మింట కానవస్తాడు అని అర్థం. నెల– పున్నమనాడు చంద్రుడు ఏ నక్షత్రంతో కూడి ఉంటే – ఆ నక్షత్రాన్ని పట్టి ఆ నెలకు పేరు వస్తున్నది – చూడండి. చిత్ర +పున్నమ– చైత్రం; విశాఖ+పున్నమ – వైశాఖం; జ్యేష్ఠ + పున్నమి

జ్యోతిర్విద్యావిశారద
## గాబ్బూరి వేంకటానందరాఘవరావు

– జ్యేష్ఠం; ఆషాఢ+పున్నమ – ఆషాఢం; శ్రవణం + పున్నమ – శ్రావణం; భాద్రపద+పున్నమ – భాద్రపదం; అశ్విని+పున్నమ– ఆశ్వయుజము; కృత్తిక + పున్నమ – కార్తీకం, మృగశిర + పున్నమ – మార్గశిరం; మఘ+పున్నమ– మాఘము; ఫల్గునీ + పున్నమ – ఫాల్గునం.

**చక్రం - చక్ర లక్షణాలు - తిథులు**

The Circle. The Geometrical Properties of the Circle.

భారతీయులు వట్టి పశుప్రాయులనిన్నీ Pythagoras అనే గ్రీకు జనుడు చెప్పబట్టి – చతురస్ర (Square) దీర్ఘచతురస్ర (rectangle) కర్ణ (hypotenuse) మొదలగువాటి రేఖా గణిత లక్షణాలన్నీ – పైతోగోరస్ చెప్పబట్టే – భారతీయులు



నేర్చుకున్నారనీ, చక్ర లక్షణాలన్నీ Euolid చెప్పబట్టే మన పూర్వులు తెలుసుకున్నారనే – మొదలైన పచ్చి అబద్ధాలు ఎన్నో దేశంలో వ్యాపించి ఉన్నవి. ఈ అబద్ధాలు నిజం అనుకొని "గిరీశం" వంటి "పాశ్చాత్య మానసపుత్రులు" "మనవాళ్లు వట్టి వెధవాయ్‌లోయ్" అని పడమటి అబద్ధ ప్రచారకుల వెనక, డోళ్లు– తప్పెటలు వాయిస్తున్నారు.

**ఇంతకంటే దౌర్భాగ్యం**
**ఏమున్నదని మా సవాలు**

దీర్ఘతమ మహర్షి చేసిన సిద్ధాంతాలే నేటికీ వ్యాప్తిలో ఉన్నాయి. సంవత్సానికి 360 దినములు; జ్యోతిర్గణిత రేఖాగణితములలో చక్రమంటే 360 డిగ్రీలు. రోజుకు 1 డిగ్రీ– 360 రోజులకు 360 డిగ్రీలు; ఇదే రేఖాగణిత చక్రం కూడ. చూడండి; ఈ క్రింద ఇచ్చిన మంత్ర విశిష్టత–

ఋ. I.164–48.

*ద్వాదశ ప్రథయ*
*చక్రమేకం త్రీణి నాభ్యానిక ఉతచ్చికేత*
*తస్మిన్సాకం త్రిశతాన సంకవోర్పితా॥*

షష్ఠిర్నచలా చలాసః– సంవత్సరాత్మికమైన చక్రం ఒకటే. దానికి రేకులు పన్నెండు (12 మాసములు, ;నాభులు (Focl) మూడు; ఆకులు 360.

ఇదే సూక్తం 11 మంత్రంలో రాత్రులు పగళ్లు, వేరువేరుగా లెక్కబెట్టి చూస్తే 720 అవుతుందని చెప్పారు. అనగా రాత్రి–పగలు జంటలు– *'సప్తశతాని వింశతిశ్చతస్థుః'*

*'దళీకృతం చక్రం ఉళం తిచాపం'* ఒక చక్రమును మధ్యకు సరిగా కోసిన పక్షమందు రెండు చాపములు వస్తవి (Bisect a circle; you get two semi circles - each 180 degress)

*'కోదండ ఖండం ఖలు తుర్యగోళం'* (Bisect a semi circle; you get two Quadrant with 90 degress Right angle) అనే సరికోణంలో 90 డిగ్రీలే ఉండడానికి కారణం ఇదే. దీర్ఘతముడు నాడు వేసిన ఈ పునాది మీదనే నేటి ప్రపంచ విజ్ఞాన సౌధం నిర్మితమైంది.

వేసవిలో పగలు హెచ్చు. శీతకాలములో రాత్రి అతి దీర్ఘము; వసంత రుతువులో ఒకనాడు రాత్రి – పగలు సరిసమానంగా ఉంటవి. దానికే 'వసంత విషునత్' (Spring equinox) అంటారు. తరువాత ఆరునెలలకు శరదృతువులో మరొక విషువత్తు వస్తుంది (Autumnal equinox).

సంవత్సరం వసంత విషువత్ పుణ్యకాలంతో ఆరంభం కావాలని వేదఋషుల నిర్ణయం. సంవత్సరానికి యజ్ఞమనీ, ప్రజాపతి అనీ కూడా పేర్లు ఉన్నవి. యజ్ఞం కూడా సంవత్సరంతో వసంత విషువత్తుతో ప్రారంభం అవుతుంది; యజ్ఞ మధ్యమంలో శరత్కాల విషువత్ సంభవిస్తుంది. తిరిగి – తిరిగి వసంత విషువత్ రాగానే పాత యజ్ఞం పూర్తి అవుతుంది; కొత్త యజ్ఞం ప్రారంభం అవుతుంది.

రోమనుల సంవత్సరం కూడా భారతీయుల వత్సరం లాగే వసంత విషు వత్తుతో మార్చి నెలలో ప్రారంభం అయ్యేది – రోమనుల నెలలు కొన్నింటికి వారి దేవతల పేర్లు –చక్రవర్తుల పేర్లు పెట్టుకున్నా, వసంత విషువత్– అంటే – మార్చి నెల నుంచి లెక్కపెట్టుకుంటే – 7వ నెల సప్తమం – September 8వ నెల అష్టమం – October 9– నవమం November, –10 దశమం – డిసెంబరు అనే పేర్లతోనే, నేటికీ వ్యాప్తిలో ఉంటూ, అవి భరతఖండముననందే జన్మించినట్టు ప్రకటిస్తున్నాయి.

మనిషి కళ్లు చీకటిలో వెలుగుకోసం తపించినట్లు – భారతీయుల యజ్ఞ కర్మ సూర్యుని కోసమే



వెతుక్కుంటూ స్థూల దృష్ట్యా - సూర్యగమనాన్ని అనుసరిస్తున్నది. చూడండి, ఋ. VI. 11-5 "అౖశాయి యజ్ఞే సూర్యేనచక్షుః" సూర్యుని చుట్టు తిరిగి వచ్చే గ్రహాలు ఏడు- యజ్ఞంలో హోతలు ఏడుగురు. ఒక్కొక్క హోత ఒక్కొక్క గ్రహగతి పరీక్షిస్తూ, ఆ గ్రహగతిని పట్టి యజ్ఞం నడిపిస్తాడు. ఆరు ఋతువులకు ఆరుగురు ఋత్విజులుంటారు. వారు - ఋతు +యజ్ - ఋతు గమనమునుసరించి యజ్ఞం చేస్తారు గనుక ఋత్విజులనిపించుకుంటారు. ఈ విధంగా యజ్ఞమున్నూ, యజ్ఞాంతర్గతమైన ప్రతి సూక్ష్మ కర్మ గూడా, జ్యోతిర్లోక సంబంధం గలవి (Scientific Processes) గాని పిచ్చి పిచ్చి పనులు కావని మన యువకులు విద్యార్థులు గ్రహించడం చాలా ముఖ్యం.

ఇక తిథి అంటే ఏమిటో చూద్దాం. మనవారు జ్యోతిశ్చక్రమనీ, దాక్షయణీ చక్రమనీ చెప్పే- ఆశ్వీన్యాది నక్షత్రయుక్తమైన చక్రంలో - చంద్రుడు 12 డిగ్రీల మేర చరించిన కాలానికి తిథియని పేరు. స్థూల దృష్ట్యా సూర్యుని కంటే చంద్రుడు పన్నెండు డిగ్రీలు ముందుకు పోగల కాలం తిథి అంటారు. ఈ గ్రహగతులు ఏకరీతి నుండవు. ఎప్పుడూ మారుతూ ఉంటవి. ఒక తిథి అత్యధిక ప్రయాణం 26 గం-6 మినిట్లు - 24 సెకండ్లు; అత్యల్ప ప్రయాణం- 21 గం-84 మి. 25 సెకండ్లు. అలాగే నక్షత్ర కాలపరిమితి గూడా మారుతూనే ఉంటుంది. అత్యధిక - నక్షత్ర ప్రమాణ కాలం - 26గం-32 మి-24 సె; అత్యల్పం, 22 గం-22,-24.

**వర్జ్యం**

ఇక వర్జ్యం అంటే- చంద్రుడు ఆనాటి నక్షత్రంలో actual apparent contact లో ఉండే కాలం, విడువ

> **సంస్కృతంలో మాసం అంటే నెల, కొలమానం తెలుసుకోవడానికి చంద్రుడు మిక్కిలి ఉపయోగపడే సాధనం. నెలమాన నిర్ణయానికి సాధన భూతుడు గనుక- సంస్కృత మాన శబ్దం నుండి పడమటి వారి Moon శబ్దం పుట్టింది. చంద్రుడు భూమిని చుట్టి వచ్చే కాలం Moonth, ఈ పదంలో నుంచి క్రమంగా ఒక 'o' 'ఒ' అనే అక్షరాన్ని జారవిడిచి నెలను నేటి పడమటి వారు Month అంటున్నారు.**

తగినది. శుభకార్యం ఏదీ చేయకూడదు. విసర్జించవలెను అనే అర్థంలో వర్జ్యం అంటారు. ఓఢ్రులకు, అరవలకు వర్జ్యాలు లేవు. అరవవారికి రాహుకాలం వర్జ్యం- విశ్వాస మనోబలాలు ముఖ్యం.

**యోగము**

స్థూలదృష్ట్యా సూర్యచంద్రులిద్దరూ కలిసి - జ్యోతిశ్చక్రములో 13 డిగ్రీల 20 మినిట్లు - మేర అతిక్రమించడానికి అయ్యే కాలాన్ని యోగం అంటారు. అది కూడా ఏకరూపకంగా ఉండదు. అత్యధిక యోగకాలం 24 గం- 36 మి-24 సె; అత్యల్ప యోగకాలం గ 20-52-8 సె॥

**కరణము**

ఇది తిథి కాలంలో సగం; సూర్యచంద్ర గోళాల ధ్రువాల మీదుగా పోవు longitudes ధ్రువరేఖల మధ్య దూరం ఆరు డిగ్రీల మేరకు వృద్ధి కావడానికి పట్టే కాలాన్ని కరణము అంటారు. పడమటి దేశాల వారికి స్వతంత్ర జ్యోతిశ్శాస్త్రం ప్రాచీనంలో లేదు.

సంస్కృతంలో మాసం అంటే నెల, కొలమానం తెలుసుకోవడానికి చంద్రుడు మిక్కిలి ఉపయోగపడే సాధనం. నెలమాన నిర్ణయానికి సాధన భూతుడు గనుక- సంస్కృత మాన శబ్దం నుండి పడమటి వారి Moon శబ్దం పుట్టింది. చంద్రుడు భూమిని చుట్టి వచ్చే కాలం Moonth, ఈ పదంలో నుంచి క్రమంగా ఒక 'o' 'ఒ' అనే అక్షరాన్ని జారవిడిచి నెలను నేటి పడమటి వారు Month అంటున్నారు. ఋ. X 85-5లో "మాసాం మాస ఆకృతిః" అంటే, మాసములకు ఆకృతి - రూపం - ఇచ్చేవాడు చంద్రుడే అని అర్థం.

**పన్నెండు రాశులు**

జ్యోతిశ్చక్రమునందున్న 27 నక్షత్రములు - పన్నెండు రాశుల కింద విభజించి, అవి సూచించే రూపమూ, ఆకారమూ వీటి ననుసరించి - మేషం- వృషభం- మిథునం- కర్కాటకం- సింహం - కన్య- తుల- వృశ్చికం- ధనస్సు - అజం- కుంభం - మీనం అని వేదఋషులే పేర్లు పెట్టారు. చూ. ఋ X-124-7 *"కవిం కవిత్వాది విరూప మాసా"* నక్షత్రాల మార్పునుబట్టి- కవి - తన మనసుకు కట్టిన రూపాలననుసరించి వాటికి నామకరణం చేశాడు.

కీ.శే. రావ్‌బహద్దూరు కందుకూరి వీరేశలింగం పంతులుగారివంటి మహాపండితుడు- 60 ఏళ్ల కిందట తాము ప్రకటించిన 'జ్యోతిశాస్త్ర' సంగ్రహంలో మేషం = మేక అని ప్రకటించారు. తెనుగుదేశపు దౌర్భాగ్యం ఏమనుకోవాలి? మేషం అంటే - గొఱ్ఱెపొట్టేలుగాని మేక కాదు. 10వ రాశి ఆజం, ఆజం అంటే మేక, ఇంగ్లీషువారు Capricorn, the First Goat అంటారు. గొఱ్ఱె, పొట్టేలుకు - మేకకు గల భేదం తెలుగునాట ఏ పిల్లవాడికైనా తెలుస్తుంది. వీరేశలింగంగారికి తెలియలేదా? వేదం పుస్తకం దూరన్నుంచైనా చూచి ఎఱుగని వీరేశలింగంగారు వేదాన్ని ఛెడామడా తిట్టిపోశారు. వారు రచించిన రాజశేఖర చరిత్రలో - శుభముహూర్తం చూచుకొని బయలుదేరిన రాజశేఖరుడుగారి - కుటుంబమును దారిలో దొంగలు దోచుకున్నారని హేళనగా రాశారు. వారిని విమర్శిస్తూ - బ్రహ్మశ్రీ కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రిగారు - "కథలో తెలుపబడ్డ ప్రయాణ ముహూర్తం చోరపంచక దోష దూషితం కావడంచేత దొంగలు దోచుకున్నారు. తప్పేమి ఉన్నది? అని పృచ్ఛ చేశారు. వెక్కిరించబోయి వీరేశలింగంగారు వెల్లకిలపడ్డారని" ఆక్షేపించి రాశారు.

**- జాగృతి, 1-4-1957**

## శ్రీకేశవాష్టకం

**ఐశం హి కార్యమిద మిత్యపగత్య సమ్యక్**
**సంఘక్రతౌ ఘృతమి వార్పయ దాయరాజ్యం**
**యోజీర్ణ దేహ మజహాన్నవతాం సమేతం**
**తం కేశవం ముహూరహం మనసా స్మరామి!**




**పూజ్య డాక్టర్‌జీ**
**1889-1940**

(సంఘ కార్యము ఈశ్వరీయ కార్యమని డాక్టర్‌జీ చక్కగా గ్రహించి సంఘ యజ్ఞంలో తన ఆయుష్షును ఆజ్యంలా ధారపోశారు. ఆ యజ్ఞంలో వారి శరీరము జీర్ణమైపోగా కొత్త శరీరం దాల్చడానికి దానిని త్యజించారు. అట్టి ప.పూ. డాక్టర్‌జీని మనసులో నిరంతరం స్మరిస్తాను. అష్టకంలో ఎనిమిదో శ్లోకం. జాగృతి, ఏప్రిల్ 7, 1978)


పూజ్య డాక్టర్‌జీ
1889-1940

# నా కల

సింధు



అమ్మా భారతీ వందనం!
నాకో కల ఉంది, చిన్న నాటిది
ఈ ఉగాది నాడు నీతో చెప్పాలని ఉంది!
వాల్మీకినై వేదవ్యాసుడినై నీ నిజ చరిత్రని రాయాలనీ
నీపై రుద్దిన అబద్ధాలని అరేబియాలోకి విసిరేయాలనీ!
రాణి ఝాన్సీ- ఛత్రపతి- రాణా ప్రతాప్ వంటి మా యోధులని
దొడ్డిదారులలోనైనా ఎదురొడ్డే ధైర్యం ఏ దురాక్రమదారుడికీ రాలేదని!
మ్లేచ్ఛుల వక్రభాష్యాలనీ, విపరీతార్థాలనీ బద్దలు కొట్టి
విజ్ఞానఖనులు ఆర్యభట్ట, పాణిని, శుశ్రుతుడు, బ్రహ్మదత్తుడు
భరతమాత బిడ్డలేనని ఎలుగెత్తి చాటాలని నా కల!
నలంద, తక్షశిల, విక్రమశిల శిథిలాలకు
నమస్కరించి, పూర్వవైభవం తీసుకువస్తామని ఒట్టేయాలని నా కల.
కశ్మీర్ మార్తాండాలయం దగ్గర నిల్చుని
ఇకపై ఏ మందిరమూ శిథిలం కాదని గంట కొట్టినట్టు చెప్పాలని కల.
సింధూతీరం మరల వేదఘోషతో మార్మోగేలా చెయ్యాలని నా కల.
హంపీ విరూపాక్ష గుడి ఎదుట శ్రీకృష్ణదేవరాయలని స్మరించి
ఇక ఏ నగరానికి ఈ దుర్గతి పట్టదని జాతి ముక్తకంఠంతో
ప్రతిజ్ఞ చెయ్యాలని కల.
కాశీ, అయోధ్య, మధురలే చాలని చెబుతామనుకోకండి,
ఆ నలభయ్ వేల గుడులనీ మడిమాన్యాలు సహా తీసుకోడానికి
కోదండం ఎత్తుతున్నామని ప్రకటించాలని నా కల.
ఇది వేదభూమి కాని వక్ఫ్‌భూమి కాదని హిమశిఖరంపై నుంచి
శంఖారావం చెయ్యాలని నా కల.
జార్జి సారోస్, న్యూయార్క్ టైమ్స్, బీబీసీ బాజాలకీ,
ఇంటి దేశద్రోహులకి మేం బెదరమని చెప్పాలని నా కల.
హిందువు మేలుకొని కోల్పోయినది తిరిగి తీసుకోవాలని కల.
జగత్తులో చిట్టచివరి ప్రాణి ఉన్నంత వరకు
మన భరతభూమిని సనాతన ధర్మభూమిగా
నిలబెడతామని హిందువులంతా ప్రతిజ్ఞ చేయాలని నా కల.



కొత్త ధారావాహిక నవల



# జన్మ 1

## 'అమ్మ' అన్న పదం నుంచి 'అద్దెకో అమ్మ', 'అమ్మకానికో అమ్మ' వంటి సరికొత్త మాటలు అక్కడ పుట్టలేదు.

అమ్మ స్థానం ఎంత గొప్పదో చెప్పేందుకు మాత్రం  పెరిగిన విజ్ఞానశాస్త్రం స్థాయిలోనే అది పరిణతి చెందింది. అదో అజ్ఞాతపురి. నాగరికతలకు, నగరాలకు సుదూరంగా ఉన్న చిన్న తాండా. దాని పేరే 'రేకాని తాండా.'


ఆ తాండాలో ఓ చిన్న ఇంటి ముందు నులకమంచం మీద పడుకున్నది- గీరా. ఇరవైయైదేండ్లు నిండిన అమ్మాయి. విఫలమయిన వివాహపు కలతలతో, మాతృత్వం గురించి ఆలోచిస్తున్నది. వయసు చిన్నదే! కానీ, గ్రామగ్రామానికి, మారుమూల తెగల్లోకి కూడా చొచ్చుకుపోయిన టీవీల సినిమాలు, సెల్‌ఫోన్ల పుణ్యమా అని లోకాన్ని తెలుసుకున్న వయసది.

పైన, వెన్నెలకురుస్తూ, తోడుగా వస్తున్న మంచుతెరల మధ్య దోగాడే చందమామ. మలినాలు అంటని పసిపాపలా  వాటికతీతంగా తెలిమబ్బుల్ని తప్పించుకుంటూ, ఆకాశంలో తేలిపోతున్న చందబింబం.

చూడముచ్చటగా ఉంది.


శ్రీశైల క్షేత్రానికి వంద కిలోమీటర్ల దూరంలో నెలవంకేశ్వరం అనే గ్రామాన్ని ఆనుకుని పెరిగిన అడవుల్లో ఉంది 'రేకాని తాండా'. పేరుకే అడవి కానీ, దళారులు, కాంట్రాక్టర్ల పుణ్యమా అని కొట్టేసిన చెట్లతో పలచబడిపోయింది.  అటవీ సంపదలు హరించి పోయి, అక్కడిప్పుడు కరవు తాండవిస్తున్నది. ఎక్కువగా చెంచులు, లంబాడీలు నివసించే ప్రాంతమది.

గీరా ఆకాశాన్ని చూస్తూ ఒత్తిగిల్లింది. గీరా తండ్రి భీమ్లా నాయక్. తల్లి తక్యా. వారికి ఏడుగురు కొడుకులు! గీరా ఒక్కతే ఆడపిల్ల. ఆ తాండాలోనే ఎక్కువగా మగపిల్లలున్నారు. గీరా అమ్మమ్మది ముందుతరం నుంచి కూడ



సంబరాజు లీల (లట్టుపల్లి)






పూజ్య డాక్టర్‌జీ
1889-1940

'మాతృస్వామ్య వ్యవస్థే!' గిరా అమ్మమ్మ చుక్య. ఆ సమాజానికి మహారాణి లాంటిదే. ఆమె మాటంటే నాదు తాండా మొత్తానికి శిలాశాసనం. ఆమె ముందు తరాల్లో కూడా స్త్రీయే నాయకురాలిగా, అధినాయకురాలిగా ఆ సమాజాలు కొనసాగాయి. ఆ పరంపర ఇంకా కొనసాగుతూనే ఉంది. ఎక్కడి నుంచో వచ్చిన నాగరికత నీలినీడలు తాండాల జనాలని పట్టణాలకు తరలించాయి. ఆ పట్టణాలు పల్లెల్ని ముంచుతున్నాయి. అక్కడితో ఆగకుండా నాగరిక సమాజాలకు దూరంగా ఉన్న మారుమూల గిరిజన సమాజాల్లోకి పాకి, వారి జీవన విధానాన్ని ఛిద్రం చేస్తూ వచ్చాయి.

ఇప్పుడక్కడ కూడా కలర్ టీవీలు, మోటారు బైకులు, ఆటోలు, కాస్త ధనవంతులయిన వారికి కార్లు కూడ వచ్చాయి. వాటితోపాటు నేడు అంతటా కనిపించే అవినీతి వ్యవహారాలు, అక్రమాలు కూడా అక్కడికి చేరుకున్నాయి.



ఆడపిల్లల్ని 'కొండదేవర'గా 'అమ్మ'గా పూజించేవారు. ఇప్పుడు మాత్రం అప్పుడప్పుడూ, అక్కడక్కడా మైనర్ బాలికల మీద అత్యాచారాలు చేయటం మొదలయింది. అయితే, ఆ తెగల్లో స్త్రీలపై బలప్రయోగం చేయటం ఆచారం, అతి సహజమన్నట్లు చలామణి అయిపోతూ, అవేమీ వెలుగు చూడలేకపోయాయి.

చాలామంది పట్టణాలకు 'వలస'వచ్చి, అక్కడి జీవితాలకు అలవాటుపడ్డారు. అంతటితో ఆగలేదు. కేవలం 'ఓలి'తో జరిగిపోయే పెళ్లిళ్లకు, వరకట్నాల పేరిట లక్షలు వసూళ్లు చేయడం వంటివి కూడా జరుగుతున్నాయి.

నాగరీక సమాజాన్ని చూడడం వల్ల ఆడపిల్లల చదువులు, ప్రేమ వివాహాలు కూడా వచ్చాయి. చిట్టచివరికి, అతిదారుణమైన ఆడశిశువుల్ని గర్భాల్లోనే చిదిమి వేయటం వచ్చేసింది. అయితే, అది దురాచారమని, రాక్షస కృత్యమని, మానవీయ విలువలకు మాయనిమచ్చలని తెలియకుండానే అవన్నీ గిరిజన సమాజాల్లోకి చొరబడ్డాయి.

అందుకు ఫలితమే అక్కడా ఆడపిల్లలకు కరవేర్పడింది. మగపిల్ల లెక్కువయ్యి ఒకే స్త్రీ పై అత్యాచారాలు చేసేందుకు ఇద్దరు ముగ్గురు యువకులు బయలు దేరుతున్నారు. అయితే, వారివి వ్యవసాయిక కుటుంబాలు. లేదా అటవీ సంపదను సేకరించుకునే కుటుంబాలు. దాంతో అలాంటి తేడాలు అంతగా పట్టవు. అసలు వాటి గురించి వాళ్లు ఆలోచించరు.

ఆ కారణమే ఆ కుటుంబాల్లో గిరాను చదువుకున్న యువతిగా నిలబెట్టింది.

అయితే, గిరాకు ఆరాత్రి నిద్రను దూరంచేసింది అది కాదు.

* * *

అది 'పృథ్వీ ప్రతిసృష్టి' సూపర్ స్పెషాలిటి హాస్పిటల్.

ఎత్తయిన బిల్డింగ్‌పైన మిలమిలా మెరుస్తూ కనిపిస్తున్నాయి అక్షరాలు. దాని పార్కింగ్ నిండా ఖరీదయిన కార్లు.

ఉష, అనిరుద్‌లు దానిముందు కారు దిగారు.

అనిరుద్ కారుని 'వాలెట్ పార్కింగ్' కిచ్చి వచ్చాడు. ముప్పయి సంవత్సరాల ఉష ఖరీదయిన సిల్క్ చీరలో, దానికి మ్యాచయిన నగలతో, తన వయసును దాచుకుంటున్నట్లుగా ఉంది.

అనిరుద్ భార్య భుజం మీద చేయి వేసి నడిపిస్తూ, ఆమెకు ధైర్యాన్నిస్తున్నట్లుగా, హాల్లోకి తీసుకొచ్చి రిసెప్షన్‌లో తన విజిటింగ్ కార్డిచ్చాడు.

రిసెప్షనిస్టు మౌనిక దాన్ని చూసింది.

"ఆరకిల్ కంపెనీ మేనేజర్ ఆఫ్ ఇండియా!' చకచకా కంప్యూటర్‌లో కొట్టి "ఓ ఉషా అనిరుద్. మీ అపాయింట్‌మెంట్ ఇప్పుడే ఉంది. రెండు నిమిషాల్లో పంపిస్తాను" అంది.

ఇద్దరూ అక్కడున్న ఖరీదయిన సోఫాల్లో కూర్చున్నారు నమ్రతగా. యూనిఫాం వేసుకున్న ఓ

## ‘జాగృతి’ నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

అమ్మాయి, మినరల్‌వాటర్, కాఫీ, బిస్కట్స్ అందించింది.

మౌనిక, డాక్టర్ వరదతో మాట్లాడింది. వెంటనే వారివద్దకొచ్చి “రండి!” అంటూ తీసుకువెళ్లి, లిఫ్ట్ వద్ద నిలబెట్టింది. అక్కడ అంతకన్నా ఎక్కువ మర్యాదగా రిసీవ్ చేసుకున్న అతను, వారిని మూడో అంతస్తులో దించితే, అక్కడ తెల్లటి సిల్క్ చీర కట్టుకున్న అమ్మాయి వారిని తీసుకుని, డాక్టర్ వరద ముందుకు నిలబెట్టింది.

‘పృథ్వీ’ ప్రతిసృష్టి’– అదొక సంతాన సాఫల్య కేంద్రం. అక్కడ డాక్టర్ వరద, పని చేస్తుంటుంది అనడం కన్నా, ఆ హాస్పిటల్‌లో ఆమె తన కలలని సాకారం చేసుకుంటున్నదని అనాలి. ఆమె చదువు, వ్యక్తిత్వం, ఆమె శాస్త్రీయ దృక్పథాన్ని, రెండు చేతుల్లో ఎత్తి పట్టుకున్నట్లు, ‘పృథ్వీ ప్రతిసృష్టి’ కేంద్రాన్ని నడిపిస్తుంటుంది.

“చెప్పండి!” వెన్నెలలాగ నవ్వుతూ ప్రశ్నించింది డాక్టర్ వరద.

అనిరుద్ తమ సమస్య వివరాలు చెప్పే ప్రింటవుట్ ఆమె చేతికందించాడు. అతని డెజిగ్నేషన్‌తో అది ప్రారంభమయింది.

అనిరుద్ ఓ గొప్ప కంపెనీ మేనేజర్. ఆ మల్టీనేషన్ కంపెనీలో ఉన్నత స్థాయిలో ఉన్నాడు. నెల తిరిగేసరికి లక్షల రూపాయలు బ్యాంకులో పడతాయి.

చూడముచ్చటయిన జంట ఉషా, అనిరుద్. మంచి ఆరోగ్యవంతమయిన దేహాలు.

ముందు మూడేండ్ల వరకు పిల్లలు వద్దనుకున్నారు. జీవితంలో స్థిరపడాలనీ, సోషల్ స్టేటస్ సాధించాలనీ, ముఖ్యంగా జీవితాన్ని అనుభవించాలనీ.

అవన్నీ తీరాయి. ఇప్పుడు పిల్లలు కావాలని మూడు సంవత్సరాల నుంచి ప్రయత్నిస్తున్నారు. కాని సక్సెస్ కావటంలేదు. ఆసుపత్రుల చుట్టూ ప్రదక్షిణలు మొదలుపెట్టారు. ఇప్పుడు డాక్టర్ వరద అపాయింట్‌మెంట్ కోరారు.

అదీ విషయం.

విషయం చదివి “ఓకే. నేను కొన్ని టెస్టులు రాస్తున్నాను. అవి చేయాలి. ఆ తరువాత మీ సమస్యకు సమాధానం వస్తుంది” చెప్పింది.

“ముందు, మీలో ‘అండం’ సరిగా విడుదలవుతున్నదా? రెండు, మీ భర్త వీర్యంలో ఆరోగ్యవంతమైన శుక్రకణాల శాతం ఎంత? ఈ విషయాలు అవసరం!” చెప్పింది మళ్లీ డాక్టర్ వరద.

“ఆ టెస్టుల రిపోర్టులున్నాయి!” అంటూ చూపించాడు అనిరుద్. వాటి ప్రకారం అనిరుద్ వీర్యంలో డెబ్బయి శాతం శుక్రకణాలున్నాయి. ఆరోగ్యంగా చైతన్యంతో ఉన్నాయి. అయితే, ఉషలోనే లోపం. ఆమె తల్లి కావటానికి అనర్హురాలని చెబుతున్నాయి.



**“దానికి కారణం, విజ్ఞానాన్ని పెంచుకుంటూ, ప్రకృతిని అలక్ష్యం చేయటంతో రేడియేషన్, గాలి, శబ్దకాలుష్యం లాంటి సమస్యలతో మానవ జాతి ఆరోగ్యంలోనే అసమతౌల్యం ఏర్పడింది. ఫలితమే ఈ సమస్యలు ఉషా! బాధపడకండి, ప్రతి సమస్యకి ఒక ముగింపు ఉంటుంది!” ఓదార్చింది డాక్టర్ వరద.**

“ఉషగారూ! కారణం తెలియదు కానీ, ఇన్‌ఫెక్షన్ వల్ల కావచ్చు. మీలో విడుదలయిన అండాల్ని, అండవాహికలు మోసుకుని శుక్రకణంతో కలిసి, ఫలదీకరణకు సిద్ధంగా లేవు. మీ భర్తలో లోపం లేదు. మీలో అండాలు సరిగానే విడుదలవుతున్నాయి కానీ, ఆ అండాల్లో, పిండానికి, పిండం సరిగా ఎదగటానికి పనికి వచ్చే పొర (టిష్యు) నిలబడటం లేదు.

“వీర్యకణంతో కలిసినపుడు అది గట్టిపడి గర్భాశయంలో పెరగాలి. దానికనువుగా గర్భాశయ గోడలు గట్టిపడి, శిశువు ఎదగటానికి అనుగుణంగా పెరగాలి. కాని, అది జరగటంలేదు!” చెప్పింది, రిపోర్టులు తీక్షణంగా చూస్తూ.

ఉష ఒక్కసారిగా ఏడ్చేసింది.

“బి రిలాక్స్ ఉషా! సాధారణంగా మనిషిని దేవుడు అద్భుతశక్తితో సృష్టించాడు. ఒక్కసారి మీ శరీర నిర్మాణం గురించి ఆలోచించండి! నవరంధ్రాలతో, రక్త మాంసాలతో, మలమూత్రాలతో నిండిన దేహానికి, అందమైన నాసిక, చెవులు, పెదవులు, తలవెంట్రుకలు, చేతులు, కాళ్లు వీటితో చర్మపు పొరను కప్పి ఉంచకపోతే, మనమెలా ఉండేవాళ్లం? ఇన్ని ఇచ్చిన ఆ భగవంతుడికి కృతజ్ఞత చూపకుండా, అంతా నా సామర్థ్యం, నా మేధయేన విర్రవీగుతున్నాం. ఈనాడు సృష్టికి ప్రతిసృష్టి చేయగల విజ్ఞానం మనకున్నా కూడా, కంటికి కనిపించని శక్తి ఏదో ఈ ప్రపంచాన్ని నడిపిస్తుందంటే మాత్రం ఒప్పుకోలేకపోతున్నాం. భగవంతుడు మనకందించిన ఈ సృష్టి మూలకాన్ని, మనమెందుకు చేతుల్లోకి తీసుకోవాల్సి వచ్చింది?

“దానికి కారణం, విజ్ఞానాన్ని పెంచుకుంటూ, ప్రకృతిని అలక్ష్యం చేయటంతో రేడియేషన్, గాలి, శబ్దకాలుష్యం లాంటి సమస్యలతో మానవ జాతి ఆరోగ్యంలోనే అసమతౌల్యం ఏర్పడింది. ఫలితమే ఈ సమస్యలు ఉషా! బాధపడకండి, ప్రతి సమస్యకి ఒక ముగింపు ఉంటుంది!” ఓదార్చింది డాక్టర్ వరద.

ఇద్దరూ ఇంటికి బయలుదేరారు.

* * *

పృథ్వీ ప్రతిసృష్టి– సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి.

ఆ అందమైన, అనుకూలమైన లేబర్ రూమ్ (పురిటిగది)లో కుంతల పురిటి నొప్పులు పడుతున్నది. నొప్పులతో ఆమె గొంతు ఎంత పెగిలినా అది లేబర్‌రూమ్ దాటడం లేదు. రక్తసిక్తమైంది మంచం. ఆమె నీలాలకళ్లు ధారాపాతంగా కన్నీళ్లు రాలుస్తున్నాయి.

మూసుకున్న ఆ రెప్పల కింద కళ్లు మూగ వేదనను అనుభవిస్తున్నాయి. ఆ నొప్పులు తొమ్మిది నెలల తరువాత నవశిశోదయానికైతే ఆమె ఎంత ఆనందపడేదో! కానీ…

కోరికల ఉప్పెన ముంచెత్తి కన్యాత్వాన్ని అర్పించినపుడు పొందిన సంతోషం గుర్తులేదు కానీ… ఆ ఆనందం ఫలితంగా రూపుదిద్దుకున్న పసిప్రాణి, బలవంతంగా, నొప్పి తెలియని మందులతో విచ్ఛిన్నమవుతుంటే పడే వేదన మానవత్వాన్ని బద్దలు చేస్తున్నది. పూర్తిగా ఎదగని ఆ నవశిశువు, ఆ చిన్న గర్భసంచిలో ఉమ్మనీటి ఉయ్యాలలూగుతున్న తరుణంలో, తనవైపు దూసుకొస్తున్న, మారణాయుధాన్ని తప్పించుకుంటూ పరుగుదీస్తున్నది.

పెరిగిపోయిన శాస్త్ర విజ్ఞానం, విశృంఖలమౌతున్న రాక్షసత్వానికి ఊపిరి పోస్తూ ఆ పసిప్రాణాన్ని మూలమూలలకు తరిమికొడుతూ, చివరికి తన కొక్కెంతో పట్టుకుంది.

(సశేషం)



పూజ్య డాక్టర్‌జీ
1889-1940

# క్రోధి (ఉగాది)



ప్రొ. ముదిగొండ శివప్రసాద్
విశ్రాంత ఆచార్యుడు

కం॥ ప్రాతఃస్మరణీయంబై
మాతరమున జనగణముల మనమున వెలుగై
జాతికి తిలకము దిద్దుచు
స్రోతస్విని నవ్యవర్ష శుభములనిచ్చెన్


కం॥ శ్రీకరమై రసకవితా
శీకరమై సర్వజన వశీకరమై శో
భాకరమై నవవర్ష సు
ధాకరముదయించె జాతి ధన్యతగాంచెన్

కం॥ ఇడుములు తొలగుట కొఱకై
కుడుముల దేవరను కొలిచి కూరిమి తోడన్
అడుగులకు మడుగులొత్తిన
వడగాలులు చల్లబడును వాసంతికలై

కం॥ దక్షుడొక యజ్ఞమును తలపెట్టినాడు
ఈశ్వరుని పిలువలేదీర్ష్యాపరుండు
భర్గమన్యువు వలన భగ్నయజ్ఞంబు
క్రోధాగ్ని బాధించు క్రూరకర్మలను

# అనేక ఉగాదులు.. ఒకటే సందేశం

చిగురించెను చెట్ల రెమ్మలు
పిందేసెను మామిడిపూతలు
వినిపించెను కోకిల కూతలు
అరుదెంచెను వసంత రుతువు
అందించెను నూతన బ్రతుకు
మొదలయ్యెను నూతన యుగం
ఉగాదినాడే ఒక మహానుభావుడు
కేశవరావను నామధేయుడు
మహారాష్ట్రము నందు
నాగపురమను పట్టణమందు
జన్మించెను హిందుజాతి నుద్ధరించగను
స్థాపించెను రాష్ట్రీయ స్వయంసేవక సంఘమును
స్వప్నించెను హిందూ సంఘటనను
ఆ కేశవుని అడుగుజాడలే మనకిప్పుడ
అనుసరణీయము
ఇదే, ఉగాది మనకిచ్చే సందేశము



కె.శ్యాంప్రకాశ్

# ఎన్నికల ఉగాది



చివుకుల వాసుదేవమూర్తి


కోయల గానంతో
కాలానికి అనురాగానికి
జత కలిపి వచ్చే ఉగాదికి స్వాగతం

మధురమైన వాగ్దానాలతో
వినయం మీద దరహాసం పేర్చి
నాయకమ్మన్యులు ఊరేగే వేళ-
మధుమాసానికి స్వాగతం

ఎన్నికల రుతువులో
సంక్షేమాల రుచులతో
ఉచితాల ఊరింపులతో
'మత్తె'క్కించే తాళింపులతో-
వసంతానికి స్వాగతం

(వి)నాయకుల తీపి హామీలు
వడ్డించిన విస్తరి కన్నా
షడ్రుచుల ఆరోగ్యసూత్రాలే మిన్న-
ప్రకృతి సంస్కృతికి స్వాగతం

ఓటు మీద వ్యాపారానికి
పార్టీల మలిన వ్యవహారాలకి
ఐదేళ్లకోసారి దర్శనానికి నమస్కారం-
క్రోధికి స్వాగతం.. సుస్వాగతం..




19

# మన ఆదర్శం శ్రీరామచంద్రుడు

సీతాపహరణానికి సంకల్పించిన రావణుడు అందుకు తనకు సహరించాలని, మాయలేడిగా మారాలని మారీచుడిని ఆదేశించాడు. ‘ఖరదూణనాదులను చంపిన రాముడు మానవాతీతుడు. ఆయనను ఎదుర్కోవడం మృత్యువును కౌగిలించుకోవడమే’ అని మారీచుడు పదేపదే హెచ్చరిస్తున్నా వినని దశకంఠుడు తన పంతమే నెగ్గించుకోవాలనుకున్నాడు. మారీచుణ్ణి మాయలేడిగా మారిపొమ్మనే ఆదేశిస్తాడు.

“అన్నా! అడవిలో అనేకులు రాక్షసులు కామరూప ధారులై ఉంటారు. ఇతడు మారీచుడనే రాక్షసుడు. లేడికాదిది.. మాయిలేడి కాని” అన్న లక్ష్మణుని మాటలకు ప్రత్యుత్తరమిస్తూ శ్రీరాముడు “అక్ష్మణా! మారీచుడే గనుక ఇట్లావస్తే అవశ్యం అతన్ని వధిస్తాను. తమ్ముడూ! మీ వదిన సీత జింక చర్మం కొరకు మనసుపడుతున్నదోయి” అనడంలో ధర్మరక్షణ దీక్షా దక్షతకు ప్రక్కనే పొదిగికొన్న మనుజ సహజత్వం ఉట్టిపడుతుంది.

సీతాపహరణానంతరం సాధ్వీమతల్లి సీతకై విలపించిన శ్రీరాముడు ముమ్మూర్తుల మానవుడే. స్థాణువులైన వృక్షాలను, జడములైన రాయిరప్పలను, గట్టుపుట్టలను జానకిజాడ కోసం కన్నీటితో ప్రశ్నించడంలో సతి పట్ల పతికి ఉండే ప్రేమాభిమానాలు ద్యోతకమౌతాయి.

రామ రావణసంగ్రామ సన్నాహము ధర్మాధర్మ యుద్ధమునకు ఒక సారూప్యము. ఇందలి పాత్రలు ధర్మాధర్మాలకు ప్రతీకలై ఉన్నాయని కూడా వివరణ చేసుకోవచ్చు. సాధుత్వం, బ్రహ్మతేజం, బ్రహ్మచర్యం, క్రమశిక్షణ, స్వామి భక్తి, వానరులు, మారుతి, తక్కుంగల పదాతులుగా రూపుదాల్చారు. రాక్షసత్వం క్రూరత్వం, హింస, కుంభకర్ణాది అసురులు.

రామ, రావణులే విభిన్నములగు రెండు వ్యవస్థల ప్రతిబింబములనవచ్చు. ఒకటి అసురశక్తి, భౌతికవాదం, స్వార్థపరత్వం, ధర్మవిదూరత. మరొకటి దైవీశక్తి, ఆస్తికత, ఆధ్యాత్మికత. ఇందు రెండవదానిదే అంతిమ విజయమని వేరే చెప్పనక్కరలేదు. ధర్మాధర్మ సంఘర్షణల శాశ్వతఫలితం ‘ధర్మమేవ జయతే’ అనేది మరల నిరూపితమైనది.

విజయగర్వం ఇనుమంతయిన లేని వీరశిఖామణి శ్రీరాముడు. దేశాభిమానం, వీసమైత్తెన తరుగని మాతృభక్తి ఆతనిది. కావుననే రావణ వధానంతరము లక్ష్మణుడు లంకను చూచి సంపదలను గాంచి సమ్మోహితుడై అక్కడనే ఉండగోరినపుడు “జననీ జన్మభూమిశ్చ స్వర్గా దపిగరీయసీ” అనే కలకాలం నిత్యనూతన కాంతులతో దీపించే సత్యాన్ని ప్రవచించినాడు.

రామాయణం భారతజాతీయ జీవనగాథతో వేరుపడలేనంత సన్నిహిత సంబంధం కలిగినది. రఘుకుల రత్నదీపుని చరిత్ర రాయడానికి గ్రంథములు నరివడవు. అతని చరిత్ర మహాద్భుతమైనది. త్రైలోక్యపావనమైనది. ఏటేటా వచ్చే శ్రీరామనవమి పండుగ మనకు ఈ పురాణ పురుషుని మహా మహిమాన్విత జీవితాన్ని జ్ఞప్తికితెచ్చి కర్తవ్యోమ్ముఖులను చేయుచున్నది. కావుననే శ్రీరామనవమి భారతీయుల పండుగలలో ప్రముఖస్థానం ఆక్రమించినది.

రామరాజ్యం ధర్మరాజ్యం, ఆదర్శ సామ్రాజ్యం, ప్రజారాజ్యం, శ్రీమద్రామాయణంలోని ప్రతి అక్షరం పారాయణీయము. శ్రీరామచంద్రుని గుణాలలో ప్రతి ఒక్కటీ అనుకరణీయము. ఆయన ఆచరించిన ప్రతి కృత్యం భారతీయులందరికీ గర్వకారణమే.

**రావణ వధానంతరము లక్ష్మణుడు లంకను చూచి సంపదల గాంచి సమ్మోహితుడై అక్కడనే ఉడగోరినప్పుడు “జననీ జన్మభూమిశ్చ స్వర్గా దపిగరీయసీ” అనే కలకాలం నిత్యనూతన కాంతులతో దీపించే సత్యాన్ని ప్రవచించినాడు.**

**– శండిల**

**‘జాగృతి’ 01-04-1955 నుంచి**




సప్త చిరంజీవులు

# నిందమోసిన ధర్మజ్ఞుడు



విభీషణుడు ధర్మపక్షపాతి. ఆ సంగతి ఆయన అగ్రజుడు రావణుడికీ తెలుసు. కానీ అంగీక రించేందుకు అహం అడ్డువచ్చింది. అన్నంటే గౌరవాభిమానాలు ఉన్నాయి. ‘పెదదారిపట్టేవారు అయినవారైనా ధర్మం చెప్పాలి’ అన్నది విభీషణుడి అభిమతం. అదే శ్రీరాముని ఆదర్శం కూడా. అన్న అంటే అనురాగం కనుకనే అటు ఆయన మంచికోసం, ఇటు రాక్షస వినాశనాన్ని తప్పించేందుకు ప్రయత్నించాడు. పరిస్థితి చేయి జారిపోవడం, అగ్రజుడి తీరు మారకపోవడం, నమస్కరిస్తున్నప్పుడు తన తలపై పాదతాడనం చేయడంతో విధిలేని స్థితిలో తన దారిని ఎంచుకున్నాడు. కానీ ధర్మ సంస్థాపన కోసం ఆయన అనుసరించినతీరును సమకాలీనులు, తరువాతి తరాలు వక్రీకరించారనేందుకు ‘ఇంటి గుట్టు లంకకు చేటు’ లాంటి సామెతలు ‘అపర విభీషణుడు’ పోలికలు ఉదాహరణలని అని ఆధ్యాత్మికవేత్తలు చెబుతారు. యుద్ధానికి ఇరువక్షాలు సన్నద్ధ మయ్యాయి. రావణుడు పురప్రముఖులు, ఆప్తులు, సైన్యాధ్యక్షులతో సమావేశమై పరిస్థితిని సమీక్షించాడు. వారు ఎవరికి వారే తమ బలపరాక్రమాలను అతిగా అంచనా వేసుకుంటూ, యుద్ధమే ఉత్తమమని, తమకు విజయం తథ్యమని ప్రగల్భాలకు, ఇచ్చకాలకు పోయారు. విభీషణుడు మాత్రం రామ పరాక్రమాన్ని, హనుమలాంటి కపివీరుల శౌర్యం గురించి నిర్భీతిగా, నిర్ద్వంద్వంగా వివరించారు. అకారణ యుద్ధం, రాక్షస వంశ క్షయం వద్దని నచ్చచెప్పయత్నించాడు.

సమరంలో తన వంతు సాయం చేస్తానని రాముడికి చేసిన విన్నపం మేరకు, సేతు నిర్మాణానికి

# భగవాన్ శ్రీకృష్ణ

19




శ్రీకృష్ణుని నామ స్మరణ చేస్తూనే ఉంటాం. ఆయనను కీర్తిస్తూ అనేక గీతాలను ఆలపిస్తూంటాం. ఆయన గుణగణాలను వేనోళ్ల చాటుతుంటాం. కానీ ఆయన జీవితంలోని రహస్యాలను గ్రహించి ఆచరించడానికి ప్రయత్నించం. మధ్యలో పట్టుకుంటేకాని త్రాసు ఇటు అటూ ఒరగకుండా ఉండదు. లేకపోతే ఎక్కువ తక్కువలు ఉండడం సహజమే. అదేతీరుగా రాష్ట్రానికి మూలాన్ని సంరక్షించు కుంటేనే రాష్ట్రం జీవించి ఉండడం సంభవమవుతుంది. లేనిపక్షంలో పతనం జరిగి తీరుతుంది. ఈ అవతారమూర్తులూ, ఈ మహాపురుషులే ఈ రాష్ట్రానికి మూలస్తంభాలు. వీరి జీవన రహస్యం రాష్ట్ర ఔన్నత్యానికి రహస్య మంత్రం. ఆ రహస్యాన్ని విస్మరించి భగవానుని పూజించేవారిని భక్తులు అనడం అసంభవం; పైపెచ్చు మహాకవులు చెప్పినట్లు మహాపాపులువారు.

“అపహాయనిజం కర్మకృష్ణ కృష్ణే దివాదినః
తేతు పాపా హరేర్ద్వాష్టా ధర్మార్థం జన్మయుద్ధరేః”

మనం ఆచరింపవలసిన కర్మఏది? మన ఆదర్శమూర్తి శ్రీకృషుడు కావడం వలన అతను ఆచరించినదే “మనం చేయవలసిన కర్మ”

శ్రీకృష్ణునిలో ఇన్ని గుణాల సమన్వయంలో ప్రముఖ దివ్యగుణం..తన రాష్ట్రాన్ని అత్యధికంగా ప్రేమించడం. దాని హితానికై ఎట్టిపనినైనా చేయడానికి సంసిద్ధంగా ఉండడమే. ఆ గుణం చుట్టూ చక్కటి గుణాలన్నీ ఒక మాలవలె అలంకృతమయ్యాయి. అందుకే ఆయన మన హృదయపీఠాన, తమజీవితంలో సాఫల్యత పొందిన కారణాన, సర్వకాలాలకుగాను ఆసీనులైనారు. రాష్ట్రకల్యాణార్థం తన జీవితాన్ని సైతం ఆయన లెక్క చేయలేదు. రాష్ట్రహితం కోసం తమ జీవితాన్ని వినియోగించు వ్యక్తి గీతోక్తి ప్రకారం..

“దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః
వీతరాగభయక్రోధాః స్థితధీర్మునిరుచ్యతే”.

స్థితప్రజ్ఞుడైన వాడిగా భావిస్తారు. ఇదేతీరుగా శ్రీకృష్ణుడు సుఖదుఃఖాలకూ, భయక్రోధాలకూ, మానవమానాలకు అతీతుడైనాడు. రాష్ట్ర ప్రేమ సమక్షంలో ఇవన్నీ అప్రాధాన్యాలైనవాడు. రాష్ట్రహితం ముందున్నపుడు వ్యక్తిగత సౌఖ్యాన్ని పాటించనివాడు భగవాన్ శ్రీకృష్ణుడు. ఇంతేకాదు సమాజమూ, నీతి... ఈ రెంటి ఔచిత్యాలు కూడా రాష్ట్రహితానికి హానికారకాలైనపుడు వీటిని కూడా వ్యతిరేకించాడు. ఈ ఔచిత్యాలన్నీ నిజంగా రాష్ట్ర కల్యాణామయ నిర్మితమయ్యాయి. రాష్ట్రశక్తిని కల్యాణమయ స్వరూపిణిగా చేయడం కోసం ఒక ప్రవాహంగా సాగడానికి ఈ ఔచిత్యాలన్నీ నిర్మితమైనాయి.కానీ ఈ ఔచిత్యాలే విషమయ వస్త్రాల ఆచ్ఛాదనవల్ల శరీరం నశించేట్లు, రాష్ట్రానికే హానికరాలైన పక్షంలో, వీటిని ఉల్లంఘించడమే ఉపయోగకరం. ఇదే మనం శ్రీకృష్ణుని చరిత్రలో దర్శిస్తాం. రాష్ట్రజీవనమే ‘ఏకమేవ ధ్యేయం’ అనే సూక్తి ఆయన జీవితంలో ఎల్లా తల్లీనమైందో కొద్దిగా పరిశీలిద్దాం.

శ్రీకృష్ణుని, పెంపకం, పోషణం గోకులంలో నందుని ఇంట జరిగాయి. నందుని ఇల్లు అన్ని సంపదలతో తులతూగుతూండేది. అలాంటి వైభవంలో ఉంటూన్న శ్రీకృష్ణునికి ఆవులను కాయడానికి పోవలసినంత అగత్యం లేదు. మహాభారతంలో ఉల్లేఖించినట్లు సమాజ జీవితంలో శ్రీకృష్ణుని స్థితి ఆవులను కాచే గోపరిగానో, నిరక్షరులైన గోపబాలురతో ఆడుతూపాడుతూ మెలగేవాని వలెనో వర్ణించలేదు. కానీ శ్రీకృష్ణుడు బాల్యం నుంచే అహంభావాన్ని త్యజించాడు. గోకులంలో ఎంతచిన్న వాడితోనైనాసరే ప్రేమతో మెలగేవాడు. ఆనందంతో సంభాషిస్తూండేవాడు. గోకులం చుట్టు పట్ల చాలాదూరంవరకు ఆవులను మేపడానికి వెళ్తూండేవాడు. ఈ సమయంలోనే ఆయనకు అనేక విపత్తులు తటస్థించాయి. గోకులం చుట్టుపట్ల, కంసునివలెనే, అనేక అసురశక్తులు, రాక్షస ప్రవృత్తులు వికురిస్తూండేవి.

‘జాగృతి’
31-08-1956 సంచిక నుంచి

---

సలహా ఇవ్వడంతో పాటు కదనరంగంలో రాక్షస వీరుల గురించి, వారిని ఎదుర్కొనే తీరును వివరించాడు. వానరవీరులు మనోధైర్యాన్ని దెబ్బతీసే క్రమంలో ఇంద్రజిత్ ‘మాయాసీత’ను వధించిన ప్పుడు, లక్ష్మణుడు మూర్ఛిల్లినప్పుడు దిగులు చెందిన రాముడిని ఓదార్చి ధైర్యం చెప్పాడు. ‘నా అన్న జీవించి ఉన్నంత వరకు సీతను వదలడు, వధించడు. ఇంత సమరమూ ఆమె కోసమే. ఇంద్రజిత్ చంపినది మాయాసీతను. చింతవీడి యుద్ధోన్ముఖులుకండి’ అంటూ సురక్షిత సైన్యాధికారిలా వ్యవహరించాడు. హనుమను పురమాయించి సంజీవని మూలికలను తెప్పించి మేఘనాథుడి శస్త్ర ప్రయోగంతో మూర్ఛిల్లిన సౌమిత్రిని కాపాడాడు. పినతండ్రి విభీషణుడు శత్రుపక్షంలో చేరాడన్న అక్కసుతో ఇంద్రజిత్ ఆయనను ‘భాతృద్రోహి, కులద్రోహి’ అని నిందించినా పట్టనట్లు ఉన్నాడు.. ‘నేనే ఇంద్రజిత్ ను నిర్జించ గలను. కానీ నా అన్న కుమారుడైనందున పుత్ర ప్రేమతో నా కళ్లలో నీళ్లు కారుతున్నాయి. అందువల్ల నీవు వధించు’ అని లక్ష్మణుడిని కోరాడు. రావణ వధానంతరం సోదర ప్రేమ కొద్దీ విల పించినా, నీచస్వభావం గల ఆతనికి ప్రేత కార్యం నిర్వహించ నంటాడు. కానీ రామచంద్రుని చొరవ, ఆయన చేసిన హితవు, కర్తవ్య బోధతో ఉత్తర క్రియలు నెరవేరుస్తాడు. శ్రీరాముని ఆహ్వానంపై సంబంధు సహితంగా అయోధ్యకు వచ్చి, ఏడాది పాటు అతిథిగా ఉండి, తిరిగి లంకానగరం చేరి రాజ్య పాలనచేశాడు. భాతృభక్తి, మైత్రీ బంధం విషయంలో రామసోదరులు, సుగ్రీవ ఆంజనేయ పాత్రల సరసన అజరామంగా నిలిచిన పాత్ర విభీషణుడు.

– రామచంద్ర రామానుజ

---

## వివేకానంద సూక్తిశతి



**Cherish positive thoughts. to preach negativism is a sort of self-deprecating attitude. it's another name of disease. Do you call it humility? it's vanity in disguise!**

సానుకూలమైన సద్భావనలు మేలు
అననుకూలమైన ఆశలేల
ఆత్మవంచనన్న అవమానమేగదా
వినుడి స్వామి సద్వివేక వాణి!!



బండిరాజుల శంకర్

దొందూ దొందే.. అంటూంటారు కదా.. రాష్ట్రంలో భారత రాష్ట్రసమితి, కాంగ్రెస్ పార్టీల వ్యవహారం ఇలాగే ఉంది. రాష్ట్రంలో మొన్నటిదాకా అధికారం వెలగబెట్టిన బీఆర్ఎస్ పార్టీ.. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండూ పోటీ పడి మరీ జంపింగ్ జపాంగ్‌లను ప్రోత్సహిస్తున్నాయి. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సామ, దాన, భేద, దండోపాయాలు ప్రయోగించి మరీ ఎన్నికల్లో గెలిచిన ఇతర పార్టీల ప్రజా ప్రతినిధులను తమ పార్టీలోకి ఇష్టం ఉన్నా, లేకపోయినా లాక్కుంది. అందుకోసం గజకర్ణ, గోకర్ణ, టక్కు టమార విద్యలన్నీ ప్రయోగించిం దన్నది రాజకీయ విశ్లేషకులు ఇప్పటికీ చెబుతున్న మాట. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా అదే ఒరవడిని కొనసాగిస్తు న్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి స్పష్టమవుతోంది. అయితే, బీఆర్ఎస్ మాదిరిగా మరీ బరితెగించి బెదిరింపులకు పాల్పడటం కాకుండా.. బతిమిలాడి, ఎరవేసి.. ఆశలు చూపి బీఆర్ఎస్ నాయకులను తమ పార్టీలోకి ఆహ్వానిస్తోంది.

# ఫిరాయింపుల్లో దొందూ

మొన్నటిదాకా తనకు తిరుగులేదనుకున్న బీఆర్ఎస్ పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. ఓవైపు కాంగ్రెస్ నేతలు ఆపరేషన్ ఆకర్ష్‌ను అమలు చేస్తుండగా.. అంతకుముందే.. బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలోకి జంప్ చేసేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. అధికార మార్పిడి జరిగిన తర్వాత నుంచే ఈ పరిస్థితులు కనిపించాయి. అయితే, కాంగ్రెస్ ముఖ్య నేతలు, ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డి అప్పటికప్పుడే అలాంటి నాయకులను పార్టీలోకి తీసుకోకుండా జాగ్రత్త పడ్డారు. కొన్నాళ్లు సమయం ఇచ్చారు. ఆ పరిణామాలను గుర్తు చేస్తూ.. బీఆర్ఎస్‌కు ఎప్పటి కప్పుడు ఝలక్‌లు ఇచ్చారు. బీఆర్ఎస్ ముఖ్యనేతల్లో గుబులు పుట్టించారు.

**చేరికల కుతూహలం**

వాస్తవానికి తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ చేరికల పర్వం మొదలయ్యింది. అయితే, ఒక్క ఎంపీని చేర్చు కోవడంతో ఆ పార్టీ అప్పటికి మాత్రం కొంత గ్యాప్ ఇచ్చింది. పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ వెంకటేష్ నేత కాంగ్రెస్‌లోకి వచ్చారు. ఢిల్లీలోనే హస్తం కండువా కప్పుకున్నారు. ఆ తర్వాత బీఆర్ఎస్ నేతల చేరికలకు



కేసీఆర్



రేవంత్‌రెడ్డి

కొంతకాలం ఫుల్‌స్టాప్ పెట్టారు. ఆ తర్వాత బీఆర్ఎస్‌కు చెందిన చాలామంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ముఖ్యనేతలను కలిశారు. ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కూడా భేటీ అయ్యారు. ఆ సమయంలోనే వాళ్లు కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారంటూ వార్తలు వచ్చాయి. కానీ, పార్టీలో చేర్చుకోలేదు. ఎమ్మెల్యేలు కూడా షరా మామూలుగానే.. తమ నియోజకవర్గం అభివృద్ధి గురించి ముఖ్యమంత్రిని కలిశామని, మంత్రులతో చర్చించామని మీడియా ముందు వల్లెవేశారు. కానీ, సమయం కోసం వేచి చూశారు. ఇంకా చూస్తున్నా రన్న చర్చ తెలంగాణ వ్యాప్తంగా జరుగుతోంది.

బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే దానం నాగేందర్ కండువా కప్పుకోవడంతో కాంగ్రెస్‌లోకి వలసలు మొదలయ్యాయి. అంతకుముందురోజే వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ పార్టీ మారారు. ఆ తర్వాత చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే సమయంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజులు అయిన సందర్భంగా మీడియాతో మాట్లాడిన రేవంత్‌రెడ్డి.. ఇన్నాళ్లు ఎంతమంది వస్తామన్నా సీరియస్‌గా తీసుకోలేదని, కొంత గడువు ఇచ్చామని... ఇకపై కాంగ్రెస్‌పార్టీ గేట్లు తెరిచామని.. తమ పార్టీలోకి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు.. రాష్ట్ర వ్యాప్తంగా వరదలా వచ్చి చేరుతారని ప్రకటించారు. అప్పటి నుంచి అధికార పార్టీలోకి వలసలు జోరందు కున్నాయి. కొందరేమో కాంగ్రెస్‌పార్టీని వెతుక్కుంటూ వచ్చి చేరుతుండగా.. మరికొందరు పార్టీ ముఖ్యనేతలు కీలకమనుకుంటున్న వారి ఇళ్లకు వెళ్లి మరీ వాళ్లను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఆయన భార్య.. వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీత మహేందర్‌రెడ్డి బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఆ వెంటనే మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థిగా సునీతా మహేందర్ రెడ్డిని కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. అలాగే, పార్టీలో చేరిన వాళ్లలో పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీగా ఉన్న వెంకటేష్ నేతకానిని మళ్లీ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా ప్రకటించేశారు. చేవెళ్ల లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా రంజిత్‌రెడ్డి పేరును ప్రకటించేశారు. ఇలా.. పార్టీ మారిన నేతలకు కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసేందుకు ఎంపీ టికెట్లు కేటాయించడంలో ప్రాధాన్యత ఇస్తోంది.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవితను ఢిల్లీ లిక్కర్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు హైదరాబాద్‌కు వచ్చి అరెస్ట్ చేసిన సమయంలోనే ఎంపీలు రంజిత్‌రెడ్డి, పసునూరి

# దొందే...

సుజాత గోపగోని
6302164068

దయాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్‌పార్టీలో చేరిపోయారు. ఆ సమయంలో కేసీఆర్ హైదరాబాద్ లోనే ఉన్నారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేసీఆర్ కుమారుడు కేటీఆర్ కవితకు బెయిల్ కోసం ఢిల్లీలో ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. ఇక, కేసీఆర్ మేనల్లుడు, మాజీమంత్రి ట్రబుల్‌షూటర్‌గా పేరున్న హరీష్‌రావు కూడా పార్టీని వీడుతున్న నేతలతో చర్చించే ప్రయత్నం గానీ, వాళ్లను అడ్డుకునే ప్రయత్నం గానీ చేయలేదు.

ఇక, మరోవైపు.. హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే, గత మూడు నెలలుగా పదిమందికి పైగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరతారనే ప్రచారం జరిగింది. వాళ్లంతా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కూడా కలిశారు. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌కు చెందిన 38 మంది ఎమ్మెల్యేలలో చాలామంది కాంగ్రెస్‌పార్టీలోకి వెళ్లేందుకు ఆసక్తిగా ఉన్నారన్న చర్చ రాజకీయవర్గాల్లో జోరుగా నడుస్తోంది.

**జంబో జంపింగ్స్**

బీఆర్ఎస్‌నుంచి కాంగ్రెస్‌లో చేరిన వాళ్లలో మూడు అంశాలు ఆసక్తికరంగా ఉన్నాయి. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే, సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కడియం శ్రీహరి తన కూతురు కడియం కావ్యతో కలిసి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. కడియం కావ్యకు ఆల్‌రెడీ బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి టికెట్ కేటాయించింది. ఇక.. బీఆర్ఎస్ సెక్రెటరీ జనరల్, చాలా రోజులుగా కేసీఆర్‌కు అత్యంత సన్నిహితంగా ఉంటున్న కె.కేశవరావు బీఆర్ఎస్‌పార్టీని వీడారు. తన కూతురు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మి సహ గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లో చేరారు.


**విలీనానికి బీఆర్ఎస్ఎల్పీ ఓకే**

అంతేకాదు.. బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీలు కూడా అదే ఫిరాయించేందుకు సిద్ధంగా ఉన్నారన్న చర్చ జరుగుతోంది. ఎప్పుడంటే అప్పుడు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటామని సంకేతాలు ఇస్తున్నట్టు తెలుస్తున్నది. ఆలస్యం చేయకుండా, పార్లమెంట్ ఎన్నికలలోగా చేరికల ప్రక్రియను పూర్తి చేయాలని రిక్వెస్టులు పెడుతున్నట్టు సమాచారం. మండలిలో కాంగ్రెస్ సభ్యులు కేవలం ముగ్గురే ఉండగా, బీఆర్ఎస్ పార్టీకి సుమారు 28 మంది ఉన్నారు. వీరిలో మెజారిటీ సభ్యులు పార్టీ మారేందుకు రెడీగా ఉన్నట్టు తెలుస్తున్నది. తమ పార్టీలోకి రావాలని ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై రూలింగ్ పార్టీ ఒత్తిడి పెట్టడం సహజం. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీల విషయంలో సీన్ రివర్స్ అయ్యింది. పార్టీ మారేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, వెంటనే చేర్చుకోవాలని గులాబీ ఎమ్మెల్సీలు ఒత్తిడి పెడుతున్నట్టు సమాచారం. తమకు సన్నిహితంగా ఉండే మంత్రులు, ఎమ్మెల్యేల వద్దకు వెళ్లి చేరికల ప్రతిపాదనలను పదే పదే ప్రస్తావిస్తున్నట్టు తెలిసింది. అయితే ఎమ్మెల్సీల చేరికల విషయంలో ఓ ప్లాన్‌తో ఉన్నామని ఓ సీనియర్ మంత్రి వెల్లడించారు. ముందు అసెంబ్లీలో 26 మంది ఎమ్మెల్యేలను చేర్చుకోవడం తమ టార్గెట్. ఆ తర్వాత ఎమ్మెల్సీలపై ఫోకస్ పెడుతామని ఆ సీనియర్ మంత్రి సన్నిహితుల వద్ద చెప్పడం ఆసక్తి రేపుతోంది.

పెద్దల సభలో కాంగ్రెస్ పార్టీకి 28 మంది ఎమ్మెల్సీలు ఉండగా, అందులో మెజార్టీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన వారే ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా పనిచేశారు. కానీ, రాష్ట్ర విభజన తర్వాత అప్పటి రాజకీయ కారణాల వల్ల గులాబీ పార్టీలోకి వెళ్లారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన మండలి సమావేశంలో చాలా మంది ఎమ్మెల్సీలు జోష్‌గా కనిపించారు. అప్పటి నుంచే పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నామని సంకేతాలు ఇస్తున్నట్టు తెలిసింది. 20 మంది ఎమ్మెల్సీల మద్దతు ఉంటే, శాసన మండలిలో బీఆర్ఎస్ ఎల్పీ కాంగ్రెస్‌లో విలీనం కావొచ్చు. అప్పుడు పార్టీ ఫిరాయింపుల చట్టం వర్తించదు. ప్రస్తుతం పార్టీ మారేందుకు 20 నుంచి 25 మంది ఎమ్మెల్సీలు రెడీగా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఇంత మందిని పోగు చేయడంలో కీలక పదవుల్లో ఉన్న ఒకరిద్దరు ఎమ్మెల్సీల కృషి ఉన్నట్టు టాక్ ఉంది. ఘర్ వాపస్ కోసం కొన్ని రోజులుగా ఇతర ఎమ్మెల్సీలను ఒప్పించి, సక్సెస్ అయినట్టు తెలుస్తున్నది.

**నీవు నేర్పిన విద్యే నీరజాక్షా !**

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ఉన్నప్పటికీ అది ఆచరణలో పని చేయడం లేదు. పార్టీ మారిన వారి సభ్యత్వాలను రద్దు చేయాలని గతంలో కాంగ్రెస్ వారు డిమాండ్ చేస్తే ఇప్పుడు బీఆర్ఎస్ నేతల వంతు అవుతోంది. బీఆర్ఎస్ నేతలు ఉన్నా అది అధికార పార్టీకి చుట్టంగానే ఉంటోంది. ఇంతవరకు పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకున్న సందర్భాలు లేవు. దీంతో నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా అని సెటైర్లు వేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలో నేతలంతా మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. దీనిపై కేటీఆర్ స్పీకర్‌కు ఫిర్యాదు చేయడం గమనార్హం. వారి సభ్యత్వాలను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.



పూజ్య డాక్టర్‌జీ
1889-1940

**అప్పుడు 39 మంది ఫిరాయింపులు**

ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌ను నిలదీస్తున్నారు. వాళ్లు అధికారంలో ఉండగా చేసిందేమిటని ప్రశ్నిస్తున్నారు. వాళ్లు అధికారంలో ఉన్న సమయంలో 39 మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహించిన అంశాన్ని నిలదీస్తున్నారు. 2014 నుంచి 2018 మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, బీఎస్పీ, కమ్యూనిస్టు పార్టీకి చెందిన 23 మంది ఎమ్మెల్యేలను కేసీఆర్ అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలోకి చేర్చుకున్నారు. 2018 ఎన్నికలలో టీఆర్ఎస్ 88 ఎమ్మెల్యే సీట్లు గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా, 16 మంది ఎమ్మెల్యేల ఫిరాయింపులకు కారణమయ్యారు కాంగ్రెస్ నుండి 12 మంది ఎమ్మెల్యేలు, టీడీపీ నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు, ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేలను టీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. ఒకరకంగా ప్రతిపక్షాలను తుడిచిపెట్టేలా వ్యవహరించారు. రాష్ట్రంలో అసలు ప్రతిపక్షమే లేకుండా చేయాలన్న దృష్టితో ఓ రకంగా నియంతగా వ్యవహరించాన్న ఆరోపణలు మొదటినుంచీ కేసీఆర్‌పై ఉన్నాయి. అంతేకాదు.. తమ పార్టీలో చేర్చుకున్న చాలామందికి తన కేబినెట్‌లో మంత్రిపదవులు కూడా కట్టబెట్టారు కేసీఆర్. ఆ విషయాన్ని ఇప్పుడు కాంగ్రెస్ వర్గాలు ప్రస్తావిస్తున్నాయి. ఇప్పుడేమో కేసీఆర్‌పై నమ్మకం సడలిపోవడంతో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు వెళ్లిపోతున్నారని చెబుతున్నారు. ★



కె.కేశవరావు, విజయలక్ష్మి    కడియం శ్రీహరి, కావ్య    మహేందర్ రెడ్డి, సునీత

# అమలుకాని హామీలు..

వైసీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి రాయలసీమలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. కడప, ప్రొద్దుటూరు, నంద్యాల, ఎమ్మిగన్నూరు, కర్నూలులో పర్యటించి, తన ప్రభుత్వంలో జరిగిన మేలు గురించి ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల గురించి మాట్లాడారు. ప్రజల కోసం 130 సార్లు బటన్‌లు నొక్కి రూ.2.70 లక్షల కోట్లు జమ చేశానన్నారు. తన కోసం రెండు నొక్కి అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులను గెలిపించాలని కోరారు. విపక్షాలకు ఎన్నికల సమయంలోనే మేనిఫెస్టో గుర్తుంటుందని, ఎన్నికలు కాగానే దానిని చెత్తబుట్టలో వేస్తారని ఎద్దేవా చేశారు. తాను ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలుచేశామని చెబుతున్న ఆయన, 'చెత్తబుట్టలో మేనిఫెస్టో' మాట తనకే వర్తిస్తుందనే సంగతి మర్చిపోయారు. జగన్ ఇచ్చిన హామీల్లో సంక్షేమ పథకాలు తప్పించి అభివృద్ధి పనులు ఒక్కటీ పూర్తిచేయలేదని విమర్శలు ఉన్నాయి. కడపలో అభివృద్ధిని కేవలం పులివెందులకే పరిమితి చేశారు తప్ప జిల్లా కేంద్రమైన కడపకు కానీ, రెండో ముంబై అయిన ప్రొద్దుటూరుకు కానీ, వెనుకబడ్డ కమలాపురం, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలును పట్టించుకున్నారా అని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.



జగన్ ఇప్పుడు పర్యటించిన ప్రాంతాల్లో 2019 ఎన్నికల ముందు ఆయన ఇచ్చిన హామీల సంగతి ఏమిటి? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి తాగు, సాగునీటి ప్రాజెక్టులు ఆయన హయాంలో పడకేశాయి. తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు నగరి, కేసీ కెనాల్, వెలిగొండ ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతో రైతాంగం కష్టాలు తీరలేదు. వైసీపీ అధికారానికి వచ్చాక అనేక ప్రాజెక్టుల అంచనాల్ని భారీగా పెంచేసింది. జగన్ ఏలుబడిలో ప్రాజెక్టుల నిర్మాణానికి వెచ్చించిన మొత్తం కన్నా పెరిగిన అంచనా వ్యయమే ఎక్కువ కావడం విశేషం. ఇక ఆయా ప్రాజెక్టులు చేపట్టిన కాంట్రాక్టర్లలో తమ పార్టీకి చెందిన వారికి మాత్రమే బిల్లులు చెల్లించి తమను ఇబ్బంది పెడుతున్నట్లు మిగతా కాంట్రాక్టర్లు వాపోతున్నారు.

**కడపకు మంగళం**

సొంత జిల్లావాసి జగన్ సీఎం కావడంతో ఇక కడపకు నీటి కష్టాలు తీరుతాయని అందరూ భావించారు. ఐదేళ్లకు కానీ కడపవాసులకు అర్థం కాలేదు. తాను కేవలం పులివెందులకే సీఎం అన్నట్లుగా తన సొంత నియోజకవర్గానికి నిధులు ధారబోశారు. కనీసం జిల్లా కేంద్రం కడపకు కూడా నిధులు కేటాయించకపోవడం అన్యాయమని అంటున్నారు. కడపలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేదు. తొలి నాలుగున్నర సంవత్సరాలు పట్టించుకోకుండా చివరిలో సుమారు రూ.600 కోట్ల వ్యయంతో బ్రహ్మంసాగర్ నుంచి నీళ్లు తెస్తామంటూ ప్రతిపాదన తెరపైకి తెచ్చారు. ఈ ప్రాజెక్టు ఇంకా టెండర్ల దశలోనే ఉందం టున్నారు. ఇన్నేళ్లు పట్టించుకోకుండా, ఎన్నికలకు ఆరునెలల ముందు బ్రహ్మంసాగర్ నుంచి నీరు తెచ్చి కడప దాహార్తి తీరుస్తామనడం పట్ల జనం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ఆవిర్భావం తరువాత 2014లో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లోనూ, ఇప్పుడూ వైసీపీ పాలకవర్గమే ఉండడం విశేషం. వరుసగా రెండుసార్లు అంజద్ బాషానే ఎమ్మెల్యేగా గెలిచారు. ఐదేళ్లుగా మంత్రిగా కూడా ఉన్నారు.

**ఉక్కు కథ కంచికే**


జగన్ సీఎం అయిన ఆరుమాసాలకే అంటే 2019 డిసెంబరు 23న వైఎస్సార్ స్టీలు ప్లాంటు నిర్మాణానికి టెంకాయ కొట్టారు. మూడేళ్లలో చేస్తామని చెప్పారు. అయినా అతీగతీ లేదు. మళ్లీ గత ఏడాది ఫిబ్రవరి 15న మరోసారి టెంకాయ కొట్టారు. 24 నెలల నుంచి 30 నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని అన్నారు. 'నాన్న చని పోయాక ఈ ప్రాంతాన్ని పట్టించుకునే నాథుడే లేదు. దేవుడి దయ. మీ ఆశీర్వాదాలతో మీ బిడ్డ ప్రమాణ స్వీకారం చేశాక ఈ ప్రాంతానికి మంచి రోజులు రావడం మొదల య్యాయి'అని గొప్పగా చెప్పుకొచ్చారు. ఈ మాటలు చెప్పి సంవత్సరం దాటిం. పనులు పూర్తవుతా యమన్న 24 నెలల గడువులో 13 నెలలు గడచిపోయాయి. రెండు షెడ్లు తప్ప ఏ నిర్మాణం జరగలేదు. ఉక్కు ఫ్యాక్టరీ పూర్తయి ఉంటే కడప మరో విశాఖ తరహాలో అభివృద్ధి చెందేది. ఈ విషయంలో నిరుద్యోగులు నిరాశ చెందారు.

ప్రొద్దుటూరులో పాలఫ్యాక్టరీ, నందలూరు ఆల్విన్, చెన్నూరు షుగరు ఫ్యాక్టరీ ప్రారంభిస్తామనక్న ఎన్నికల హామీల్లో ఒక్కటైనా అమలుకాలేదు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో కడప–బెంగళూరు రైలు మార్గం మంజూరైనా జగన్ పాలనలో ఒక్క అడుగూ ముందుకు పడలేదు. కడప ఐటీ సెజ్ ఏర్పాటు చేశారు కానీ, అందులో ఒక్క ఐటీ కంపెనీ అయినా వచ్చిందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్క్, రాయచోటిలో టొమాటో గుజ్జ పరిశ్రమ, పత్తికొండ ప్రాసెసింగ్ యూనిట్, ఎమ్మిగనూరు టెక్స్టైల్ పార్క్– వీటిలో ఏవీ ఏర్పాటు కాలేదు. చేనేత కార్మికులు చితికిపోయినా, ఏటా వెయ్యికోట్ల రూపాయల టర్నోవర్తో పదివేలమందికి ఉపాధి కల్పించే స్పిన్నింగ్ మిల్లులు మూతపడినా స్పందన లేదు. అయినా 99 శాతం హామీలు అమలు చేశానంటూ జగన్ జనం కళ్లకు మళ్లీ గంతలు కట్టడానికి ప్రయత్నిస్తున్నారు.

**ప్రొద్దుటూరులో ప్రగల్భాలు ఏమయ్యాయి?**

జగన్ సీఎం అయితే ఏటా రూ.500 కోట్ల చొప్పున రూ. 2వేల కోట్లతో ప్రొద్దుటూరును అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. తీసుకురాకపోతే 'బూతులు' తిట్టవచ్చని జానానికి ఆఫర్ కూడా ఇచ్చారు. జగన్ సీఎం హోదాలో డిసెంబర్ 23,2021న రూ.515.40 కోట్ల అంచనాలతో తొమ్మిది అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేశారు. ప్రొద్దుటూరులోని కొత్తపల్లె చానెల్తో పాటు 75 కి.మీ మేర కాల్వ ఆధునీకీకరణ పనులకు టెండర్లు పూర్తయ్యాయి తప్ప పనులు ప్రారంభం కాలేదు. ప్రొద్దుటూరు లో పైపులైన్ ఆధునికీకరణ కోసంమ నిధులు కేటాయించినట్లు చెప్పారు. ఈ పనులూ పూర్తి కాలేదు. ఇక రామేశ్వరం నుంచి ఆర్టీపీపీ మార్గాన పెన్నానది హైలెవెల్ పనులు సగం మాత్రమే పూర్తయ్యాయి. బిల్లులు రాకపోవ డంతో కాంట్రాక్టరు పనులు నిలిపివేసినట్లు చెబుతారు. ప్రొద్దుటూరు ఆర్టీసీ బస్టాండు నిర్మాణ పనులు పూర్తి కాలేదు. కూరగాయల మార్కెట్ ఆధునికీకరణ పనులు ఇంకా పిల్లర్ల దశలో ఉన్నాయి. జిల్లా ఆసుపత్రి అదనపు భవనాల పనులు మాత్రం పురోగతిలో ఉన్నాయి. ఇంజనీరింగ్ కాలేజీ అదనపు భవనాల కోసం చేపట్టిన పనులు తొలి దశలో ఉండగా, ఆర్ట్స్ కాలేజీ నూతన భవనాల పనులు టెండరు దశలోనే ఆగిపోయాయి. ఎన్నికల సమయానికి ప్రొద్దుటూరు పాలఫ్యాక్టరీ తీసుకు వస్తామని హామీ అటకెక్కింది. ఐదేళ్లలో రూ.2 వేల కోట్లు కాదు కదా.. కేటాయించిన రూ.515.40 కోట్లలో సగం కూడా ఖర్చు కాలేదు. మళ్లీ ఎన్నికలు వచ్చాయి. ఇప్పుడు రాచమల్లును ఏమనాలని జనం ప్రశ్నిస్తున్నారు.

టిఎన్. భూషణ్


పూజ్య డాక్టర్‌జీ
1889-1940

# .జనం కళ్లకు గంతలు..



**ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రాజెక్టుల పరిస్థితి**

కెసి కెనాల్‌పై కర్నూలు, వైఎస్సార్ జిల్లాలో 1.46 లక్షల రైతు కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. రెండు జిల్లాల్లో 2.65 లక్షల ఎకరాల్లో పంటలకు నీళ్లివ్వాలి. 3,750 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా కాల్వను నిర్మించారు. నిర్వహణ లేకపోవడంతో కాల్వంతా శిథిలావస్థకు చేరింది. మరమ్మతులేక 2,200 క్యూసెక్కులు ప్రవహించడమే కష్టంగా మారింది. రెండో పంటకు నీరందకపోవడంతో సుమారు 56 వేల ఎకరాలు బీళ్లుగా మారాయి.

తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తుంగభద్ర నదిపై గుండ్రేవుల జలాశయాన్ని నిర్మిస్తామని 'ప్రజాసంకల్ప పాదయాత్ర'(2019)లో హామీ ఇచ్చారు. ఈ జలాశయ నిర్మాణానికి జలవనరుల శాఖ అధికారులు నాలుగు సార్లు డీపీఆర్ తయారుచేసి ప్రభుత్వానికి పంపినా ఫలితం లేదు. ఇది నిర్మితమైతే 2.65 లక్షల ఎకరాలకు సాగునీరు, 659 గ్రామాలకు తాగునీటిని అందించొచ్చు. 20 టీఎంసీల సామర్థ్యంతో.. రాజోలి మళ్లింపు పథకం (ఆర్డీఎస్) ప్రాజెక్టు పూర్తైతే పశ్చిమ ప్రాంతంలో అదనంగా మరో 42 వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశముంది. ఈ ప్రాజెక్టుకు కావాల్సిన 5,800 ఎకరాలు అవసరం కాగా ఇప్పటివరకు ఎకరా కూడా సేకరించలేదు. పంపింగ్ స్టేషన్లు, ఇతర పనులకు రూ.11 కోట్లు ఖర్చు చేసినా బిల్లులు మంజూరు కాకపోవడంతో గుత్తేదారుడు పనులు ఆపేశారు.

80 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించేలా రూపొందించిన వేదవతి ప్రాజెక్టుకు 4,250 ఎకరాలు సేకరించాల్సి ఉండగా ఒక్క ఎకరా కూడ సమకూరలేదు. మూడు టీఎంసీలకు కుదించి.. ప్రాజెక్టు వ్యయాన్ని రూ.1942 కోట్లకు పెంచారు. పంప్ హౌస్ నిర్మాణం, 6 కి.మీ. వరకు పైపులైన్ల ఏర్పాటుకు సుమారు రూ.102 కోట్లు ఖర్చు చేశారట. ఆలూరు బ్రాంచ్ (ఏబీసీ) కాల్వకు అనుసంధానం చేస్తూ నిర్మించాలని ప్రణాళిక రూపొందించారు. 4,200 ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్న ఉద్దేశంతో, రూ.53 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించారు. ఇది పూర్తయితే చిప్పగిరి, ఆలూరు, హాల హర్వి మండలాల్లోని పంటలకు నీరు అందుతుంది. 50 శాతం పనులు పూర్తయ్యాయి. ఒక్క రూపాయి బిల్లు కూడా చెల్లించకపోవడంతో గుత్తేదారు పనులు నిలిపివేశారు. తుంగభద్ర దిగువ కాల్వ చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలన్న ఉద్దేశంతో గురురాఘవేంద్ర ఎత్తిపోతల ప్రాజెక్టును రూ.180 కోట్లతో నిర్మించారు. తుంగభద్ర నది ప్రాంతంలో పంప్ హౌస్లు నిర్మించి అక్కడి నుంచి నీటిని ఎత్తిపోస్తారు. ఇందులో భాగంగా 11 రిజర్వాయర్లలో 5. 373 టీఎంసీ నీటిని నిల్వ చేసుకుంటూ 40 వేల ఎకరాల ఆరుతడి, 10 వేల ఎకరాల తరి భూములకు సాగు నీరు అందించాలి. వైసీపీ ఐదేళ్ల పాలనలోఈ ప్రాజెక్టు విద్యుత్తు బిల్లులు, మరమ్మతులకు పైసా నిధులు ఇవ్వలేదు. ఫలితంగా మూడు ఎత్తిపోతల పథకాలు పని చేయడం లేదు. "తుంగభద్ర దిగువ కాల్వ (ఎల్లెల్సీ) కింద 24 టీఎంసీల నీటి వాటాను ఎమ్మిగనూరు ప్రాంతానికి ఇచ్చి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్న హామీ బుట్టదాఖలైంది. ఖరీఫ్, రబీ సీజన్‌లో ఏటా 1,51,000 ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి. గత అయిదేళ్లలో కేవలం 2,45,300 ఎకరాలకు నీరిచ్చారు. సుమారు 5.09 లక్షల ఎకరాలకు సాగునీరు అందకపోవడంతో రూ.1,124 కోట్ల నష్టాన్ని అన్నదాతలు చవిచూశారు.

బనకచెర్ల హెడ్ రెగ్యులేటర్ నుంచి వైఎస్సార్ జిల్లా జమ్మల మడుగు సమీపంలోని పెన్నానది వరకు 187 కి.మీ. మేర కుందూ నది విస్తరణ చేపడతామని హామీ ఇచ్చి మాట తప్పారు. వంద పల్లెలను వరద పోటు నుంచి రక్షించే పనులు కాలేదు.. వందల ఎకరాలకు సాగు నీరిచ్చే రాజోలి, జోలరాశి జలాశయాలకు పునాది పడలేదు. హంద్రీనీవా నుంచి గాజులదిన్నెకు 3 టీఎంసీల నీటిని తరలిస్తామని 'ప్రజా సంకల్ప పాదయాత్ర' (నవంబర్ 28,2017)న గోనెగండ్లకు వచ్చిన జగన్ హామీ ఇచ్చారు. రూ.57.35 కోట్లతో ఆధునికీకరణ పనులకు 2022లో శంకుస్థాపన చేశారు. 24 నెలల్లో పనులు పూర్తవుతాయన్నారు. ఆధునికీకరణ పనులపేరుతో రబీకి సాగునీరు ఆపేశారు.

జలాశయం 6 క్రస్ట్ గేట్ల పనులు అసంపూర్తిగా చేశారు. నూతన గేట్లు అమర్చినా నీరు లీకేజీ అవుతూనే ఉంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 77 చెరువులకు హంద్రీనీవా కాల్వ నీటిని తరలించి ఈ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తున్నట్లు గతేడాది సెప్టెంబరు 19న కృష్ణగిరి మండలం ఆలంకొండ పంప్ హౌస్ వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నీటి విడుదల బటన్ నొక్కారు. దాదాపు ఆరు నెలల పాటు హంద్రీనీవా కాల్వలో నీటి ప్రవాహం కొనసాగినా ఒక్క చెరువులోకి కూడా 20 శాతం నీరు చేరలేదు. పనులు పూర్తికాకుండానే ఎన్నికల తంతులో భాగంగానే సీఎం నీటి బటన్ నొక్కారని రైతులు మండిపడుతున్నారు.

"తుంగభద్ర దిగువ కాల్వ (ఎల్లెల్సీ) కింద 24 టీఎంసీల నీటి వాటాను ఎమ్మిగనూరు ప్రాంతానికి ఇచ్చి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్న హామీ బుట్టదాఖలైంది. ఖరీఫ్, రబీ సీజన్‌లో ఏటా 1,51,000 ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి. గత అయిదేళ్లలో కేవలం 2,45,300 ఎకరాలకు నీరిచ్చారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# వాస్తవ వాది...

ఎప్పుడో 116 వసంతాల నాటి మాట. ఆ రోజు ఏప్రిల్ 13. అది విశాఖ.

అక్కడే కమలాదేవి జననం. ఎవరీమె అంటే సమాధానం ఎంతైనా ఉంది. మనం తెలుసు కోవాల్సిందీ, తలచుకుని గర్వపడాల్సిందీ ఇంకెంతో. ఎందుకో అంటే- ఆమె విధి రాతను ఎదిరించారు. చేతిరాతతో అధిగమించారు. ఒక క్లిష్ట సందర్భంలో, అదృశ్యశక్తికి ఓ పద్మ అస్త్రాన్ని సంధించారు.

'హింస జేయ దోష, మీశుండు శిక్షించు /ననుచు బెద్దలెల్ల రాడుచుందు/రిట్టి జీవహింస యొనయించు నీకెట్టి / శిక్ష తగునొ నీవె చెప్పు మ దేవా!' అని.

తప్పు/దోషం / నేరం చేసిన వ్యక్తిని దైవం శిక్షిస్తాడంటారు కదా. మరికొంత మందికి ఎటువంటి శిక్ష ఎంత అన్యాయంగా పడుతుందో తెలుసా? ఉన్నట్లుండి విధి విసిరిన కరవాలం అయినవాళ్ల నిండు ప్రాణాల్ని కబళిస్తే, ఆ భావతీవ్రతను ఓ అమాయక హృదయం ఆసాంతం మోయాల్సి వస్తే? అది మాత్రం ఒక జీవాన్ని హింసించినట్లు కాదా దైవమా! మరైతే నీకే 'ది తగిన శిక్ష' అనేది నువ్వే చెప్పాలి' అని అంతరంగ విషాదం. ఆ ప్రశ్నలో లోపలా వెలుపలా మనమంతా చూడాల్సింది ఆ బాధిత ప్రాణి హృదయ వ్యథనే! సూటిగా నిలదీయడం కాదది. తన గుండెఘోషను, ఆక్రోశ సమస్తాన్నీ దైవం ముందు ఉంచి సాగిలపడటం!

భర్త, తనయ, తనయుడు... ముగ్గురూ దూరతీరాలకు శాశ్వతంగా తరలివెళ్లడంతో ఆమె మది క్షోభాగ్నితో తల్లడిల్లింది. అంతటి శోకానికి అక్షరరూపమే ఆ పద్యరచన.

ఆమే రచయిత్రి కమలాదేవి!



కమలాదేవి

తనది పండిత కుటుంబం. పూర్వులంతా విద్వాంసులు. ప్రత్యేకించి కవన రంగాన పేరెన్నిక ఉన్నవారు. కమలాదేవి మాతామహులు బ్రహ్మ సూత్రాలను పద్యరూపాన తెనిగించిన కవియోధులు, అవన్నీ దైవం గురించిన చర్చ పరిణామ రూపాలు.

సూత్రం అంటే స్థూలంగా లక్ష్యం, దారం అని కూడా మరో అర్థం. జీవిత లక్ష్యం, దూరాలను కలిపే బంధం అని మనం నిర్వచనంగా భావించవచ్చు. అటువంటి సంప్రదాయాలకు ప్రమాణ స్వరూపమే బ్రహ్మసూత్రం. జీవన వేదాంతం అనే చెట్టు నుంచి రాలే కుసుమాలను సూత్రబద్ధం చేసి ఉంచే ఏర్పాటు అన్న మాట. ఆ విధమైన మేలిమి రచనలను పద్యాలుగా రూపుదిద్దిన కుటుంబం నుంచి వచ్చినవారు కమలాదేవి.

బాల్యం నుంచీ తాను సృజనశీలి. ఏది చదివినా ఎప్పటికీ గుర్తుండేది. మరపు అనే మాటే ఉండేది కాదు. తెలుగు చదువుకున్నారు. ప్రాచీన తెలుగు. అదే సమయాన ఆంగ్లాన్నీ మొత్తంగా అభ్యసించారు.

పుట్టినింటి పేరు బుద్ధవరపు. మెట్టినింటి నామధేయం బుర్రా. వీటిల్లో బుద్ధి సంబంధ అనుబంధముంది. అందుకేనేమో ఆమెలో అంతంత ప్రవీణత.

సంస్కృతం తనకు కొట్టిన పిండి. ఇతర భాషల్లో సైతం నిపుణత సంతరించుకున్నారు. కమలాదేవి రాసిన పుస్తకాల పేర్లను చూస్తే చాలు – అవి ఎంతటి స్థాయిగలవో, ప్రామాణికమైనవో అవగతమవుతుంది.

1. 'ఛందో హంపి' అనేది రెండు భాగాల కావ్యం (ఇది అప్పట్లోనే విశ్వవిద్యాలయ స్థాయి పాఠ్యపుస్తకం.

2. మందాక్రాంత కవితా స్రవంతి. మరొక రచనాకృతి పేరు, లోపల ఉన్నవన్నీ గంభీర భావవాహినులు.

3. అనుష్టుప్పు. ఇది వేరొక పుస్తకం. ఛందో సూచనగా ప్రశస్తం. అది వృత్త ఛందస్సు కంటే ముందటిది. ఇంకొక గ్రంథం పేరు విస్తారతను ప్రస్ఫుటం చేస్తుంది.

'శ్రీ వైశాఖ వేంకట ప్రభుదయం.' వైశాఖం అనేది ప్రశస్త మాసం. తెలుగు సంవత్సరాలలోనిది. ఆ ప్రాతిపదికన ప్రభూదయం పేరున అక్షరీకరించారు. ఆ మేటి కవయిత్రి.

కవితోపమలు అన్నదీ తన రచనే. నిగమాంతర సంబంధిత కావ్య విశేషం అదంతా. ఇప్పుడు మనం తెలుసుకుంటోంది ఆరు దశాబ్దాల కిందటి ప్రచురణ గురించి. సామగాన ప్రియోదాహరణం.

'సామగాన' పదం వినగానే సామగానలోల మనసిజ లావణ్య ధన్యమూర్ధన్యులు– అనేది తలపు లోనికి రాకమానదు(మహానుభావుల ప్రస్తావన రూపకంగా). 'భాగవత రామాయణ గీతాది శృతిశాస్త్ర పురాణము మర్మము లన్/ శివాది సన్మతముల గూఢములన్/ ముప్పటి ముక్కోటి సురాంతరంగముల భావమ్ముల...' ఇవన్నీ ఇందులో నిక్షిప్తం.


ప్రత్యేకించి తలచుకోవాల్సిన వేరొక గ్రంథం – సుమలత. పేరులో ఉన్నట్లే రచన తీరులోనూ అత్యంత సరళత్వం.

ఇలా ఎన్నో కావ్యాలు వెలయించారు కమలాదేవి. సుమలత పేరును తలపించే 'సుమమాల' అన్నది మరొక ఖండకావ్యం. భావలహరి శీర్షికన వెలయించిన పుస్తకంతోనూ సుప్రసిద్ధులు అయ్యారామె.

పద్య / గద్య కవితల్లో సాటిలేని మేటి. వాటికి పేర్లు పెట్టడంలోనూ నవ్యత, విలక్షణత కనబరచేవారు. ఇవిగో కొన్ని ఉదాహరణలు.

1. తొలకరి (రుతుపవనాల రాకతో కురిసే

# కమలాదేవి



పూజ్య డాక్టర్‌జీ
1889-1940

*'నీవు స్వతంత్రతా గుణపునీతుడవై యనివార్య దాస్య తా*
*జీవిత భావనాపథము చేరక, నీదగు దూరదృష్టిలో*
*కేవల రాజదీప్తి పరికించితివయ్య మహాత్మా, నీదు ప్ర*
*జ్ఞావిభవంబు మామక మనః ప్రసరంబగు గాత కేశవా!'*

(కేశవా, ధవళేశ్వరపు వీరభద్రరావు, జాగృతి, మార్చి 30, 1949)

తొలివాన) జల్లు అన్నా ఇదే. తొలకరి జల్లు.

2. పురిటి పాప (ఎంత సహజత్వమో కదా ఈ నామకరణ సరళిలో)

3. అడవిమల్లె (అడవి మల్లె జీవితం అనేది మనం విన్నదే)

**మునుపు ఒక చలన చిత్ర గీతంలో....**
**సిరిమల్లెలు విచ్చినా, కరిమబ్బులు పట్టినా**
**తొలకరి వలపే నాలో తొందర చేస్తున్నది**
**అడవి మల్లె విచ్చినా, అది సిగలో గుచ్చినా**
**పోతుతీగ కావాలని జాతర చేస్తున్నది**
**దోపిడి చూపుల దాగుడు మూతలు**

అల్లరి అల్లరి పెడుతుంటే... అంటూ కొనసాగుతుంది ఆ పాట. సందర్భం, సారాంశం ఏదైనా – పదప్రయోగ మూలకం అన్నపుడు కమలాదేవి విరచితమైన 'అడవిమల్లె' ఎవరికైనా గుర్తుకు రావాల్సిందే ఏనాటికైనా....

ప్రాంజలి అని వేరొక కవితా శీర్షిక.ప్రాంజలి ప్రభ పేరు విన్నారు కదా మీరు.జ్ఞాన, దైవ సంబంధంగా చూస్తే –

మనిషికి కాంతిని ప్రసాదించేది జ్ఞానం అదే అతడికి / ఆమెకి శోభస్కరం.

జ్ఞానమన్నది తనలోనే ఉంటుంది, తనను ఉద్ధరిస్తుంది, జన్మను చరితార్థం చేస్తుంది.

ప్రసాదకర్త దైవం కనుక మానవుడు అందించేదే ప్రాంజలి. దివ్యకర్మ, యజ్ఞ, తదితర ప్రకరణాలు దీనిలోనే.

కృశాబ్దాము అనే మాటను ప్రయోగించారు ఆ విదుషీమణి. ఆలోచన లోయలకు వెళ్లి తరచి చూడాలేకానీ – ఎంతో భావం, అనంత అర్థం నిండి ఉంది ఇందులో. మేధను పదునుపెట్టే శబ్ద చాతురి.

ఘన జీవితం అని గంభీర పదవిన్యాసాన్నీ ప్రదర్శించారీమె. ఘన అంటే... వేదపాఠ విశేషం, పుస్తక అనువర్తితంగా ప్రసిద్ధి, దట్టమైన, దిటవుగల అనే అర్థాలూ ఉన్నాయి. ఇదే విధమైన దృఢతత్వం కమలాదేవి మాటల్లో, రాతల్లో విస్తృతంగా కనిపిస్తుండేది.

ఇంకా తరచి చూసి, అనుశీలన చేసి చూస్తే... శారదాగమనము అని మరొక కవన శీర్షిక.

ఈ అంశాన్ని 'ఆంధ్ర కవయిత్రులు' గ్రంథం మరింతగా విపులీకరించింది. పూర్వాపదాలన్నింటినీ నిగ్గుతేల్చింది.

**'శ్రీ వాత్సల్య రసానురంజితము, ఆశీర్వాద విన్యాసలీ**
**లావిస్మేరము, లస్మదీయ జయవానైభ్యోదయోత్సు రా**
**జీవమ్ముల్, నను గన్నవారి పరమ స్నేహామృతాపాంగముల్**
**సేవింతున్ మదభీప్సితార్పితకృతి స్వీకార సంసిద్ధిరకిన్**

అని ప్రస్ఫుటీకరించారు. 'సాహితీ రుద్రమ'** అయిన ఆ గ్రంథ రచయిత్రి లక్ష్మీకాంతమ్మ, విశేషించి కమలాదేవి కళాదక్షతను అన్ని

**కవయిత్రిగా కమలాదేవి పద సమ్మేళనం ఎంతగానో శ్రవణ సుందరం, మధుర సమన్వితం. ఆ రచనల గమనం లయాత్మకతను తలపిస్తుంది. కథన చాతురిని మనముందు నిలుపుతుంది.ప్రసన్న గంభీరం, లలిత మనోహరం, శ్రుతి సుభగ పూరితం. ఆమె సాహితీ యాత్రలో మరెన్నో మజిలీలు.**

విధాలుగానూ ప్రస్తుతించారు.

1908లో జన్మించి, 1976లో అస్తమించిన ఆమె ఎంతో పరిణతికి ప్రతీకగా నిలిచారని సాక్షాత్తు గిడుగు వెంకట సీతాపతి కితాబునిచ్చారు. ఆ ఛందో రూపాలన్నీ మన దేశ జాతీయోద్యమ సంబంధిత రచనలు కావడం విశిష్టం. ఏ గీతమైనా, ఏ గేయమైనా, పద్యమైనా, గద్యమైనా జనహితమే మూలాధారంగా కలం కదిలించారు కమలాదేవి.

తన జీవిత అనుభవాలు, సంఘటనల ప్రభావం వల్లనేమో పలు రచనల్లో విషాదం వ్యక్తమయ్యేది. తన కుటుంబీకుల శాశ్వత నిష్క్రమణతో అంతులేని వ్యథకు గురై, ఆ భావనలనే ప్రక్రియలతో వెల్లడించారు.



**జంధ్యాల శరత్‌బాబు**
**సీనియర్ జర్నలిస్ట్**

ఏ పుస్తకం రాసినా, ఎటువంటి శీర్షిక పెట్టినా భావస్ఫురణకే ఆమె ప్రాధాన్యమిచ్చారు. హృదయానుగత పరివేదనను పాఠకలోకం ముందు పరిచారు.

ఇంకా విశేషం, విశిష్టం, ఉదాత్తం, ఉన్నతం, ఆదర్శం ఏమిటంటే... వేద భాగాలను తెలుగులోకి అనువదించే బృహత్తర ప్రక్రియను కమలాదేవి చేపట్టారు.

తెలుగు సాహిత్య చరిత్రను సుసంపన్నం చేశారు. చరిత్రాత్మకతకు అందులో సమధిక ప్రాధాన్యమిచ్చారు. అదే మాదిరిగా కవితాత్మకు కూడా.

కవయిత్రిగా కమలాదేవి పద సమ్మేళనం ఎంతగానో శ్రవణ సుందరం, మధుర సమన్వితం. ఆ రచనల గమనం లయాత్మకతను తలపిస్తుంది. కథన చాతురిని మనముందు నిలుపుతుంది.ప్రసన్న గంభీరం, లలిత మనోహరం, శ్రుతి సుభగ పూరితం. ఆమె సాహితీ యాత్రలో మరెన్నో మజిలీలు.

1. వృత్తాలు, 2. దండకాలు, 3. తరువోజలు ఎన్నో ఆవిష్కరించారు.

మాన వదన అనడంలో, అళిమిథునం అని రాయడంతో అపార చాతురి దర్శించారు. ప్రతీ రచనకీ సామాజిక ప్రయోజనం, హితం ఆధారప్రాయాలని ప్రకటించారు.

కాంక్ష కొలువు అనే పేర్లలో సరళీకృత భావన మధురిమ తొంగిచూస్తుంది. నిద్రాదేవి అని రచన చేయడంలో అంతర్లీనంగా నిర్వేదం ధ్వనిస్తుంది.ఎన్ని రూపచిత్రణలు చేసినా, తనదైన మార్గాన్ని స్పష్ట పరిచారు కమలాదేవి. వైవిధ్యం, నవ రసావిష్క రణలకు ఉదాహరణలుగా నిలిచేవే తన కావ్యాలన్నీ!

పతి మాటే తన బాట కాగ, బంగారు సంతతి, సాహిత్య కళా వినోది యగుచున్, సంగీత సరస్వతియై, సర్వజనాభినందితగుణ....

ఈ అన్నీ రచనా రమణి కమలాదేవికి ఆసాంతం వర్తిస్తాయి.

సాహితీ జగతి రాజిలు రత్నదీపమై...అని మనమూ అభినందన శతాలను సమర్పిద్దాం. ★



# అరుదైన, అసాధారణ, అద్భుత ‘అభ్యర్థి’


ఎన్నికలలో చాలామంది పోటీ చేస్తారు. కొందరు చాలాసార్లు నెగ్గుతారు. చాలామంది అనేకసార్లు ఓడిపోతారు. కానీ ఎన్నికలలో పోటీ చేయడాన్ని ఒక ఉద్యమంగా భావిస్తున్న అరుదైన అభ్యర్థి కె. పద్మరాజన్. ఈయన ‘పోటీ’ తత్త్వం, పోరాట పటిమ చూస్తే ఎవరైనా నోరెళ్లబెట్టక తప్పదు. ఈ 65 ఏళ్ల పెద్దాయన ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలలో 240వ సారి పోటీ చేస్తున్నారు. త్రిశూర్ నియోజక వర్గానికి (తమిళనాడు) మార్చి 28న రెట్టించిన ఉత్సాహంతో తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. పద్మరాజన్ ఎన్నికల పోరాటం 1988లో మొదలయింది.

టైర్లు మరమ్మతు చేసే దుకాణం నడుపుతున్న పద్మరాజన్ ఊరికే పోటీ చేయడంలేదు సుమా! మరి ఎందుకు? మనమంతా ఎన్నికలలో ఓటు వేస్తే చాలు, ప్రజాస్వామ్యానికి బోలెడు సేవ చేసేశాం అనుకుంటాం. కానీ పద్మరాజన్ ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరుడి అసలు సిసలు బాధ్యత పోటీ చేయడమే అంటున్నారు. ఆయన తమిళనాడుకో ఆ మాటకొస్తే దక్షిణ భారతదేశానికో పరిమితం కాకుండా మొత్తం భారతదేశాన్నే తన ఎన్నికల బరిగా భావిస్తారు. అందుకే ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీకూడా ఆయన ఒకసారి పోటీకి దిగారు. దీనికే ఆశ్చర్య పోవద్దు. ఇంకా ఆశ్చర్యపోవలసిన అంశాలు పుష్కలంగా ఉన్నాయి మరి! డాక్టర్ మన్మోహన్ సింగ్ మీద, స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి పైన, ఇటీవల రాహుల్ గాంధీపైన కూడా పద్మరాజన్ పోటీ చేశారు. పోటీ చేయడం, నామినేషన్లు వేయడం, ఓట్లు అడగడం పార్లమెంటుకో, అసెంబ్లీలకో ఆయన పరిమితం చేయలేదు. పంచాయతీ ఎన్నికలను కూడా ఆయన సగౌరవంగా చూస్తారని అర్థమవుతుంది. అక్కడ కూడా పోటీకి వెనుకాడరు. కాబట్టే ఆయన పోటీ చరిత్ర ప్రపంచ చరిత్రలో కనీసం ఒక వాక్యమైనా కావాలి.

ఇన్ని ఎన్నికలలో పోటీ చేసి ఇంతటి అపార అనుభవం గడించిన పద్మరాజన్ గరిష్ఠంగా సాధించిన ఓట్లు 6,273. సేలం ప్రాంతంలో మెట్టూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2011లో పోటీ చేసినప్పుడు ఈ ఓట్లు వచ్చాయి. అన్నట్టు ఆయన ఈ నియోజకవర్గవాసే. ఆయన తాజాగా సమర్పిం

# భుజాలు తడుముకోవడం ఎందుకు ?

ఈ మధ్య కాస్త జాతీయ భావాలతో తీసిన ఒక రచన, ఒక సినిమా, లేదా ఒక నవల కనుక బయటకు వస్తే వెంటనే ‘తక్షణమే నిషేధించాలి’ అంటూ కామ్రేడ్లు ఎర్రజెండాలు పట్టుకుని రోడ్డెక్కుతున్నారు. లేదా వాటికి కళాత్మక విలువలు లేవంటారు. ప్రచార సినిమా అంటారు. ఒక ముద్ర వేసి, వెనక్కి తోసేసే ప్రయత్నం గట్టిగా చేస్తూ ఉంటారు. అదే కేంద్ర ప్రభుత్వం దేనినైనా నిషేధిస్తే అసలు నిషేధం అనే సంస్కృతే అప్రజాస్వామికం అంటూ తత్వాలు పాడతారు. ఇటీవల వచ్చిన కశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ, వీర్ సావర్కర్ ఏ సినిమా అయినా అబద్ధాల పుట్ట అంటూ నిషేధానికి పిలుపునిచ్చారు కామ్రేడ్లు. తాజాగా జేఎన్‌యూ పేరుతో ఒక సినిమా వచ్చింది. ఇది అబద్ధాల పుట్ట వెంటనే నిషేధించాలి అని అది విడుదల కాకుండానే గోల మొదలు పెట్టారు, జేఎన్‌యూలోని ఎస్ఎఫ్ఐ నాయకులు. ఇది సీపీఎం విద్యార్థి విభాగమని తెలిసే ఉంటుంది. ఈ సినిమా గురించి వీసీకి ఫిర్యాదు చేశామని ఎస్ఎఫ్ఐ కార్యదర్శి సాగర్ సంగాల్ చెప్పాడు. 2016 నుంచి జేఎన్‌యూ మీద విష ప్రచారం బాగా ఎక్కువైపోయిందని, మితవాదులు ఈ విశ్వవిద్యాలయం కీర్తిప్రతిష్టల మీద బురద చల్లడం మరీ మితిమీరిందని అతడు అన్నాడు. ఇటీవల విడుదలైన ‘బస్తర్’, ఇప్పుడు విడుదలైన ‘జేఎన్‌యూ’ కూడా అలాంటి చిత్రాలేనని అతడు విశ్లేషించాడు. ఇలాంటి సినిమాలు వస్తుంటే జేఎన్‌యూ విద్యార్థులు మౌన ప్రేక్షకుల మాదిరిగా ఉండిపోరని, పోరాడ తారని ప్రకటించాడు. మొత్తానికి మళ్లీ విశ్వవిద్యా లయాన్ని రంకెలతో గందరగోళ పరచడానికి ఒక కారణం దొరికింది. ఇదంతా మితవాద వర్గ తాత్విక పరాజయానికి నిదర్శనమని పరిశోధక విద్యార్థి హిమాంశు శుక్లా కనిపెట్టాడు. ఇక్కడ వామపక్ష




సంఘాలని ఏమీ చేయలేక బస్తర్, జేఎన్‌యూ వంటి సినిమాలు తీసి వదులుతున్నారని కూడా అతడు కనగొన్నాడు. జనవరి 5,2020న విశ్వవిద్యాలయంలో జరిగిన ఒక ఉదంతం ఆధారంగా ఈ సినిమా చిత్రించారని, అదంతా కట్టుకథ అని

# తేజో మహాలయమని ప్రకటించాలి


తాజ్‌మహల్ మీద మరొకసారి వివాదం తెర మీదకు వచ్చింది. ఆగ్రాలో ఉన్న తాజ్‌మహల్ తేజో మహాలయం అనే హిందూ నిర్మాణం కాబట్టి ఆ విషయాన్ని కోర్టు ప్రకటించాలని కోరుతూ అక్కడే ఒక పిటిషన్ దాఖలయింది. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న ముస్లిం సంప్రదాయాలకు కూడా స్వస్తి పలకాలని కూడా మార్చి 27న దాఖలైన ఆ పిటిషన్‌లో కోరారు. శ్రీభగవాన్ శ్రీతేజో మహాదేవ



సంస్థ, క్షత్రియ శక్తి పీర్ వికాస్ ట్రస్ట్ నాయకుడు, న్యాయవాది అజయ్ ప్రతాప్ సింగ్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఇదే అంశం మీద గతంలో కొన్ని పిటిషన్‌లు దాఖలైనప్పటికి వాటిని కోర్టు కొట్టి వేసింది. 2015లో ఆరుగురు న్యాయవాదులు కలిసి దాఖలు చేసిన పిటిషన్ అలాంటిదే. అది శివాలయమని, కాబట్టి అందులో హారతి, ఇతర పూజాదికాలకు హిందువులకు అవకాశం ఇవ్వాలని వారు ఆ పిటిషన్‌లో కోరారు.

చిన అఫిడవిట్‌లో తన ఆస్తులు కూడా ప్రకటించారు. చేతిలో ఉన్న సొమ్ము మొత్తం రూ. 49,000. బ్యాంకులో ఉన్నది రూ.1,000. 34 గ్రాముల బంగారం కూడా ఉంది.

పద్మరాజన్ పోరాట పటిమను వెల్లడించే కొన్ని తాజా గణాంకాలు చూద్దాం. ఆయన 2019 ఎన్నికలలో వయినాడ్ నియోజకవర్గంలో తలపడ్డారు. వేయికి పైగా ఓట్లు సంపాదించారు. అయితే ఆయన ఎలాంటి ప్రచారం చేయలేదు. ఇక్కడ ఆయన ప్రత్యర్థి రాహుల్ గాంధీ. ఇంతవరకు ఆరుగురు రాష్ట్రపతుల మీద, ఆరుగురు ఉప రాష్ట్రపతుల మీద, నలుగురు ప్రధానులమీద, 17 మంది ముఖ్యమంత్రుల మీద, 15 మంది కేంద్రమంత్రుల మీద, 17మంది రాష్ట్రమంత్రులమీద, అయిదుగురు నటుల మీద పోటీ చేసి దిగ్విజయంగా ఓడిపోయారు పద్మరాజన్. ఈ పోరాట పటిమను లిమ్కా రికార్డుల బుక్ వారు గుర్తించారు. అత్యున్నత అపజయాల అభ్యర్థిగా ప్రశంసాపత్రం బహూకరించారు.



పూజ్య డాక్టర్‌జీ

1889-1940

# ఓంకారంలో ఆలయం



**ఓం**కారమే మనకెంతో పవిత్రం. ఆ అక్షరం ఆకృతితో ఆలయమే నిర్మిస్తే అది ఇంకెంత పవిత్రం! రాజస్తాన్‌లోని పాలి జిల్లాలో ఓం ఆకృతితో ఒక ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ఇలాంటి ఆకృతితో ఒక ఆలయం నిర్మించడం ప్రపంచంలో ఇదే మొదటిసారి. పాలి జిల్లాలోని జాదన్ గ్రామంలో ఈ ఆలయం నిర్మాణంలో ఉంది. దాదాపు మూడు దశాబ్దాల క్రితం నిర్మాణం ప్రారంభమైంది. నిజంగానే ఇదొక అద్భుత నిర్మాణం. మొత్తం 250 ఎకరాలలో ఈ శివాలయ సముదాయం నిర్మిస్తున్నారు. చివరిదశకు వచ్చిన ఈ పనులలో మొత్తం 400 మంది పగులూ రాత్రీ అని లేకుండా శ్రమిస్తున్నారు. ఇందులో 1,008 విగ్రహాలను ప్రతిష్టిస్తారు. 12 జ్యోతిర్లింగాలు కూడా ఇక్కడ కనిపిస్తాయి. 135 అడుగుల ఎత్తయిన ఈ ఆలయం కోసం 2000 స్తంభాలు నిర్మించారు. మొత్తం 108 గదులు ఉంటాయి. మధ్యలో ధోల్‌పూర్ నుంచి తెచ్చిన రాయితో చెక్కిన శివలింగం ప్రతిష్ఠించనున్నారు. ఓం ఆశ్రమ వ్యవస్థాపకులు విశ్వగురు మహా మండలేశ్వర పరమహంస స్వామి మహేశ్వర నందా పూరీజీ మహారాజ్ ఈ గొప్ప ఆలయ నిర్మాణం పనులు చేపట్టారు. ★

చెబుతున్నారు. ఆ రోజు 50 మంది ముఖాలకు ముసుగులు వేసుకుని వచ్చి విద్యార్థుల మీద దాడి చేశారని ఎస్ఎఫ్ఐ ఆరోపణ. ఇటీవల జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికలలో మరొకమారు ఎస్ఎఫ్ఐ కూటమి నెగ్గడం అంటే అది విద్యార్థులకు ఈ సంస్థ మీద ఉన్న నమ్మకానికి నిదర్శనమని మరొక విద్యార్థి నమ్మించాలని చూశాడు. ఇంతకీ ఈ సినిమా జేఎన్‌యూ అంటే జహంగీర్ నేషనల్ యూనివర్సిటీ. దీనికి ఇంత ఉలికి పడుతోంది ఎస్ఎఫ్ఐ. కశ్మీర్‌లో వేర్పాటువాదులను సమర్థించిన ఘనత, భారత్‌ను ముక్కలు ముక్కలు చేస్తామని మొరిగిన ఘనత ఈ విశ్వవిద్యాలయానికి ఉంది. ఒక మారుమూల ప్రాంతం నుంచి వచ్చి జేఎన్‌యూలో చదివిన సౌరభ్ శర్మ అనే విద్యార్థి ఎదుర్కొన్న మానసిక సంఘర్షణ ఆధారంగా జేఎన్‌యూ సినిమా నిర్మించారు. విశ్వవిద్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘం జాతి వ్యతిరేక కార్యకలాపాలు అతడిని బాగా కలతపెడతాయి.

# వీళ్లని ఎందుకు పోటీ చేయనిస్తున్నారు?



**‘ఔ**ను, భారతదేశ దక్షిణ ప్రాంతం ప్రత్యేక దేశంగా ఉండాలన్న నా అభిప్రాయంలో ఎలాంటి మార్పు లేదు. నేను చెప్పింది తప్పు కూడా కాదు’ అంటున్నాడు కర్ణాటక కాంగ్రెస్ నాయకుడు, సిట్టింగ్ ఎంపీ డీకే సురేశ్. మళ్లీ పోటీ చేస్తున్న సురేశ్ సాక్షాత్తు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సోదరుడు. పైగా దక్షిణ భారతదేశం అనే ఆలోచన ఇతడి బుర్రలో ఉన్న విషయం కాదట, చాలామంది ప్రజలే అలా కోరుకుంటున్నారట. ముఖ్యమైన పథకాలకు కేంద్ర నిధులు ఇవ్వకుండా కర్ణాటకను నిర్లక్ష్యం చేస్తోందని మళ్లీ ఆరోపించాడు. బడ్జెట్ సమర్పించినప్పుడు పార్లమెంట్ భవనం ఎదుట నిలబడి ఇతడు అదే ఆరోపణ చేసిన సంగతి గుర్తుండే ఉంటుంది. కర్ణాటక మీద కేంద్రం సవతితల్లి ప్రేమ చూపుతున్నదంటాడు ఈ నాయకుడు. మేకేదాటు, కలాసా, బందూరి పథకాలు కేంద్రం నిధులు ఇవ్వక ఆగిపోయాయయని చెబుతున్నాడు. నిధులన్నీ ఉత్తరభారత ప్రాంతంలో పోసి, దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని ఇతడి అసంబద్ధ ఆరోపణ. ఈ పరిస్థితులలో ప్రత్యేక దేశం కోరడం కంటే మార్గమే లేదని చెబుతున్నాడు. ఇతడు బెంగళూరు రూరల్ లోక్‌సభ స్థానం రామ్ నగర నుంచి పోటీకి ఇప్పటికే నామినేషన్ పత్రాలు దాఖలు చేశాడు.





# లక్ష లక్ష్యంగా...

**20**24 లోక్‌సభ ఎన్నికలను బీజేపీ ప్రత్యేక పోరుగా పరిగణిస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం పార్టీని బలోపేతం చేసే కార్యక్రమం చేపట్టింది. ఆ క్రమంలోనే దేశంలోని వివిధ ప్రాంతీయ పార్టీల నుంచే కాకుండా జాతీయ పార్టీల నుంచి కూడా నాయకులను ఆకర్షించింది. ఇందుకోసం ఒక సంఘాన్ని కూడా నియ మించింది. ఈ సంఘం ఇచ్చిన సమాచారం ప్రకారం ఇప్పటి వరకు దాదాపు 80,000 మంది నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. అంటే వీరంతా ఈ లోక్‌సభ ఎన్నికల ముందు చేరినవారే. ఇందులో జాతీయ స్థాయి నేతల నుంచి జిల్లా స్థాయి నేతల వరకు ఉన్నారు. నిజానికి ఈ సంఘం లక్ష మందిని పార్టీలో చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇంత వరకు 80,000 మందిని చేర్చింది. ఇలా చేరిన వారిలో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రులు అశోక్‌చవాన్, కిరణ్‌కుమార్ రెడ్డి (కాంగ్రెస్) కూడా ఉన్నారు. ఇంకా ప్రముఖులు – రితేశ్ పాండే, సంగీతా ఆజాద్ (బహుజన సమాజ్ పార్టీ) సురేశ్ పచౌరి, జ్యోతి మీర్ధా, అర్జున్ మూధావాడియా, రవనీత్‌సింగ్ బిట్టు, అర్జున్‌సింగ్, వి. వరప్రసాద రావు, సుశీల్ కుమార్ రింకు, శీతల్ అగర్వాల్ వంటివారు ఉన్నారు. కాంగ్రెస్, బీఎస్పీ, ఎస్పీ, వైఎస్ఆర్, టీఎంసీ వంటి పార్టీల నుంచి వీరంతా వచ్చారు. ★

## కథ

ఆ ముగ్గురూ ఎప్పుడూ కలిసి ఉంటారు. కలిసే పనులు చేస్తారు.


టాంకు బండు మీద జనం చాలా ఉన్నరోజుల్లో కాలినడకతో ఒకవైపు నుంచి ఇంకొక వైపు నడుస్తారు. ఐసు క్రీము అమ్ముకునే స్టాలుకు వచ్చి తమకు ఇష్టమయిన ఫ్లవరు తీసుకుని డబ్బు ఇవ్వకుండా తినేస్తారు. పక్కనే ఉన్న మిరపకాయల కొట్టుకుపోయి వాటిని అడగకుండానే దౌర్జన్యంగా దొంగిలించి తిని పైసలు ఇవ్వకుండా ఇంకో కొట్టుకు పోతారు. వారు వస్తున్నారంటే అందరికీ హడలు. అమ్మాయిల వెంబడి పడి వాళ్లని అనరాని మాటలు అని కన్నీళ్లు తెప్పిస్తారు. ఎవరూ అడ్డం రారు. వచ్చినా వారిని తిట్టి, కొట్టి బీభత్సం చేస్తారు. జనం తగ్గేంతవరకూ అలాగే అందరినీ పీడిస్తూ రాజ్యం చేస్తారు. మోటారు సైకిళ్ల మీద ఎక్కి బాగా చప్పుడు చేస్తూ ఒక వైపునుంచి రెండవ వైపు వరకు ఎక్కువ వేగంతో రొదచేస్తూ తిరగడం వారికి ఎంతో ఇష్టమయిన పని. ఒకనాడు ఇద్దరు పోలీసులు ఆ ముగ్గురినీ అరెస్టుచేసి తీసుకుపోయి జైల్లో పెట్టారు.

మరుసటిరోజు వారు తమ ప్రసిద్ధ న్యాయవాది ద్వారా బెయిల్ పిటిషను వేయించారు. కోర్టులో వారి బెయిల్‌కు. 10 లక్షల రూపాయలుగా న్యాయమూర్తి నిర్ధారించారు. ఆ మొత్తాన్ని చెల్లించి వారు బయటపడ్డారు. ఆ మరునాడు తమను అరెస్టు చేసిన పోలీసుల ఇండ్లపై దాడి చేసి వారినీ, వారి పిల్లలనూ చంపి, పోలీసుల భార్యలను చెరచి పారిపోయారు.

తెల్లవారి ఇద్దరి శవాలు దొరికాయి. వాళ్ల తలలు, కాళ్లూ,చేతులూ నరికి ఉన్నాయి. మొండాలు టాంక్ బండు మీద మధ్యలో కనపడ్డాయి. మూడో వాడు ఇంగ్లండుకు పారిపోయాడని వార్తలు వచ్చాయి. వెతికితే తేలింది ఏమిటంటే... వాడు ఇంగ్లండులో దాక్కున్నాడని. సాధారణంగా భారతదేశానికి వ్యతిరేకంగా రాసి మాంచెస్టర్ గార్డియన్ లాంటి పత్రికలు ఆ ముగ్గురు నేరస్తులకు సానుభూతి చూపిస్తూ పోలీసులను విమర్శించారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం తగ్గి పోతూ అరాచకం పెరిగిపోతున్న దని అభిప్రాయపడ్డారు.


రక్ మంచం మీద పడుకుని చూరు వైపు చూస్తున్నాడు. వాసాలు కనిపించే చూరు అయితే వాసాలు లెక్కపెడుతున్నాడని మనం అనుకోవచ్చు. అతని గది రెండవ అంతస్తుపై ఉన్నది. విశాలమయిన గది. ఎత్తయిన ఆరు గోడలు. రెండు గోడలా మీద నేలనుండి చూరు వైపు వరకు ఎత్తుగా రెండు గవాక్షాలు ఉన్నాయి. గవాక్షాల నుండి చూస్తే పెద్ద తోట కనిపిస్తుంది. ఆ తోటలో పూల, పండ్ల చెట్లూ, నీటి ఫౌంటేన్లు, అందమయిన కాలినడకలూ కనిపిస్తాయి. మిగిలిన నాలుగు గోడలూ ఇంటివైపు, ఒకగోడమీద ఖరీదయిన చిత్రం ఉన్నది. ఒక గోడపై ఎత్తయిన అక్వేరియం, ఇంకో గోడపై నేలనుండి చూరు వరకు ఖరీదయిన తెల్లని చలువరాతి రాళ్లు పరచి ఉన్నాయి. మధ్యలో నల్లని చలవరాతి శిల్పం. చివరి గోడమీద నేలనుండి చూరు వరకు ఇటలీ నుండి దిగుమతి చేసుకున్న జకరంద చెట్టు పలకలు.

ఆ గదిని సృష్టించిన ఆర్కిటెక్టు నరక్ తండ్రి మహీప్రావు. ఆయనకు భార్య జలంధరి వైపు నుంచి కోట్ల ఆస్తి వచ్చింది. తండ్రి ఆస్తితో కలిపి రెండింతలు. వారు చేయని వ్యాపారం లేదు. వారు అమ్మని



సరకులేదు. ప్రొహిబిషను ఉన్నప్పుడు సారా అమ్మి కోట్లు ఆర్జించాడు మహీప్రావు. స్కూలు పిల్లలకు డ్రగ్గులు అమ్మి కోట్లు ఆర్జించాడు. డబ్బు అప్పుకు ఇచ్చి లక్షల మంది ఆస్తులను హరించి కోట్లు ఆర్జిందాడు. ఆయన మకుటం లేని మహారాజు.

ఆయన ప్రజలు ఆయన చెప్పిన నాయకునికి వేస్తారు వోటు. ఆయనకు డబ్బు పరంగా కానీ, నీతిపరంగా కాని బాకీ ఉన్న నాయకులు ఇరవైకి దాటి పోతారు సులువుగా. ఆయన ముఖ్యమంత్రు లను, మంత్రులను చేయించాడు. ఆయన ఇచ్చిన డబ్బుతో చదువుకుని డిగ్రీలు ఆర్జించి, గొప్ప పదవుల్లో ఉన్న ఇంజనీర్లు, డాక్టర్లు, న్యాయవాదులు, పాత్రి కేయులు, రేడియో, టీవీ రంగాలలో పనిచేసేవారూ


పూజ్య డాక్టర్‌జీ
1889-1940


అన్ని జిల్లాలలో, పరిసర రాష్ట్రాలలో ఉన్నారు. ఆయన ఇచ్చిన డబ్బుతో స్కూళ్లు, హాస్పిటళ్లు దేవాలయాలు కట్టించారు.

జలంధరి మహీష్రావు దంపతులకు నలుగురు సంతానం. మొదటి ఇద్దరు అమ్మాయిలు సరమ, కద్రువ. ఇద్దరు కొడుకులు జరాసంధ్, నరక్.

సరమ, కద్రువల వివాహాలు వారి తండ్రితో పనిచేసే భైరవరావు, తక్షక రావులతో అయింది.

# ద్రోహాత్మకం

డా. నెల్లుట్ల నవీన్‌చంద్ర



మామగారి నీతిని నూటికి నూరుపాళ్లు ఒప్పుకోపోవడమేకాక, దానిని అమలు పరచడంలో అధినేతలు అయ్యారు. జరాసంధి తండ్రి అడుగు జాడల్లో జీవిస్తున్న సొంత అభిప్రాయాలు లేని వ్యక్తి.

నరక్‌కి 19 దాటి ఇరవై వచ్చాయి. ఇంటికి దగ్గరలోనే ఉన్న కాలేజీలో రెండవ ఏడులో ఉన్నాడు. చదువులో కాని, వ్యాయామ రంగంలోకాని, కళారంగంలో కాని నిష్ణాతుడు కాకున్నా కొన్ని విద్యేతర రంగాలలో పట్టభద్రుడు కాకపోవడమేకాక ఎంఫిల్ కూడా తెచ్చుకున్నాడు. కాలేజీ గేటు నుంచి ముఖ్య భవనం వరకు రోజూ తన మోటారును 70 కిలోమీటర్ల వేగం తో జుంయి మనీ డ్రైవు చేస్తూ అందరినీ భయపెట్టడం లో 100 కి 100 మార్కులు తెచ్చుకున్నాడు. అమ్మాయిల కొంగులను లాగడం, వాళ్ల ముందు బూతులు మాట్లాడడం, మగపిల్లలతో గిల్లికజ్జాలు పెట్టుకుని వారిని చావ బాదడం వాటిల్లో ఘనుడ య్యాడు.

అలాంటి నరక్ చూరువైపు చూస్తున్నాడు. దృష్టిమరల్చి ఆరు గోడలవైపు చూద్దం మొదలు పెట్టాడు. అతని కోపానికి గురి అయి పగిలిన ఆక్వేరియంను రెండు సార్లు కట్టించాల్సి వచ్చింది. జకరంద గోడను నిప్పుతో కాల్చాడు ఒకసారి. చలవరాతి గోడకు ప్రతి ఏడూ రిపేర్లే.

ఏమి నష్టం వచ్చినా జలంధరి కొడుకును వెనకేసుకు వచ్చి ఆదుకొనేది. చిన్నప్పటిని నుంచీ క్రమశిక్షణ లేకపోవడంతో "మొక్కయి వంగనిది మానయి వంగుతుందా" అన్న సామెత ప్రకారం నరక్ దుర్మార్గం ఏళ్లు మీద పడుతున్నకొద్దీ మించుతూనే వచ్చింది. ఇక ఆ తల్లి. ఇంటిని నాశనం చేసినా అదుపులో పెట్టనిది బయట ఎక్కడయిన నష్టం జరిగితే మాత్రం కొడుకును అదుపులో పెట్టు కుంటుందా?

సరమకు ఒక అందమయిన ఖరీదయిన చిన్న కుక్క ఉండేది. పదేళ్లప్పుడు దానిని పైకి ఎగురవేసి ఎండాకాలంలో వేడెక్కిన సిమెంటు మీద పడి కాలు విరిగిపోతే నవ్వుతూ చూస్తున్న నరక్‌ను ఎవ్వరూ ఏమీ అనలేదు. నరమ గారాబంగా ఇంకో కుక్ కావాలని ఏడిస్తే మహీష్రావు బిడ్డ కోరికను తీర్చారు.

పదిహేనేళ్లప్పుడు పనిమనిషి 13 ఏళ్ల కూతురిని బలాత్కారిస్తే నరక్‌ని తప్పున్న వారు ఆ కుటుంబంలో ఎవరూ లేరు.

డబ్బు ఇచ్చి, మాట సహాయం చేసి, వాళ్ల బంధువులకు, మిత్రులకూ ఉద్యోగాలిచ్చి, పెళ్లిళ్లకు ఖర్చులు పెట్టుకుని,తాగుడికి, డ్రగ్గులకీ అలవాటు చేయించి ఆ ఇద్దరినీ తన వశం చేసుకున్నాడు నరక్. వాడు ఎంత చెపితే అంతా ఆ ఇద్దరికీ.

వారిలో ఒకడు చండుడు. అతని తండ్రి తాగుబోతు, పెద్దకుటుంబం. ఊరవతల గుడిసెలో ఉంటారు. బడికి పోలేదు. తండ్రి తాగివచ్చి బాగా కొట్టేవాడు చండుణ్ణి. అతని తల్లినీ, చిన్న పిల్లల్లనూ. ఈ క్రౌర్యం చూసి అతనికి ప్రపంచం మీదా, తోటిమానవుని మీదా నమ్మకం లేక, తనపై తనకు నమ్మకం లేక ఇతరులను హింస పెట్టేవాడు. నరక్ అంటే విశ్వాసం ఇతరులంటే అపనమ్మకమూ ఏర్పడిపోయాయి అతనికి.

రెండవ వాడు సింహన్న. అతను మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చాడు. అతని తండ్రి వ్యభిచారం చేసే ఆడవాళ్లకు ఏజంటుగా డబ్బు సంపాదించేవాడు. డ్రగ్గులను అమ్మి కొంత సంపాదించేవాడు. అప్పులు తీసుకుని ఎగ్గొట్టేవాడు. తోటి మనిషిని ఎన్ని విధాల మోసం చేయాలో అన్నీ చేసేవాడు. కొడుక్కు మోసం చేయడం నేర్పించాడు. అతను ఆ పనిముట్టుతో జీవితం గడపేవాడు.

నరక్ ఒక రాత్రి వ్యభిచారం చేస్తూ తిరుగుతున్నప్పుడు సింహాన్ని కలిసాడు. ఒకనాడు చీట్లపేక ఆడుతూ చంద్రుణ్ణి కలిసాడు. తర్వాత వాళ్ల స్నేహం పెరిగిపోయింది. నరక్ ఇంట్లో ఉండడమే అరుదు. ముఖ్యంగా రాత్రుళ్లు. మిగిలిన ఇద్దరూ నిశాచరులే కనుక వారి స్నేహం పెరగడంలో ఆశ్చర్యం లేదు. ఆ ముగ్గురు కలిసి చేయని అత్యాచారం లేదు.

తల్లి గాంధారి ప్రేమ నరక్ దుర్మార్గాలు పెరగ డానికి దోహదపడింది. ఆమె పెంపకంలో మంచి చెడులు ఏమిటో తెలియకుండా, ఇతరులకు ఎంత హాని జరిగినా తనకు నచ్చిందే చేసుకుపోయే కాఠిన్యత అలవడింది నరక్‌కు. తోటివారికి సహాయం చేయడంలో ఉన్న ఆనందం తెలియకుండా పెరిగాడు. 20 ఏళ్లు అంధకారంలో పెరిగిన అతనికి తల్లితండ్రులను ఎలా తన వైపుకు తిప్పుకోవాలో, తనను దండించకుండా తన తప్పులను ఎలా కప్పిపుచ్చుకోవాలో నేర్చుకుని, నేరం తర్వాత పెద్ద నేరం చేసి, తప్పించుకుని, ఒక పైశాచిక ఆనందం పొందడంలో దురంధరుడయ్యాడు.

పొద్దున్న పదిన్నర అయినా నరక్ పక్కలో

పడుకుని చూరు వైపు చూస్తున్నాడు. అనాటి ప్రోగ్రాము ఏమిటో ఆ ముగ్గురూ నిర్ణయించుకున్నారు. ఆ నిర్ణయము అతడు దేశం వదిలే స్థితికి దారి తీస్తుందని అతను ఊహించలేదు. తన ఇద్దరు స్నేహితులను కోల్పోతానని కూడా ఊహించలేదు.

* * *

తర్వాత సమాజంలో ఈ సంఘటనలపై చర్చ జరిగింది. పత్రికలూ, రేడియోలు, టీవీలూ, సామాజిక మాధ్యమాలలో తీవ్ర చర్చలు జరిగాయి.

డబ్బులేని ఇద్దరు నేరస్తులు తలలూ, చేతులూ, కాళ్లూ కోల్పోయి అధ్వానంగా చనిపోయారు. డబ్బున్నవాడు ఇంగ్లండుకు పారిపోయి రాజాలాగా బతుకు తున్నాడు. న్యాయం పేదవారికి ఒకటీ, ధనవంతులకు ఒకటీ.

ధనవంతులు పిల్లలను పెంచే పద్ధతిలో చిన్నప్పటి నుంచీ క్రమశిక్షణ లేకపోవడం వల్ల పిల్లలు నేరస్తులుగా తయారై సంఘంలో అల్లకల్లోలం కలిగిస్తారని ఒక వాదం బాగా పుంజుకుంది. నరక్ లాంటి వారి నేరాలలో తల్లి దండ్రులకు కూడా బాధ్యత ఉందనీ వారిని, శిక్షించాలని చాలా మంది వీధుల్లో నినాదాలు చేస్తూ బందులు చేసారు. స్కూళ్లను, ఆస్పత్రులను, దేవాలయాలను, కర్మాగారాలను కట్టించిన మహీప్రావు– అతన్ని శిక్షించడం సమాజానికి చెడు చేస్తుంది కాని శుభం కలిగించదని చాలా పత్రికలు రాసాయి.ఆయనకు సానుభూతి చూపిస్తూ రేడియో, టీవీల్లో ఎందరో మాట్లాడారు.

ఆ ఇద్దరినీ చంపింది ఎవరు? అనే ప్రశ్న వచ్చింది. దానికి జవాబు లేదని వెంటనే నిర్ధారమయింది. ఈ అసంగ్ధత ఇంకొక చర్చకు దారితీసింది. ఈ పోలీసు వారుండి చేసేదేమిటి? అనే ప్రశ్నకు తావు ఇచ్చింది. తమ వాళ్లిద్దరూ చనిపోతే వీరికి చీమ కుట్టినట్లు కూడా అనిపించడం లేదని కొందరు అన్నారు. ఇక్కడ అందరూ బాధితులే అని చాలామంది వాపోయారు. పోలీసులు, ప్రజలు, బీదలు.. అందరూ బాధితులే. కేవలం ధనవంతులు అన్నిటి నుంచీ పారిపోతారు. ఇదీ ఘోరమయిన అన్యాయం అని చాలా మందికి నిజం అని అనిపించింది.

ఆ ఇద్దరినీ చంపింది ఎవరు? అనే ప్రశ్న వచ్చింది. దానికి జవాబు లేదని వెంటనే నిర్ధారమయింది. ఈ అసంగ్ధత ఇంకొక చర్చకు దారితీసింది. ఈ పోలీసు వారుండి చేసేదేమిటి? అనే ప్రశ్నకు తావు ఇచ్చింది. తమ వాళ్లిద్దరూ చనిపోతే వీరికి చీమ కుట్టినట్లు కూడా కనిపించడం లేదని కొందరు అన్నారు. ఇక్కడ అందరూ బాధితులే అని చాలామంది వాపోయారు. పోలీసులు, ప్రజలు, బీదలు.. అందరూ బాధితులే.

“ఈ జరుగుతున్న ఘటనల్లో మీ కుటుంబం కేంద్రంగా ఉండడం మీకు బాధాకరంగా ఉన్నది కదా!”అని ఒక టీవీ షోలో యాంకరూ, స్నేహితురాలు దితి అడిగింది జలంధిరిని.

“నీకు తెలియదు దితీ ఎంత బాధ మనస్సులో పెట్టుకుని ఈ ఇంటర్వ్యూ కొచ్చానో!”

“చిన్నప్పటినుండీ క్రమశిక్షణ లేకుండా పెరిగారు అన్న ఆరోపణ పై మీ అభిప్రాయం చెప్పండి.”

“అవన్నీ అబద్దాలు. మా వారు చేసే సంఘ అభ్యుదయ కార్యక్రమాల్లో మా పిల్లలూ, వారి కుటుంబాలూ పాల్గొంటాయి. మా కోడలూ, మా కూతుళ్లు ఎన్నో మహిళా ఉద్ధరణ సంఘాల్లో మామూలు కార్యకర్తలుగా రోజు, రాత్రి అనకుండా దీక్షగా పని చేస్తారు. అలాగే మాకొడుకులూ, అల్లుళ్లూనూ!”

“మీ చిన్న అబ్బాయి నరక్ ఇప్పుడు ఇంగ్లండులో ఉన్నది నిజమేనా?”

“చెడు సావాసాలు చేసి ఈ నేరాల్లో ఇరుక్కుపోయాడు. ఈ దేశంలో ఉంటే తనకు గతిలేదని స్నేహితుల సహాయంతో బయటకు వెళ్లిపోయాడు. వాడు లేకపోవడం ఎంత వెలితో నీకు అర్థం కాదా దితీ?”

“అతనితో పాటు మిమ్మల్ని కూడా శిక్షించాలని అడుగుతున్న వారికి మీ జవాబు ఏమిటి?”

“మా పిల్లలను మా ఇష్టం వచ్చినట్లు పెంచుకుంటాం. మధ్యలో మీరు ఎవరు జోక్యం కలిగించుకోడానికి.. అని నా సమాధానం.”

“ఇదండీ నిజం”, అని యాంకరు ఇంటర్వ్యూ ఆపేసింది.

ఈ ఇంటర్వ్యూ ప్రసిద్ధి కెక్కింది ప్రపంచమంతా. ఒక పూనా పాత్రికేయుడు ఇలా సమీక్షించారు: “ప్రస్తుతం దేశంలో జరుగుతున్న అత్యాచారాలకు కారణం కుటుంబ క్రమశిక్షణ లోపమే అని గొంతెత్తి చాటుతున్నది ఈ తల్లి అసందర్భ ప్రేలాపన.”

కోల్ కత్తా రేడియో సమీక్ష కర్త ఇలా రాసారు: “ఇంతవరకు మంచి మాటలు విననిది కేవలం యువతయే అనుకున్నాం. ఇప్పుడు తేలిపోయింది తల్లిదండ్రులు కూడా దోషులే అని. కృతక ప్రేమ చూపి సంఘానికి హాని చేస్తున్నది పెద్ద తరం అనీ. ఈ ద్యోతకం మనందరికీ కనువిప్పు కలిగించాలి. మన చట్టాలు మారాలి.”


ఒక ప్రసిద్ధ న్యాయమూర్తి ఇలా అన్నారు: “మనమందరమూ వ్యక్తులమన్నది నిజం. కాని మనం ఒక సంఘ సభ్యులం కూడా ఒక్కొక సారి సంఘం మంచి కోసం మన వ్యక్తిత్వాన్ని వదులుకోవాల్సి వస్తుంది. తమ ఇష్టం వచ్చినట్లు చేసే అధికారం వ్యక్తులకు లేదు. విశృంఖల స్వాతంత్ర్యం ఏ న్యాయ చట్టంలో లేదు. కోర్టులూ, జైళ్లూ, పోలీసులూ ఉన్నది శాంతిభద్రతలను కాపాడడానికి, వ్యక్తి స్వేచ్ఛకు ప్రాముఖ్యత ఇచ్చిన దేశాలలో కూడా కోర్టులూ, జైళ్లూ, పోలీసులూ ఉన్నాయి. ఎవరికీ తమ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించే హక్కు లేదు. అది అరాచకత్వానికి, సంఘవినాశనానికి దారి తీస్తుంది.”

“నేరం ఉధృతంగా ప్రబలిపోతున్న ఈ కాలంలో, ఈ దేశంలో న్యాయ చట్టాలను తు.చ.తప్పకుండా అమలు పరచాలి. ఈ నేరాలను తగ్గించడానికి అందరూ కంకణం కట్టుకోవాలి. “స్వంత లాభం కొంత మానుకుని పొరుగువాడికి తోడుపడవోయ్” అన్న ఆ మహాకవి మాటలు నూరుపాళ్లు అనుసరించాలి.” అని ఒక ప్రముఖ కవయిత్రి రాశారు. ★




వచ్చేవారం కథ..
**జ్ఞాపకాల జాడలు**
– కన్నెగంటి అనసూయ




శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది & శ్రీరామనవమి
శుభాకాంక్షలు
NEHA JEWELLERS
916 Hall marked Gold & Certified Daimond Jewellery
D.NAGASEKHAR
9848982127
# 1-8-702/35, Windsor Plaza,
Veg-Market, Nallakunta, Hyderabad - 44
Phone : 8330942127
email : sekhardn@yahoo.com




**కొత్త సంవత్సరంలో త్రైమాసికం పూర్తయ్యింది. ఈ మూడు నెలల్లో ఏకంగా 83 సినిమాలు థియేటర్లలో సందడి చేస్తే అందులో పది అనువాద చిత్రాలు ఉన్నాయి. ఫిబ్రవరి, మార్చి నెలలో రాశి పరంగా బాగున్నా... వాసి అంతగా లేదు. అయితే మార్చి నెలాఖరులో వచ్చిన 'టిల్లు స్క్వేర్' ఘన విజయం సాధించి, సమ్మర్ సీజన్‌కు శుభారంభం పలికింది.**

# తెలుగు సినిమా త్రైమాసిక ఫలితాలు!



జనవరి, ఫిబ్రవరిని మించి మార్చి నెలలో అత్యధికంగా 35 సినిమాలు విడుదలయ్యాయి. అందులో ఐదు డబ్బింగ్ మూవీస్. మార్చిలో ఐదు వారాంతాలు ఉండటమే ఇన్ని సినిమాల విడుదలకు ప్రధాన కారణం. పైగా పెద్ద చిత్రాలేవీ ఈ నెలలో విడుదల కాకపోవడంతో మీడియం, స్మాల్ బడ్జెట్ చిత్రాలు థియేటర్లకు క్యూ కట్టాయి. ఈ 35 చిత్రాలలో లాభాలను గడించింది ఒకే ఒక్క 'టిల్లు స్క్వేర్'. అది మొదటి నాలుగు రోజుల్లో రూ. 78 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసిందని దర్శక నిర్మాతలు చెబుతున్నారు. మార్చి మొదటి వారాంతంలో వరుణ్ తేజ్ 'ఆపరేషన్ వాలెంటైన్' వచ్చింది. పాకిస్థాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత వైమానిక దళాలు చేసిన ఎయిర్ స్ట్రయిక్ నేపథ్యంలో ఈ సినిమా రూపుదిద్దుకుంది. కానీ సాధారణ ప్రేక్షకులతో పాటు మెగాభిమానులనూ ఇది నిరాశకు గురిచేసింది. చిత్రం ఏమంటే... ఇదే నేపథ్యంలో జనవరిలో వచ్చిన హిందీ సినిమా 'ఫైటర్' సైతం విజయం సాధించలేదు.

మార్చి రెండోవారాంతంలో విశ్వక్ సేన్ 'గామి' విడుదలైంది. దాదాపు ఆరేడు సంవత్సరాల తర్వాత ఈ సినిమా వెలుగు చూసింది. వైవిధ్యమైన కథతో తెరకెక్కిన ఈ సినిమాలో వి.ఎఫ్.ఎక్స్.కూ అధిక ప్రాధాన్యం ఉంది. ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకున్నా... సాధారణ ప్రేక్షకుడిని మెప్పించలేకపోయింది. ఇక గోపీచంద్ 'భీమా' రొటీన్ యాక్షన్ డ్రామా కేటగిరిలో చేరిపోయింది. మూడో వారాంతంలో వచ్చిన 'రజాకార్' మూవీ చెప్పుకోదగ్గది. నిజాం నియంతృత్వ పాలనలో రజాకార్లు చేసిన అకృత్యాలకు ఇది వెండితెర రూపం. సినిమా విడుదలకు ముందు చక్కని బజ్‌ను ఈ మూవీ క్రియేట్ చేసింది. అయితే... ఆ తర్వాత ఆశించిన స్థాయిలో ఇది విజయాన్ని అందుకోలేదు. హిందువులలో ఓ వర్గం మాత్రం థియేటర్‌కు వెళ్లి ఈ సినిమాను చూసి మేకర్స్ ను అభినందించారు. నాలుగో వారంలో వచ్చిన 'ఓం భీమ్ బుష్' రొటీన్ హారర్ డ్రామా కావడంతో జనాలను ఆకట్టుకోలేకపోయింది. ఈ నెలలో వచ్చిన అనువాద చిత్రాలలో 'ప్రేమలు' పర్వాలేదనిపించింది. 'గోట్ లైఫ్, అమెజాన్ కోబ్రా, గాడ్జిల్లా అండ్ కాంగ్' చిత్రాలు మెప్పించలేకపోయాయి. నిస్తేజంగా మారిపోయిన మార్చి నెలలో చిత్రసీమకు కొత్త ఊపిరి ఇచ్చిన సినిమా 'టిల్లు స్క్వేర్'. గతంలో వచ్చిన 'డీజే టిల్లు'కు సీక్వెల్ గా వచ్చిన ఈ సినిమాను మల్లిక్ రామ్ డైరెక్ట్ చేశాడు. సితార ఎంటర్ టైన్ మెంట్స్ నిర్మించింది. తొలి భాగంలో నేహాశెట్టి హీరోయిన్‌గా నటించగా, ఇందులో అనుపమా పరమేశ్వరన్ చేసింది. రెండు భాగాలకూ విశేష ఆదరణ లభించడంతో ఇప్పుడు 'టిల్లు క్యూబ్' పేరుతో మూడో భాగాన్ని నిర్మించబోతున్నారు.


ఓవర్ ఆల్ గా ఫస్ట్ క్వార్టర్ విషయానికి వస్తే... జనవరిలో 21 సినిమాలు, ఫిబ్రవరిలో 27 సినిమాలు విడుదలయ్యాయి. 'సర్కారు నౌకరి' మూవీతో ఆ ఏడాది మొదలైంది. సింగర్ సునీత కుమారుడు ఆకాశ్ గోపరాజు హీరోగా పరిచయం అయిన ఈ సినిమా ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. సంక్రాంతి బరిలో నిలిచిన చిత్రాలలో 'హను-మాన్' విజయకేతనం ఎగరేసింది. అదే సమయంలో అయోధ్య రామమందిరంలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ జరగడం ఈ సినిమాకు పరోక్షంగా ఉపయోగపడింది. మహేశ్ బాబు, త్రివిక్రమ్ కాంబోలో వచ్చిన 'గుంటూరు కారం' స్టార్ ఇమేజ్ కారణంగా మాస్‌ను ఆకట్టుకుంది. నాగార్జున 'నా సామిరంగ' పర్వాలేదని పిస్తే, వెంకటేశ్ 'సైంధవ్' పరాజయం పాలైంది. ఈ నెల ద్వితీయార్థంలో వచ్చిన మిగిలిన సినిమాలేవీ ప్రేక్షకులను మెప్పించలేదు. ధనుష్ నటించిన అనువాద చిత్రం 'కెప్టెన్ మిల్లర్' తెలుగులో రెండు వారాల ఆలస్యంగా విడుదలైనా ఆడియన్స్ దీనిపై విముఖత చూపారు.

ఇక ఫిబ్రవరిలో 27 సినిమాలు వస్తే... ఏ ఒక్క చిత్రం కూడా హిట్ టాక్ తెచ్చుకోలేదు. ఈ నెల తొలి వారాంతంలో ఏకంగా తొమ్మిది సినిమాలు వచ్చాయి. అన్నీ స్ట్రయిట్ మూవీసే. అందులో 'అంబాజీ పేట మ్యారేజి బ్యాండ్' మాత్రమే కాస్తంత గుర్తింపు తెచ్చుకుంది. హీరో సుహాస్, అతని అక్కగా నటించిన శరణ్య ప్రదీప్‌కు మంచి మార్కులు పడ్డాయి. ఆ వెనుక వచ్చిన రవితేజ 'ఈగిల్', సందీప్ కిషన్ 'ఊరుపేరు భైరవకోన' ఇవేవీ ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయాయి. రజనీకాంత్ కీలక పాత్ర పోషించిన 'లాల్ సలామ్' సైతం పరాజయం పాలైంది. నెలాఖరులో వచ్చిన 'సుందరం మాస్టర్' థియేటర్లలో కంటే... ఓటీటీలో కాస్తంత ఆదరణ పొందింది. డబ్బింగ్ సినిమాలు 'ట్రూ లవర్, భ్రమయుగం' తెలుగులో పరాజయం పాలయ్యాయి. ఆ రకంగా ఫిబ్రవరి నెల మేకర్స్ ను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో కొన్ని రాజకీయ చిత్రాలు కూడా ఈ మూడు నెలల్లో విడుదల అయ్యాయి. "యాత్ర -2, రాజధాని ఫైల్స్, మా వూరి రాజా రెడ్డి, వ్యూహం" ఈ కోవకు చెందినవి. కానీ వీటిని జనం తిరస్కరించారు. ఈ నేపథ్యంలోనే త్వరలో 'ప్రతినిధి -2' సినిమా రాబోతోంది.

మొత్తంగా ఈ మూడు నెలల్లో వచ్చిన సినిమాలను ఎనలైజ్ చేస్తే... సంక్రాంతి సీజన్ తర్వాత థియేటర్లు కాస్తంత కళకళలాడింది మొన్న వచ్చిన 'టిల్లు స్క్వేర్'తోనే! ఇదే ఊపును ఏప్రిల్ 5న రాబోతున్న విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్' కొనసాగిస్తుందేమో చూడాలి.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**





పూజ్య డాక్టర్‌జీ
1889-1940

తెలుగుతేజం, భారత టేబుల్ టెన్నిస్ దిగ్గజం ఆచంట శరత్‌కమల్‌కు అరుదైన గౌరవం దక్కింది. నాలుగు పదుల వయసులో భారత పతాకధారిగా అవకాశం లభించింది.

# భారత 'పతాకధారి' ఆచంట శరత్‌కమల్

ప్రపంచ క్రీడల పండుగ ఒలింపిక్స్‌లో తమతమ జాతీయజట్లకు పతాకధారిగా వ్యవహరించే అరుదైన అవకాశం అతికొద్దిమంది క్రీడాకారులకు మాత్రమే దక్కుతుంది. పారిస్ వేదికగా జులై 26న ప్రారంభంకానున్న 2024 ఒలింపిక్స్ లో పాల్గొనే భారత బృందానికి తెలుగు వెలుగు, టీటీ దిగ్గజం శరత్ కమల్ పతాకధారిగా వ్యవహరిస్తాడని భారత ఒలింపిక్ సంఘం ప్రకటించింది.

**భారత టేబుల్ టెన్నిస్ కు చిరునామా...**

ఒక్కో ఆటతో ఒక్కో ఆటగాడి పేరు చిరునామాగా మారడం క్రీడారంగంలో మామూలు విషయమే. ఫుట్‌బాల్ అంటే సునీల్ ఛెత్రీ, చదరంగం–విశ్వనాథన్ ఆనంద్, క్రికెట్– సచిన్ టెండుల్కర్, టెన్నిస్–రోహన్ బొపన్న, బ్యాడ్మింటన్– పీవీ సింధు, అథ్లెటిక్స్ అంటే నీరజ్ చోప్రా ఎలానో..టేబుల్ టెన్నిస్ అనగానే ం ఆచంట శరత్ కమల్ పేరు వినిపిస్తుంది.

ఆచంట శరత్ కమల్ టేబుల్ టెన్నిస్ చరిత్రలో అత్యధికంగా తొమ్మిదిసార్లు జాతీయ టైటిల్ నెగ్గినా, ప్రపంచ స్థాయిలో 36వ ర్యాంకులో నిలిచినా, గత రెండుదశాబ్దాల కాలంలో ఐదుసార్లు ఒలింపిక్స్‌కు అర్హత సాధించినా...ఈ తెలుగుతేజం గురించి.. తెలుగురాష్ట్రాల క్రీడాభిమానులకు తెలిసింది చాలా తక్కువే.

రాజమహేంద్రవరంలో జన్మించి, చెన్నై నగరాన్ని నివాసంగా చేసుకొని టేబుల్ టెన్నిస్ క్రీడలో ఘనమైన ఎన్నో రికార్డులు సాధించాడు.

**టీటీనే ఊపిరిగా......**

1982 ఆసియాక్రీడలకు భారత్ ఆతిథ్యమిస్తున్న సమయంలో జన్మించిన అతను టేబుల్ టెన్నిస్‌ను జీవితంగా మార్చుకొని, దానికే అంకితమయ్యాడు. చైనా,జపాన్, హాంకాంగ్, కొరియా, ఫ్రాన్స్, నైజీరియా, ఇంగ్లండ్ లాంటి దేశాల ఆధిపత్యం ఉన్న టీటీలో కేవలం తన ఆటతీరుతోనే భారత్‌కు ఓ గుర్తింపు తెచ్చిన మొనగాడు.

జాతీయ, అంతర్జాతీయంగా నిలకడగా రాణిస్తూ టీటీకే చిరునామాగా నిలిచాడు. తెలుగురాష్ట్రాలలో టీటీకి అంతంత మాత్రం ఆదరణ, ప్రోత్సాహం ఉండడంతో.. పొరుగురాష్ట్రం తమిళనాడుకు వలసవెళ్లాడు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో అధికారిగా పనిచేస్తూనే జాతీయటీటీలో తన ప్రస్థానం కొనసాగిస్తూ వస్తున్నాడు.భారత టీటీ చరిత్రలో అత్యధికంగా జాతీయ పురుషుల సింగిల్స్ టైటిల్ నెగ్గిన కమలేశ్ మెహ్తా రికార్డును తొమ్మిదిసార్లు నెగ్గడం ద్వారా శరత్ అధిగమించాడు.

ఆసియా క్రీడలు,కామన్వెల్త్ గేమ్స్‌లో దేశానికి ఎన్నో పతకాలు సాధించి పెట్టిన ఘనత శరత్ సొంతం. 2006 మెల్బోర్న్ కామన్వెల్త్ గేమ్స్ నుంచి 2022 బర్మింగ్ హామ్ కామన్వెల్త్ గేమ్స్ వరకూ వివిధ విభాగాలలో ఆరు బంగారు, ఓ రజత, మూడు కాంస్య పతకాలు సాధించిన రికార్డు ఆయనది. అంతేకాదు..2018 జకార్తా ఆసియాక్రీడల పురుషుల టీమ్, మిక్సిడ్ డబుల్స్ విభాగాలలో కాంస్య విజేతగా నిలిచాడు.

**2004 నుంచి 2024వరకూ...**

2004 ఏథెన్స్ ఒలింపిక్స్‌కు తొలిసారిగా అర్హత సాధించిన శరత్..ఆ తర్వాత 2008 బీజింగ్, 2016 రియో ఒలింపిక్స్, 2021 టోక్యో ఒలింపిక్స్‌లో పాల్గొనడంతో పాటు 2024 పారిస్ ఒలింపిక్స్‌లోనూ పాల్గొనే అవకాశం చేజిక్కించుకొన్నాడు.

**నీరజ్ ను కాదని శరత్ కే ఎందుకు?**

కాగా, తన క్రీడాజీవితంలో ఆఖరి ఒలింపిక్స్‌లో పాల్గొంటున్న 40 ఏళ్ల శరత్‌కమల్‌కు పతాకధారి గౌరవం కల్పించడం విమర్శలకు, వివాదానికి దారితీసింది. 130 సంవత్సరాల ఒలింపిక్స్ చరిత్రలో భారత్‌కు అథ్లెటిక్స్ వ్యక్తిగత విభాగంలో బంగారు పతకం అందించిన ఏకైక అథ్లెట్ నీరజ్ చోప్రాను కాదని..వెటరన్ శరత్ కమల్‌కు పతాకధారిగా అవకాశం ఇవ్వడమే అందుకు కారణంగా చెబుతున్నారు.


పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు కచ్చితంగా బంగారు పతకం సాధించి పెట్టగల నీరజ్ చోప్రాకు పతాకధారిగా అవకాశం ఎందుకు ఇవ్వలేదంటూ భారత ఒలింపిక్ సంఘాన్ని తమిళనాడు అథ్లెటిక్స్ సంఘం నిలదీసింది. శరత్ కమల్ పేరును ఆగమేఘాల మీద ఫ్లాగ్ బేరర్ గా ప్రకటించాల్సిన అవసరం ఏమొచ్చిందంటూ నిలదీసింది. ఆ మేరకు లేఖ పంపిన తమిళనాడు అథ్లెటిక్స్ సంఘం తీరును భారత మాజీ ఒలింపియన్ వీరేన్ రస్కినా తప్పు పట్టారు. నీరజ్ చోప్రాకు పతాకధారిగా అవకాశం ఇవ్వలేదని శరత్‌కమల్‌ను అగౌరవంగా మాట్లాడటం సబబుగా లేదని వీరేన్ మండి పడ్డారు. భారత్‌కు ఎనలేని గుర్తింపు తెచ్చిన శరత్‌కమల్ పట్ల చిన్నచూపు, ఆయనను తక్కువ చేసి మాట్లాడటం దేశానికి గౌరవం కాదని చెప్పారు.

**అన్నిఅంశాలు పరిగణనలోకి తీసుకొనే......**

ఒలింపిక్స్‌లో వరుసగా రెండోసారి బంగారు పతకం సాధించాలన్న పట్టుదలతో శిక్షణ పొందుతున్న నీరజ్ చోప్రా సాధనకు భంగం కలిగించరాదన్న కారణంగానే శరత్ కమల్‌ను ఫ్లాగ్ బేరర్ గా ఎంపిక చేసినట్లు భారత ఒలింపిక్స్ సంఘ వర్గాలు చెబుతున్నాయి.

స్విట్జర్లాండ్‌లోని ఓ శిక్షణ శిబిరంలో సాధన చేస్తున్న నీరజ్ చోప్రా.. జులై 26న జరిగే ఒలింపిక్స్ ప్రారంభ వేడుకల కోసం జులై 25నే పారిస్‌కు వచ్చి ప్రారంభ వేడుకలు ముగిసిన వెంటనే వేరే దేశంలోని తన శిబిరానికి తిరిగి వెళ్లాల్సి ఉంటుందని, అలా ఆయన శిక్షణకు అంతరాయం కలిగించరాదన్న ఉద్దేశంతోనే ఫ్లాగ్ బేరర్ బాధ్యతని అప్పగించలేదని వివరణ ఇచ్చారు.

విమర్శలు, వివాదాలను పక్కన పెడితే భారత టీటీకి గత రెండు దశాబ్దాలుగా శరత్ కమల్ చేసిన సేవలు అపారం, అమూల్యం. భారత బృందానికి పతాకధారిగా అన్ని విధాల అర్హుడు. వీటన్నిటినీ మించి శరత్ కమల్ ఓ తెలుగువాడు కావడం రెండు తెలుగు రాష్ట్రాలకు గర్వకారణం. ★



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్



ఉగాది
శుభాకాంక్షలు
SUN DENTAL CARE
24-124,Beside Venkateshwara Swamy Temple, Anand Bagh X Roads, Safilguda, Malkajgiri, Hyd-47.
+91 98485 15000, 94924 40466, 040-35537653
మీ శ్రవణ్ ఊరపల్లి MCA
G.H.M.C కార్పోరేటర్,




హిందూ బంధువులకు ఉగాది మరియు శ్రీరామ నవమి శుభాకాంక్షలు
అందె శ్యాంప్రసాద్ : 98480 46394
అందె మణిసాయి : 97054 14185
B.I.S. 91.6
Hallmark Jewellery
కీ॥శే॥ శ్రీ అందె రామస్వామి - శ్రీమతి సామ్రాజ్యం గార్ల
దివ్య ఆశీస్సులతో
ప్రొ॥ అందె శ్యాంప్రసాద్
శ్రీ అందె రామస్వామి సిల్వర్స్ & జ్యూయలర్స్
e-mail : syam.ande24@gmail.com
SRI ANDE RAMASWAMY SILVERS & JEWELLERS
వెండి, బంగారు నగల షోరూమ్
BIS HALL MARK SHOWROOM
మావద్ద దేవుని సర్వాభరణములు, మకరతోరణములు మరియు
అన్ని రకముల వెండి, బంగారు వస్తువులు లభించును, తయారు చేయబడును
జి.ఎస్.ఆర్. కాంప్లెక్స్, షరాఫ్ బజార్, మంగళగిరి - 522 503, గుంటూరు జిల్లా. ఫోన్ : 08645 - 232949



తీపి చేదు కలిపినదే జీవితం
కష్టం సుఖం తెలిసినదే జీవితం
ఈ ఉగాది మన ఇంట ఆనందోత్సవాలు
పూయిస్తుందని కోరుకుంటూ...
హిందూ బంధువులకు
ఉగాది మరియు శ్రీరామ నవమి
శుభాకాంక్షలు
మల్లంపాటి కుటుంబ సభ్యులు


శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది, శ్రీరామనవమి శుభాకాంక్షలు
Welcome to Tasty Food Lovers
Opened on 4th April 2024 at Kallakal, NH-44.
PRIYADARSHINI Veg.
A/C. RESTAURANT
BEST TASTE IN TOWN
Multi cuisine Restaurants and Lodgings
at main road SURARAM and at SUCHITRA CENTRE ,
Multi cuisine RESTAURANT at MEDCHAL CHECKPOST
Cell : 9866258554, 9948780140
శుద్ధ శాకాహారము - రుచి శుచి - సరసమైన ధరలు
SOUTH INDIAN • NORTH INDIAN • CHINESE

# ఎన్‌బీటీ పాలకవర్గంలో వల్లీశ్వర్

అయిదు దశాబ్దాలకు పైగా రిపోర్టర్ స్థాయి నుంచి ప్రధాన సంపాదకుడి వరకు ఆంధ్రపత్రిక, ఈనాడు, న్యూస్ టైం, భారత్ టుడే (న్యూస్ ఛానల్), ఆంధ్రప్రదేశ్ (మాసపత్రిక)లకు సమర్థుడైన పాత్రికేయుడిగా సేవలందించి, గత రెండు దశాబ్దాలుగా 'ఎమెస్కో' ప్రచురణ సంస్థ ద్వారా అనువాద రచనల తోనూ, స్వీయ రచనలతోనూ తెలుగు సాహిత్యంలో తనదంటూ ఒక ముద్ర వేసిన గుండు వల్లీశ్వర్ 'నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా' (ఎన్‌బీటీ) పాలక వర్గ సభ్యులుగా, కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు.

అధికార ప్రతినిధులు కాక, పధ్నాలుగు మంది సభ్యులుండే ఎన్‌బీటీ పాలకవర్గంలో ఒకరుగా, ముగ్గురు సభ్యులుండే ఎగ్జిక్యూటివ్ కమిటీలో ఒకరుగా, మూడేళ్ల కాలానికి వల్లీశ్వర్‌ని భారత ప్రభుత్వం నామినేట్ చేసిందని సంస్థ డైరెక్టర్ యువరాజ్ మాలిక్ మార్చి 21న విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.



దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన ప్రముఖ వ్యక్తులు, సంఘ టనలు, చారిత్రిక పరిణామాలు తదితర విశేషాలకు సంబంధించిన సాహిత్యాన్ని, బాలల మానసిక వికాసానికి తోడ్పడే సాహిత్యాన్ని గిరిజన భాషలు, యాసలు సహా 55 భారతీయ భాషల్లో యావద్దేశ ప్రజలకు అందేలా ప్రచురించటం, పుస్తక ప్రదర్శనలు, వివిధ ప్రాంతాలలో సదస్సులు, వర్క్ షాపులు, చర్చావేదికలు, నూతన పుస్తక ఆవిష్కరణలు, బాలల విద్యా వినోద కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పఠనాసక్తి పెంచటం వంటి లక్ష్యాలతో ఎన్‌బీటీ 1957 నుంచి అవిశ్రాంతంగా పనిచేస్తోంది. వల్లీశ్వర్ గతంలో అవిభక్త రాష్ట్ర ప్రభుత్వం నుండి, 2023లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుండి ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు.

---

## జిజాబాయి వంటి తల్లులే ఆదర్శం

**శ్రీశైలం:** 'హిందూ ధర్మ సంరక్షణ చేసే పుత్రుడు కావాలనే జిజామాత సంకల్పశక్తి ప్రతి స్త్రీకి ఆదర్శమని, సచ్ఛీలురైన, ధర్మబద్ధులైన పుత్రులను నిర్మాణం చేసి సమాజసేవకు అందించే బాధ్యత ప్రతి తల్లికి ఉందని' రాష్ట్ర సేవికాసమితి ప్రముఖ కార్యవాహిక సీతా గాయత్రి అన్నారు. రాష్ట్ర సేవికా సమితి ఆధ్వర్యంలో మార్చి 31న రెండు తెలుగు రాష్ట్రాలు కలసి జిజామాత 350 పుణ్య సంస్మరణ కార్యక్రమం శ్రీశైలంలోని శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా సీతాగాయత్రి హాజరయ్యారు. దేశమంతటా కూడా ఈ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. శివాజీ మహారాజ్ సుమారు పది రోజులు ధ్యానంలో కూర్చొని, భవానీ మాతను ప్రత్యక్షం చేసుకుని, ఆ తల్లి చేత ఖడ్గం అందుకున్న స్థలమే శ్రీశైలం. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆంధ్ర ప్రాంతాల నుండి నగర, జిల్లా, ప్రాంత స్థాయి కార్యకర్తలు సుమారు 200 మంది గణవేష్‌లో పాల్గొన్నారు. అఖిల భారతీయ బౌద్ధిక్ ప్రముఖ్ శరద్ రేణు, అఖిల భారతీయ సహకార్యవాహిక చిత్రాతాయి జోషి, దక్షిణ మధ్య క్షేత్ర కార్యవాహిక సావిత్రి, దక్షిమక్షేత్ర సహకార్యవాహిక అంబికా నాగభూషణం





పాల్గొన్నారు. మార్చి 30వ తేదీ సాయంత్రం శివాజీ జీవితంలోని కొన్ని ముఖ్య ఘట్టాలను కూచిపూడి నృత్య నాటికను ప్రదర్శించారు.

---

## దివ్యాంగులకు పరికరాలు

**భాగ్యనగర్:** తెలంగాణ సక్షమ్ సంస్థద్వారా దివ్యాంగ ఉపకరణాల వితరణ కార్యక్రమం నారాయణగూడలోని కేశవమెమోరియల్‌లో మార్చి 31న జరిగింది. తెలంగాణ జిల్లాలనుండి 200మంది దివ్యాంగులు పాల్గొన్నారు. వారికి బ్యాటరీ ట్రైస్టాండ్ విల్‌చైర్స్, హియరింగ్ ఎయిడ్స్, స్లింట్స్, వైట్‌కేన్ స్టిక్స్ అంద చేశారు. ఈ కార్యక్రమానికి 'సర్వీస్ నౌ' సంస్థవారు సహకారమందించారు. సక్షమ్ తెలంగాణ ప్రాంత అధ్యక్షులు డా॥ వేదప్రకాశ్ అధ్యక్షత వహించారు. అనంత టెక్నాలజీస్ సిఈఓ పి.సుబ్బారావు మీనాక్షి ఫౌండేషన్ చైర్మన్ సీతారామన్, సర్వీస్ నౌ బిజినెస్ ఆపరేషన్ మేనేజర్ రోజా, సీనియర్ మేనేజర్ సాఫ్ట్‌వేర్ మురళీకమల్,




ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహకార్యవాహ మల్లికార్జున్ పాల్గొన్నారు.

---



**వరంగల్ :** ప్రజ్ఞాభారతి, వరంగల్ శాఖ ఆధ్వర్యంలో 'ఏక్ భారత్– ఏక్ విధాన్' అనే అంశంపై వరంగల్‌లో మార్చి 31న సదస్సును నిర్వహించారు. అందులో సుప్రీంకోర్టు న్యాయవాది అశ్విన్‌కుమార్ ఉపాధ్యాయ ప్రసంగించారు. ప్రజ్ఞాభారతి రాష్ట్ర సహ కార్యదర్శి, ప్రముఖ అడ్వకేట్ చామర్తి ప్రభాకర్ వేదికను అలంకరించారు.

నిర్వహణ : పోపూరి విశ్వనాథ్ 9133197111

# పదరసం-459



పూజ్య డాక్టర్‌జీ
1889-1940

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | ■ | ■ | 3 | 4 | ■ | 5 |
| | ■ | | ■ | 6 | 7 | ■ | 8 | 9 | |
| | ■ | | ■ | | | ■ | ■ | | ■ |
| 10 | | | | 11 | | 12 | | | ■ |
| | ■ | | ■ | | ■ | | ■ | 13 | 14 |
| ■ | 15 | ■ | ■ | 16 | | | | ■ | |
| 17 | | 18 | | | ■ | | ■ | 19 | |
| | ■ | | ■ | ■ | 20 | | | | ■ |
| ■ | ■ | 21 | | 22 | | ■ | ■ | | ■ |
| 23 | | | ■ | | ■ | 24 | | | |

## ఆధారాలు

**అడ్డం**

1) రాత్రిపూట కనిపించని జబ్బు (4)
3) ఆదేశం (2)
6) నెపం, సాకు తిరగబడింది (2)
8) తెల్లారినా, డోక్కున్నా ఇలా అనడం రివాజు (3)
10) జైనమతాన్ని పునరుద్ధరించిన 24వ తీర్థంకరుడు (9)
13) మాటలు రానివాడు (2)
16) పనుల వత్తిడితో ఉక్కిరి బిక్కిరి (4)
17) అటునుంచి ఇది పలకడమంటే ముగింపు (5)
19) అంతులేని కలిమి (2)
20) పవిత్రగ్రంధాలను శ్రద్ధగా, నిష్టగా చదవడం బాలేదు (4)
21) ఎకసెక్కం (4)
23) ఇది కట్టినవాడంటే చాలా తీవ్రమైన దుర్మార్గుడు (3)
24) నంద్యాలలోని నవనందులలో మొదటిది (4)

**నిలువు**

1) పగలూ రాత్రీ (5)
2) స్వామివివేకానంద శిలాస్మారకం ఉన్న ఊరు (5)
4) – మేళా పన్నెండేళ్ళకొకసారి జరుగుతుంది (2)
5) తలక్రిందులైన ఆభరణం (2)
7) తగ్గించి, తప్పించి (3)
9) పెళ్ళిలో వీటిని (పైకి) వేస్తారు (4)
11) దుర్యోధనుడు భంగపడిన చోటు (4)
12) ఇది పొందడమంటే దేశంకోసం ప్రాణాల్ని అర్పించడం (5)
14) గుమ్మం (3)
15) పోర్చుగీసులనుంచి స్వాధీనపరుచుకున్న చిన్న రాష్ట్రం (2)
17) యుక్తియుతమైన లోకజ్ఞానం తలక్రిందులైంది (2)
18) యుద్ధానికి, పోటీకి సిద్ధ పడడం (4)
19) ఓర్పు (4)
20) వంట, తీపితో చేసిన చిక్కనిద్రవం (2)
22) సమస్య (2)

## పదరసం - 458 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| దం[1] | డో | రా[2] | ■ | హా[3] | హా | కా[4] | రా | లు | ■ |
| డ | ■ | ష్ట్ర | ■ | ర | ■ | శీ | ■ | ■ | అ[5] |
| కా | ■ | ప[6] | ద్ధ | తి | ■ | ■ | వ్య[7] | వ | ధి |
| ర[8] | ప | తి | ■ | క[9] | త్తె | ర[10] | ■ | ■ | కా |
| ణ్యం | ■ | ■ | ■ | ర్పూ | ■ | మా[11] | య | దా[12] | రి |
| ■ | గ[13] | డి | యా[14] | రం | ■ | ర | ■ | ప | ■ |
| ధ్యా[15] | స[16] | ■ | జ్ఞ | ■ | నై[17] | మి | శా[18] | ర | ణ్యం[19] |
| ■ | గ | ■ | వ[20] | ద | రు | ■ | కో | ■ | పు |
| గు[21] | సా | ■ | ల్క్య | ■ | తి | రం[22] | దే | ■ | పం |
| ■ | లు[23] | ము | డు | ఇ | ■ | అం[24] | గా | ■ | పా |

# బాల జాగృతి

## తెలుసుకుందాం

# కపోతేశ్వరాలయం - పల్నాడు



ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా నకిరికల్లు మండలంలోని చేజర్లలో కొలువుదీరిన ప్రాచీన శైవాలయమిది. ఈ ఆలయం ఎంతో చారిత్రక ప్రాముఖ్యం ఉంది. ఇక్కడి గర్భగుడిలోని లింగం శిబి చక్రవర్తి శరీరం నుండి ఉద్భవించిందని స్థల పురాణ గాథ. గ్రామానికి వాయవ్య దిశగా ఉన్న ఈ కపోతీశ్వరాలయం తూర్పు ముఖంగా ఉంటుంది. తూర్పున ఉన్న ఒకే ఒకద్వారం పైన ఒక చిన్న గోపురం ఉంది. ఈ గోపురం అలంకరణలు లేకుండా సాదాగా ఉంది. స్తంభాలు, ద్వార బంధాలు కంచిలోని పల్లవ దేవాలయాలను పోలి చదరపు శీర్షభాగాలు కలిగి ఉన్నాయి. ఈ ఆలయంలో ఏటా మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు.


## కథ | అత్యాశ

మాదాపురంలో రాజయ్య అనే ఒక అత్యాశపరుడు ఉండేవాడు. తాతముత్తాతలు సంపాదించి పెట్టిన ఆస్తి చాలా ఉన్నా అతనికి డబ్బుపై అత్యాశ ఉండేది. డబ్బు ధ్యాసలో పడి ఎప్పుడూ ఏవో వ్యాపారాలు చేసేవాడు. కుటుంబాన్ని అస్సలు పట్టించుకునేవాడు కాదు. డబ్బు మీద ఇంత అత్యాశ పనికి రాదని ఎవరు ఎంత చెప్పినా వినేవాడు కాదు.

ఎలాగైనా రాజయ్య డబ్బు పిచ్చి వదిలేటట్టు చెయ్యాలనుకున్నాడు అతడి చిన్ననాటి మిత్రుడు సీతయ్య. ఓ రోజు ఉదయాన్నే రాజయ్య దగ్గరికి వచ్చి, 'రాజయ్య, రామాపురంలో భూస్వామి ఎవరికి ఎంత భూమి కావాలన్నా ఇస్తున్నాడట. పద భూస్వామి దగ్గరికి వెళదాం' అని చెప్పాడు.

దానికి రాజయ్య 'నువ్వే నా నిజమైన స్నేహితుడివి' అంటూ భోజనం కూడా చెయ్యకుండా సీతయ్యతో కలిసి రామాపురానికి బయలుదేరాడు. వారిద్దరు ఆ భూస్వామి దగ్గరికి వెళ్లేసరికి మధ్యాహ్నం అయ్యింది. ఆ భూస్వామి రాజయ్యను పరీక్షించి చూసి, "ఆ ఉత్తరం వైపు కనిపిస్తున్న భూమి అంతా నాదే. నువ్వు ఎంత దూరం వెళ్లి తిరిగి ఇక్కడకు రాగలవో అంత భూమి నీకు ఇస్తాను. కానీ సూర్యాస్తమయంలోపు తిరిగి రావాలి. మధ్యాహ్నం అయ్యింది. భోజనం చేశాక కాస్త విశ్రాంతి తీసుకొని ఉత్తరం వైపు నడక ప్రారంభించు" అని అన్నాడు రాజయ్యతో.

"తిండి వద్దు. విశ్రాంతి వద్దు. సమయం మించిపోతుంది. ఈ అవకాశం మళ్లీ దొరకదు. ఇప్పుడే ప్రారంభిస్తాను" అంటూ ఉత్తరం వైపు వేగంగా పరిగెత్తసాగాడు. కొంచెం దూరం వెళ్లాక మధ్యాహ్నం ఏమీ తినకపోవడం వల్ల నీరసించి పోయినా, అత్యాశతో ఇంకా అలానే పరిగెత్తాడు.



## పద్యం

తప్పులెన్నువారు తండోపతండంబు
లుర్వి జనుల కెల్లా నుండు దప్పు
తప్పులెన్నువారు తమ తప్పు లెఱుగరు
విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం : ఎదుటివారు తప్పులను లెక్కించువారు అనేకులు ఉంటారు. తన తప్పులను తెలుసు కొనువారు కొందరే ఉంటారు. ఇతరుల తప్పు లెన్నువారు తమ తప్పులను తెలుసుకోలేరు అని భావం.

## శ్లోకం

'నాస్తి శోక సమోరిపుః'

శోకో నాశయతే ధైర్యం
శోకో నాశయతే శ్రుతమ్
శోకో నాశయతే సర్వం
నాస్తి శోక సమోరిపుః

భావం : దుఃఖం వల్ల ధైర్యం నశిస్తుంది. దుఃఖం మంచిచెడులను గుర్తించనీయదు. దుఃఖం కారణంగా సర్వం నశించిపోతుంది. శోకానికి మించిన శత్రువు లేదు.

## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| ఈజిప్ట్ | బుడాపెస్ట్ |
| ఇథియోపియా | ఏథెన్స్ |
| ఫ్రాన్స్ | కైరో |
| జర్మనీ | బెర్లిన్ |
| గ్రీస్ | అడిస్ అబాబా |
| హంగేరి | పారిస్ |

జవాబులు : ఈజిప్ట్-కైరో; ఇథియోపియా-అడిస్ అబాబా; ఫ్రాన్స్-పారిస్; జర్మనీ-బెర్లిన్; గ్రీస్-ఏథెన్స్; హంగేరి-బుడాపెస్ట్

నిర్వహణ : నయనశ్రీ


పూజ్య డాక్టర్‌జీ
1889-1940

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### గులాబ్ సింగ్ లోధి




ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. 1903లో ఉన్నావ్ జిల్లా, ఫతేపూర్ చౌరసి (చండికా ఖేరా) అనే గ్రామంలో జన్మించారు. చిన్ననాటి నుంచే స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. 1935, ఆగస్టు 23న లక్నోలో జరిగిన స్వాతంత్ర్య ఉద్యమ ఊరేగింపులో లోధి పాల్గొన్నారు. ఆ ఊరేగింపు భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసేందుకు అమీనాబాద్ పార్కుకు చేరుకుంది. అప్పటికే ఆ పార్కు చుట్టూ బ్రిటిష్ సైన్యం నిలుచుంది. గులాబ్ సింగ్ లోధి బ్రిటీష్ సైన్యాన్ని ధిక్కరించి ముందుకు కదిలాడు. పార్కులో ఉన్న చెట్టు ఎక్కి, జెండాను ఎగురవేస్తుండగా బ్రిటిష్ అధికారి కాల్చి చంపాడు.

## జనరల్ నాలెడ్జ్

1. మనదేశంలో సిలికాన్ వ్యాలీ అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. భారతదేశ అంతరిక్ష సంస్థ సంక్షిప్త నామం ఏమిటి?
3. భారతదేశంలో అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం ఏది?

సమాధానాలు : 1. బెంగళూరు; 2. ఇస్రో; 3. ఉత్తర ప్రదేశ్



చాలా సేపయింది. సూర్యాస్తమయ సమయం కావడంతో సీతయ్య, భూస్వామి రాజయ్య కోసం ఎదురు చూడ సాగారు. చివరికి సూర్యుడు అస్తమించాడు. అప్పుడు ఆయాస పడుతూ పరుగెత్తుకుంటూ వస్తున్న రాజయ్య కనిపించాడు వారికి. అలా వస్తా ఆయాసంతో అక్కడే కూలబడ్డాడు.

"అరే, కొంచెంలో ఈ భూమినంతా కోల్పోయావు" అని నిట్టూర్చాడు భూస్వామి.

అప్పుడు కనువిప్పు కలిగింది రాజయ్యకు. "మరీ ఇంత అత్యాశ పడకుండా మొదట చాలా దూరం వచ్చానని అనిపించిన వెంటనే తిరుగు ప్రయాణం చేస్తే బాగుండేది" అనుకున్నాడు. ఆరోజు నుండి ఇక అత్యాశను వదిలేశాడు. ★

## మెదడుకు మేత

గంపెడు శనగల్లో
ఒక గులకరాయి..
ఏమిటది?

జవాబు : చందమామ


## మంచిమాట

సుగుణం నిన్ను రాజుని
చేస్తే, మూర్ఖత్వం
బానిసను చేస్తుంది!






# శ్రీ క్రోధి నామ సంవత్సర రాశిఫలాలు



సింహంభట్ల సుబ్బారావు

6300674054

ఈ సంవత్సరం రాజు, అపరసస్యాధిపతి, నీరసాధిపతి కుజుడు. మంత్రి, సేనాధిపతి, అర్ఘ్యాధిపతి, మేఘాధిపతి శని. పూర్వసస్యాధిపతి చంద్రుడు, రసాధిపతి గురుడు. నవనాయకుల్లో ఇద్దరు శుభులు కాగా, ఏడుగురు పాపులు. అలాగే, ఉప నాయకుల్లోని 21మందిలో ఆరుగురు శుభులు, 15మంది పాపులు. రాజు కుజుడు, మంత్రి శని కావడం, వీరు లగ్నాత్తు తృతీయ స్థానం కుంభరాశిలో కలయిక వల్ల, పరస్పరం శత్రువులు కావడం వల్ల పాలకుల మధ్య వైషమ్యాలు. అవగాహనా లోపం, పాలనలో గందరగోళ పరిస్థితులు నెలకొనవచ్చు. అయితే, పైస్థాయి వారి మాటే శిరోధార్యం కాగలదు.

అలాగే, మంత్రుల మధ్య పరస్పర వివాదాలతో కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలకు గడ్డుస్థితి నెలకొనవచ్చు. అదే సమయంలో దేశ ఖ్యాతి కూడా పెరుగుతుంది. ఊహించని విధంగా యుద్ధ వాతావరణం ఏర్పడవచ్చు. కొన్ని సమయాల్లో సైనిక చర్యలు అవసరం కావచ్చు. ప్రభుత్వాలకు ఆదాయం విశేషంగా పెరిగి అభివృద్ధి దిశగా పయనిస్తాయి. వ్యవసాయపరంగా కొన్ని సమస్యలు ఉన్నా ఉత్పత్తికి లోటు రాదు. రైతులకు ప్రోత్సాహం అందుతుంది. విద్య, పారిశ్రామికరంగాలు మరింత అభివృద్ధి చెందుతాయి. ముఖ్యంగా విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత లభిస్తుంది. శాస్త్రసాంకేతికపరంగా మనదేశం కొత్త ఆవిష్కరణలు చేపట్టి అందర్నీ అబ్బురపరుస్తుంది. పెద్ద దేశాలు సైతం మద్దతుగా నిలుస్తాయి. కొన్ని లాభదాయకమైన గనులు బయల్పడే అవకాశాలున్నాయి.

బంగారం, వెండి ధరలు మరింత పెరుగుతాయి. వ్యవసాయ అనుబంధ రంగాలు మరింత వృద్ధి చెందుతాయి. ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవడంలో ఆచితూచి వ్యవహరించాలి. లేకుంటే ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుంది. కళారంగం వారికి గతంతో పోలిస్తే అనుకూలమని చెప్పాలి. రాజకీయ నాయకులకు ప్రజాదరణలో మిశ్రమ ఫలితాలు దక్కుతాయి. కొందరు నాయకులు, కళాకారులకు గడ్డు కాలం. మనదేశానికి అంతర్జాతీయ అవార్డు దక్కే వీలుంది. మహిళలు ఉన్నత పదవులు అధిరోహిస్తారు. పాడి పరిశ్రమ ఒడుదొడుకులు ఎదుర్కొన్నా పాలదిగుబడి బాగుంటుంది. నిత్యావసర వస్తువుల ధరలు కొంతమేర అదుపులోకి వస్తాయి. కొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు, తూర్పు, ఈశాన్య ప్రాంతాలలో ప్రకృతి వైపరీత్యాల వల్ల జననష్టం జరిగే సూచనలు. కొన్ని రాష్ట్రాలలో అధికార పక్షాలకు ఇబ్బందికర పరిస్థితులు రావచ్చు. అక్టోబర్ 20 నుండి వచ్చే జనవరి 20 వరకు కర్కాటకరాశి అయిన నీచస్థానంలో కుజుని స్తంభన కారణంగా భయోత్పాతాలు, భూకంపాది ప్రమాదాలు, రైలు, బస్సు ప్రమాదాలు, వ్యాధులు ప్రబలడం వంటి భయాలు కలుగుతాయి.

ఇక బెంగాల్, ఒరిస్సా, తమిళనాడు రాష్ట్రాలలో తుఫాన్ల వల్ల నష్టాలు సంభవించవచ్చు. కుజుడు రాజు కావడం వల్ల భూముల రేట్లకు రెక్కలు వచ్చే అవకాశాలున్నాయి. శని,కుజుల కలయిక కారణంగా ఉన్మాదులు, ఉగ్రవాదులు తమ ప్రతాపాన్ని చూపే వీలుంది. అక్టోబర్– డిసెంబర్ మధ్య కాలంలో వివిధ రకాల ప్రజాఉద్యమాలు, ఆందోళనలతో కొంత అశాంతి నెలకొనే అవకాశం ఉంది. అపరాల ఉత్పత్తులు పెరిగి మంచి గిరాకీ ఏర్పడుతుంది. కొన్ని వ్యాధులు ప్రబలి ప్రభుత్వాలకు సవాలుగా మారవచ్చు. వచ్చే ఏడాది శ్రీ విశ్వావసు నామ సంవత్సరం.

## ఉగాది కృత్యం

చైత్ర శుద్ధ పాడ్యమి రోజు నుంచి తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఆ రోజు తెలుగువారు చాంద్రమానం, తమిళులు సౌరమానం ఆధారంగా ఉగాది పండుగ జరుపుకుంటారు. ఉదయమే అభ్యంగన స్నానం చేసి, నూతన వస్త్రాలు ధరించి, ఇష్టదైవాన్ని ప్రార్థించడం, అనంతరం షడ్రుచులతో కూడిన (తీపి, పులుపు, కారం, వగరు, ఉప్పు, చేదు) ఉగాది పచ్చడిని తినడంతో పండుగ ప్రారంభమవుతుంది. అలాగే పంచాంగ శ్రవణం ద్వారా ఆ ఏడాది దేశ కాలమాన పరిస్థితులు, జాతక విశేషాలు తెలుసుకుని బంధుమిత్రులతో ఆనందంగా గడపడం, కొత్త నిర్ణయాలు తీసుకోవడం వంటివి ఉగాది రోజున పాటిస్తారు.

### పంచాంగ సారాంశం

తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలతో కూడినదే పంచాంగం. తిథులు శ్రేయస్సుకు, వారాలు ఆయుర్వృద్ధికి, నక్షత్రాలు పాప పరిహారానికి, యోగాలు రోగ నివారణకు, కరణాలు కార్యసిద్ధికి తోడ్పడతాయి. పంచాంగ శ్రవణంతో సర్వ శుభాలు కలుగుతాయి. చాంద్రమాన ప్రకారం ఈ సంవత్సరాన్ని శ్రీ క్రోధినామ సంవత్సరంగా పిలుస్తారు. ప్రభవాది 60 సంవత్సరాల్లో 38వది. క్రోధం, ఇతరులకు అసహనం, కోపతాపాలు పెంచేది క్రోధినామ సంవత్సరం. ఈ సంవత్సరం అధిపతి



శని, ఈ గ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సకలసంపదలు, ఆయురారోగ్యాలు కలుగుతాయి. అలాగే, తిల దానం మంచిది.

దేవగురువు ఉగాది నుంచి ఏప్రిల్ 30 వరకు మేషరాశిలోనూ, మే1వ తేదీ నుంచి వృషభరాశి లోనూ సంచారం. అలాగే, శని సంవత్సరమంతా కుంభరాశిలోనే సంచారం. ఇక రాహు కేతువులు కూడా ఈ సంవత్సరమంతా మీనం, కన్యారాశు లలో ఉంటారు.

**మేషం : ఆదాయం-8, వ్యయం-14. రాజపూజ్యం-4, అవమానం-3.**

ఈ రాశివారికి మే 1వ తేదీ నుంచి గురుబలం విశేషం. శని, కేతువులు కూడా అనుకూలురు. రాహువు మాత్రం వ్యయ స్థానంలో పాపి. ఈరీత్యా వీరికి మే నుంచి అన్ని విధాలా అనుకూల సమయం. ఆదాయవ్యయాలలో వ్యత్యాసం ఉన్నప్పటికీ ఆర్థికంగా బలపడతారు. బకాయిలు అనూహ్యంగానే వస్తాయి. ప్రధాన సమస్యలు పటాపంచలవుతాయి. విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు దక్కుతాయి. వ్యాపారస్తులు గతం కంటే మెరుగైన లాభాలను గడిస్తారు. భాగస్వాములతో తగాదాలు తీరతాయి. ఉద్యోగస్తులకు అనుకూల పరిస్థితులు . ఊహించని బదిలీలు, కొందరికి పదోన్నతులు రావచ్చు. రాజకీయవేత్తలు కొన్ని కొత్త పదవులు పొందుతారు. కళాకారులు అధికంగా అవకాశాలు దక్కించు కుంటారు. ప్రభుత్వ పురస్కారాలు దక్కవచ్చు. శాస్త్రసాంకేతికవర్గాలకు విశేష గుర్తింపు, ప్రశంసలు దక్కవచ్చు. నిరుద్యోగులకు అద్భుత అవకాశం లభిస్తుంది. వ్యవసాయదారులకు రెండు పంటలు లాభించి ఉత్సాహంగా గడుపుతారు. రాహు ప్రభావం వల్ల తరచూ ఆరోగ్య సమస్యలు,శత్రుబాధలు ఉండవచ్చు.కార్తిక, మార్గశిర మాసాలు మినహా అన్ని నెలలు సానుకూలమే. వీరు దుర్గామాతకు అర్చనలు, స్తోత్రాలు పఠిస్తే మంచిది.

**పుష్కరాలు..**

ఈ ఏడాది మే 1వ తేదీ చైత్ర బహుళ అష్టమి బుధవారం మధ్యాహ్నం 1.01గంటలకు దేవగురుడు బృహస్పతి వృషభరాశిలో ప్రవేశం. ఈ రోజు నుండి నర్మదానదికి పుష్కరాలు ప్రారంభం. పుష్కరాలు జరిగే 12 రోజులు దానధర్మాలు, నదీస్నానం మోక్షప్రదమైనవి. వైశాఖం, జ్యేష్ఠం, ఆషాఢ మాసాలు గురు, శుక్ర మూఢములు, శూన్యమాసం కావడం వల్ల శుభముహూర్తాలు లేవు. శ్రావణ మాసం నుండి ముహూర్తాలు ఉన్నాయి.

**గ్రహణాలు..**

ఈ సంవత్సరం మన దేశంలో గానీ, తెలుగు రాష్ట్రాలలో గానీ సూర్య, చంద్ర గ్రహణాలు లేవు.

**వృషభం : ఆదాయం-2, వ్యయం-8, రాజపూజ్యం-7, అవమానం-3.**

ఈ రాశివారికి గురుడు మినహా మిగతా గ్రహాలు సానుకూలమై కనిపిస్తున్నాయి. మే 1 నుంచి జన్మరాశిలో గురు సంచారం వల్ల ప్రతి చిన్న విషయాన్ని అతిగా ఆలోచిస్తారు. వ్యయం పెరిగినా ఆదాయానికి లోటుండదు. గురుప్రభావం వల్ల స్థానమార్పులు, శారీరక అలసట, మానసిక అశాంతి. రాహువు సంచారం విశేష లాభదాయకం. న్యాయ పరమైన చిక్కులు తొలగి ఊరట లభించే సమయం. ఇంట్లో శుభకార్యాలకు సన్నద్ధమవుతారు. విద్యార్థులు మేధస్సుతో ఉన్నత విద్యలలో ప్రవేశిస్తారు. వ్యాపార స్తులు విరివిగా లాభాలు గడించి సంస్థల విస్తరణకు సిద్ధపడతారు. ఉద్యోగస్తులకు ఎన్నడో నిలిచిపోయిన ఇంక్రిమెంట్లు లేదా పదోన్నతులు దక్కవచ్చు. పారిశ్రామికవేత్తలు, వైద్యరంగాల వారికి మరింత ప్రోత్సాహం, సహకారం లభిస్తాయి. రాజకీయవేత్తలు కొంత కష్టపడ్డాక ఫలితం పొందుతారు. శాస్త్ర సాంకేతిక వర్గాల వారు అద్భుత ఆవిష్కరణలతో ప్రశంసలు అందుకుంటారు. వ్యవసాయదారులకు అధికంగా పంటలు పండి అప్పులు తీరుస్తారు. మహిళలకు సంవత్సరమంతా సానుకూలమే. జ్యేష్ఠం, భాద్రపదం, ఆశ్వయుజ మాసాలు మినహా మిగతావి శుభదాయంగా ఉంటాయి. వీరు గురునికి పరిహా రాలు చెల్లించుకోవాలి. శెనగల దానం మంచిది.

**మిథునం: ఆదాయం-5, వ్యయం-5, రాజపూజ్యం-3, అవమానం-6.**

ఈ రాశివారికి గురుని వ్యయస్థితి సంచారం కారణంగా అన్ని విషయాలలో అతిగా స్పందించి మాటపడతారు. బంధువులు కూడా మీపట్ల అంతగా మక్కువ చూపరు. ఇంట్లో వాతావరణం కూడా కొంత గందరగోళంగా ఉండవచ్చు. భార్యాపుత్రులకు కూడా సర్దిచెప్పాల్సిన అవసరం ఏర్పడుతుంది. అయితే ఇంట్లో శుభకార్యాల పరంపర ప్రారంభమవుతుంది. శని సంచారం వల్ల కొంత ఆస్తిని వ్యయం చేస్తారు. దశమ రాహువు కారణంగా ఉద్యోగావకాశాలు పెరుగుతాయి.జ్ఞానసముపార్జనపై ఆసక్తి చూపుతారు. ఆదాయానికి మించిన ఖర్చులు ఉండవచ్చు. వ్యాపారస్తులు ఇంటి నిర్మాణాలు చేపట్టే వారికి శుభదాయకం. వ్యాపారస్తులు క్రమేపీ సంస్థలను విస్తరిస్తూ లాభాలు గడిస్తారు. ఉద్యోగులకు విధి నిర్వహణలో సరైన న్యాయం జరిగే సమయం. వీరిపట్ల పైస్థాయి అధికారులు ఆదరణ చూపుతారు. కళాకారులు ఎడాపెడా అవకాశాలు సాధిస్తారు. రాజకీయవేత్తలకు కొన్ని కొత్త పదవులు రావచ్చు. అయితే, ప్రథమార్థంలో మాత్రం కొంత ఇబ్బంది పడతారు. వ్యవసాయదారులు మొదటి పంటలో సంతృప్తికర లాభాలు ఆర్జిస్తారు. మహిళలకు శుభదాయకంగా ఉన్నా కొన్నిసందర్భాలలో మనోబలం తగ్గుతుంది. జ్యేష్ఠం, భాద్రపదం, ఆశ్వయుజం, పుష్యమాసాలు మినహా మిగతా నెలలు అనుకూల మైనవి. వీరు గురుని, శనికి పరిహారాలు చేయించు కుంటే మేలు.

**కర్కాటకం : ఆదాయం-14, వ్యయం - 2, రాజపూజ్యం-6. అవమానం-6.**

ఈ రాశివారికి గురుబలం విశేషంగా ఉంటుంది. మొండి బకాయిలు వసూలవుతాయి. అధిక ఖర్చులకు వెనుకడుగు వేస్తారు. సంఘంలో గౌరవప్రతిష్ఠలు, సత్కారాలు పొందుతారు. అవివా హితులకు వివాహకాలం. ఇంటి నిర్మాణాలు పూర్తి చేస్తారు. మానసిక ప్రశాంతత చేకూరుతుంది. నిరుద్యోగుల సుదీర్ఘ నిరీక్షణకు ఫలితం లభిస్తుంది. భాగ్యస్థానంలో రాహు సంచారం వల్ల మానసికంగా కొంత ఆందోళన. భగవంతునిపై విశ్వాసం ఉంచి ముందడుగు వేయండి. ఇక అష్టమ శని,కుజుల ప్రభావం వల్ల ఆరోగ్య సమస్యలు, కొందరికి శస్త్రచికిత్సలు అవసరం కావచ్చు. అయితే మీ కష్టం వృథా కాదు. ఎవరినీ నొప్పించకుండా మీ పని మీరు చేసుకుని వెళతారు.

వ్యాపారస్తులు భాగస్వాములతో అగ్రిమెంట్లు చేసుకుంటారు. ఉద్యోగస్తులకు ఇంక్రిమెంట్లు లభించ వచ్చు. ఆత్మవిశ్వాసం పెరిగి విధులను సమర్థ వంతంగా నిర్వహిస్తారు. పారిశ్రామికవేత్తలు, వైద్యులకు మంచి గుర్తింపు లభిస్తుంది. విదేశాల నుండి వీరికి పిలుపు రావచ్చు. కళాకారులు కొత్త అవకాశాలపై సంతకాలు చేస్తారు. రాజకీయవేత్తలు కొన్ని సమస్యలు ఎదురైనా లెక్కచేయక విజయాల




హిందూ బంధువులందరికీ శ్రీ క్రోధినామ సంవత్సర
ఉగాది & శ్రీరామనవమి శుభాకాంక్షలు
అందరి ఆదరాభిమానాలతో 46 సంవత్సరాలుగా షాద్‌నగర్
పట్టణంలో దిగ్విజయంగా నడుస్తున్న సంస్థ
బండారి రమేష్
నమ్మకానికి, సమయపాలనకు, మారుపేరుగా...
బండారి భరద్వాజ్
శ్రీ వాసవి చిట్‌ఫండ్స్ & ఫైనాన్స్
షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా
లక్ష్మీరాజ
ప్రకృతి వ్యవసాయ క్షేత్రం


Tel: 6301609676 | 6301635308
Wish You Happy Sri Krodhi Ugadi & Sri Rama Navami
MANISH'S®
DRY FRUIT'S & KIRANA
Radha Sarweshwar & Co.,
15-7-419/2, Begum Bazar, Hyderabad-12. (T.S.)
Branch: 15-7-522, Begum Bazar, Hyderabad-12. (T.S.)
GST No: 36AAZPR4024J1Z3
website: www.manishskirana.com E-mail: manishspacking1234@gmail.com
Happy Ugadi


హిందూ బంధువులందరికీ
శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది & శ్రీరామనవమి
శుభాకాంక్షలు
కందూరి అనసూయ కృష్ణారెడ్డి - పెద్దఎల్కిచర్ల, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా


శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది, శ్రీరామ నవమి శుభాకాంక్షలతో......
SEVEN HILLS HIGH SCHOOL
Mancherial, Telangana State. Ph : 98495462322
48 YEARS Dedicated Journey
Established this institution in the year of 1976
SEVEN HILLS HIGH SCHOOL
President : GONE SHYAMSUNDER
Correspondent : GONE BHAGYALAXMI


జీవితం సకల అనుభూతుల సమ్మేళనం
స్థిత ప్రజ్ఞత అలవరచుకోవడం వివేకి లక్షణం..
అదే ఉగాది తెలిపే సందేశం
హిందూ బంధువులందరికి
శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలతో..
మీ సాయి ప్రసాద్, శాస్త్రవేత్త, భాగ్యనగర్


శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది & శ్రీరామ నవమి
M/s. SRINIVASA
SEEDS & FERTILIZERS
Prop : K. TIRUMALA REDDY
Shop No : 2-11- 49, 50, 51, Near Bus Stand, Mahaveer Complex, Shamshabad, RangaReddy Dist.
E-mail : tirumalareddykandada@gmail.com
Cell : 9392234353, Ph : 08413-222014

బాటలో నడుస్తారు. వ్యవసాయదారులకు రెండు పంటలూ లాభిస్తాయి. మహిళలకు కుటుంబంలో ఎనలేని గౌరవం దక్కుతుంది. చైత్రం, ఆషాఢం, ఆశ్వయుజం, పుష్య మాసాలు మినహా మిగతావి విశేషంగా కలిసివస్తాయి. వీరు శనికి, కుజునికి పరిహారాలు చేయాలి.

**సింహం : ఆదాయం-2, వ్యయం-14, రాజపూజ్యం- 2, అవమానం-2.**

ఈ రాశివారికి గురుడు దశమస్థానంలో సంచారం గోచారరీత్యా ప్రతికూలమైనప్పటికీ మూర్తిమంతంచేత శుభదాయకుడు. పొదుపు చేయాలన్న కోరిక ఫలించదు. నమ్మినవారే వంచించే అవకాశాలు ఎక్కువ. ఇరురలు విషయాలలోనూ జోక్యం చేసుకో పోవడం మేలు. కుటుంబంలో కొన్ని సమస్యలు అగ్నిపరీక్షగా మారవచ్చు. అయితే గురుడు కొంత యోగాన్నిస్తాడు. ఆస్తులు కొనుగోలు యత్నాలు కలిసివస్తాయి. రాహు ప్రభావం వల్ల ఆరోగ్యం ముఖ్యంగా నరాలు, ఎముకలు, చర్మ సంబంధింత వ్యాధులు ఇబ్బంది పెట్టవచ్చు.. వ్యాపారస్తుల కొంతమేర లాభాలు పెట్టుబడులకే సరిపోతాయి. కళాకారులు కొన్ని అవకాశాలను పెండింగ్‌లో పెడతారు. విద్యార్థులు మరింత కష్టపడితే అనుకున్నది సాధిస్తారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి. చైత్రం, వైశాఖ మాసాల్లో అప్రమత్తత అవసరం. గురు, శని, రాహు,కేతువులకు పరిహారాలు చేయాలి. శ్రీనృసింహస్తోత్రాల పఠనం ఉపయుక్తంగా ఉంటుంది.



**కన్య : ఆదాయం-5, వ్యయం-5, రాజపూజ్యం-5, అవమానం-2.**

ఈ రాశివారికి సంవత్సరమంతా ఉత్సాహంగా సాగుతుంది. అష్టమ గురు దోషం మే 1 నుండి తొలగి పోయి శుభాలు కలుగుతాయి. ఉన్నత చదువుల యత్నాలు సఫలమవుతాయి. ముఖ్యంగా విదేశాలకు వెళ్లాలన్న విద్యార్థుల కోరిక నెరవేరవచ్చు. ఆదాయ వ్యయాలు సమానంగా లోటు లేని జీవనం సాగిస్తారు. సమస్యలను ఎంతో నేర్పుగా అధిగమించి సత్తా చాటుకుంటారు. శని మానసిక వేదనను తొలగించి ఆనందాన్నిస్తాడు. సొంత ఇంటి కల నెరవేరేందుకు ఇదే సమయం. వివాహయత్నాలు సాగించే వారికి శుభదాయకం ఉంటుంది. శాస్త్రసాంకేతిక వర్గాల దీర్ఘకాల కల ఫలిస్తుంది. వ్యాపారస్తులు మరింత లాభపడతారు. భాగస్వాములు సంతృప్తి చెందుతారు.ఉద్యోగస్తులు తమ సేవలకు తగిన పురస్కారాలు స్వీకరిస్తారు. రాజకీయవేత్తలు విజయాల వైపు పయనిస్తారు. వ్యవసాయదారులు రెండు పంటలూ లాభించి కాస్త ఊరట చెందుతారు. మహిళలకు మనోనిబ్బరం, ఆత్మవిశ్వాసం పెరిగి కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. చైత్రం, శ్రావణం, ఆశ్వయుజం, పుష్యమాసాలు మినహా మిగతావి శుభదాయకంగా నడుస్తాయి. వీరు శివాలయంలో రుద్రాభిషేకం జరిపించుకుంటే ఉత్తమం.

**తుల : ఆదాయం-2, వ్యయం-8, రాజపూజ్యం-1, అవమానం-5.**

ఈ రాశివారికి గురుడు మే 1వ తేదీ నుండి అష్టమస్థానంలో సంచారం కొంత సానుకూల, ప్రతికూల ఫలితాలు ఇస్తాడు. శని, రాహుకేతువుల సంచారం అను కూలం. తండ్రి నుండి ఆస్తి సంక్రమించే అవకాశా లున్నాయి. కోర్టులో ఉన్న వివాదం సమసిపోయే సూచనలు. పరిశోధనలు వృద్ధిపథంలో సాగుతుంటే మరోవైపు అప్పులు, అడ్డంకులు, విపత్తులు, సవాళ్లుగా మారతాయి. ఆధ్యాత్మిక విషయాలలో ఎక్కువగా శ్రద్ధ చూపుతారు. విద్యార్థులకు చదువుల్లో ఉన్నతి, విదేశాలకు వెళ్లాలన్న సంకల్పం నెరవేరుతుంది. బకాయిలు రాబట్టు కునేందుకు కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి.

ఆర్థికంగా కొంత అస్థిరత ఉన్నా ఎటువంటి లోటు రాకుండా జాగ్రత్తపడతారు.శని అనుకూల ప్రభావంతో వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు. అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లో గురుని అష్టమస్థితి వక్రగతి వల్ల ఆరోగ్యం కొంత క్షీణించ వచ్చు. ద్వితీయార్థంలో వివాహాది వేడుకలు నిర్వహిస్తారు. పారిశ్రామికవేత్తలు కొన్ని పరిశ్రమలకు శ్రీకారం చుడతారు. రాజకీయవేత్తలకు మునుపటి కంటే మెరుగ్గా ఉండి గుర్తింపు పొందుతారు. కళాకారులు కోరుకున్న అవకాశాలు దక్కించుకునే వరకూ విశ్రమించరు. వ్యవసాయదారులకు రెండు పంటలూ ఆశాజనకంగా ఉంటాయి. తరచూ ప్రయాణాలు చేస్తూ అలసట చెందుతారు. ఆర్థికంగా కొంత అస్థిరత ఉంటుంది. అయినా ఎటువంటి లోటు లేకుండా జాగ్రత్తపడతారు. వ్యాపార విషయాలలో ఆకస్మిక సంఘటనలు ఎదురవుతాయి. దీంతో సందిగ్ధంలో పడతారు. వైశాఖం, మాఘ మాసాలు మినహా మిగతావి సానుకూలమైనవే. వీరు గురునికి పరిహారాలు చేయించడం మంచిది.

**వృశ్చికం : ఆదాయం-8,వ్యయం-14, రాజపూజ్యం-4, అవమానం-5.**

ఈ రాశివారికి అర్ధాష్టమ శని దోషం ఉన్నప్పటికీ కుంభరాశిలో సంచారం వల్ల అప్పు డప్పుడు శుభత్వాన్నిస్తాడు. మే 1వ తేదీ నుండి గురుడు సప్తమరాశిలో సంచారం శుభదాయకం. రాహుకేతువులు పంచమ, లాభస్థానా లలో సంచారం సామాన్యంగా ఉంటుంది. వీరికి ఆర్థిక విషయాలలో ఎదురుండదు. కుటుంబంలో గతంలో జరిగిన పొరపాట్లు సరిదిద్దుకునే అవకాశం లభిస్తుంది. మీ ఆశయాలు మంచివైనా వాటి సాధనలో కొందరు మోకాలడ్డుతారు. ఆస్తులు సమకూర్చుకోవడంలో నెలకొన్న స్తబ్ధత తొలగి ఊపిరిపీల్చుకుంటారు. దీర్ఘకాలికంగా నడుస్తున్న న్యాయపరమైన వివాదాలు కొలిక్కి వచ్చే సూచనలు. విద్యార్థులకు మంచి ఫలితాలు కనిపిస్తాయి. ఇంటి నిర్మాణం, తల్లి ఆరోగ్యం వంటి విషయాలలో కొంత ఆదుర్దా కనిపిస్తుంది. వ్యాపారులు గతంలో లేని లాభాలు పొందుతారు. ఉద్యోగస్తులు విధుల్లో సమర్థతను నిరూపించుకుంటారు. రాజకీయవేత్తలకు కొత్త బాధ్యతలు దక్కవచ్చు. పారిశ్రామికవేత్తలు, సాంకేతిక నిపుణుల కృషి సఫలీకృతమవుతుంది. మరుగునపడిన వారికి గుర్తింపు లభిస్తుంది. వ్యవసాయదారుల ఆశలు ఫలించి రెండు పంటలూ అనుకూలిస్తాయి. వైశాఖం, కార్తీకం, పుష్యమాసాలు మినహా మిగతావి విశేషంగా కలసివస్తాయి. వీరు శనీశ్వరునికి పరిహారాలు చేయడం, చండీపారాయణ మంచిది.

**ధనుస్సు : ఆదాయం-11, వ్యయం-5, రాజపూజ్యం-7, అవమానం-5.**

ఈ రాశివారికి ప్రథమార్థం విశేషంగా కలిసి వస్తుంది. ద్వితీయార్థంలో కొన్ని సమస్యలు తట్టుకుని మనోబలం పెంచుకుని ముందడుగు వేస్తారు. గురుని

షష్ఠమస్థితి, రాహువు అర్థాష్టమస్థితి వల్ల ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం మంచిది. ఆర్థికంగా కొంత వెనుకబడ్డా అవసరాలకు లోటు రాదు. భూసంబంధిత వివాదాలను పరిష్కరించుకోవడం వంటి ఫలితాలు ఉంటాయి. ఇతరుల మెప్పు కోసం కాకుండా మీకు ఉపయోగమైన నిర్ణయాలు తీసుకోండి. కుటుంబంలో ఎటువంటి అరమరికలు లేకుండా ఏ విషయాన్నైనా నిర్మొహమాటంగా చెబుతారు. ఇంటి నిర్మాణాలపై నిర్ణయాలు తీసుకుని ఆ దిశగా కదులుతారు.

విద్యార్థులకు వైద్యవిద్యావకాశాలు లభించే అవకాశాలున్నాయి. అక్టోబర్-జనవరి మధ్య కాలంలో గురుని వక్రస్థితి వల్ల శుభకార్యాల నిర్వహణ, సంతానసౌఖ్యం, ఆకస్మిక ధనలబ్ధి. వ్యాపారస్తులు స్వశక్తిని నమ్ముకుని అభివృద్ధి వైపు నడుస్తారు. ఉద్యోగస్తులకు ఉన్నతవర్గాలలో మంచి గుర్తింపు. రాజకీయవేత్తలు మునుపటి కంటే మెరుగైన అవకాశాలు దక్కించుకుంటారు. కళాకారులకు వద్దంటే అవకాశాలు అన్నట్లుగా ఉంటుంది. పారిశ్రామిక వేత్తలు, సాఫ్ట్‌వేర్ రంగాల వారు మరింత ప్రగతిని సాధిస్తారు. వ్యవసాయదారులకు మొదటి పంట కంటే రెండో పంట లాభసాటిగా ఉంటుంది. మహిళల ఆశలు నెరవేరతాయి. మార్గశిరం, పుష్యమాసాలు మినహా మిగతావి శుభదాయకం. వీరు గురునికి, రాహువునకు పరిహారాలు చేయడం ఉత్తమం.

**మకరం : ఆదాయం-14, వ్యయం-14. రాజపూజ్యం-3, అవమానం-1.**

ఈ రాశివారికి మే 1వ తేదీ నుండి గురుని పంచమకోణస్థితి అత్యంత శుభదాయకం. ఏలిననాటి శని నడుస్తున్నా సువర్ణమూర్తి కావడం అనుకూలం. రాహుకేతువులు కూడా శుభకారకులే. అనుకున్నది జాప్యం లేకుండా పూర్తి కాగలదు. ఆర్థిక విషయాలు మెరుగుపడతాయి. అయితే వివిధ రూపాలలో ఖర్చులు కూడా ఎదురవుతాయి. ఇతరులకు చేయూతనివ్వడంలో ముందడుగు వేస్తారు. వివాహాది శుభకార్యాలు, సంతాన సౌఖ్యం వంటి ఫలితాలు ఉంటాయి. విద్యార్థులకు విదేశీ విద్యలు, ఉద్యోగాలు దక్కుతాయి. ఎవరినీ నొప్పించని రీతిలో నిర్ణయాలు తీసుకుని ప్రశంసలు అందుకుంటారు. ఇంటి నిర్మాణ కల నెరవేరే సమయం. పెద్దవాహనాలు కొనుగోలు చేస్తారు. శని ప్రభావం కొంత ఆరోగ్యంపై పడొచ్చు. వ్యాపారస్తులు ఇబ్బడిముబ్బడిగా లాభాలు పొందుతారు. శాస్త్రసాంకేతిక వర్గాల వారు కొత్త పరిశోధనల ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తారు. రాజకీయవేత్తలకు పదవీయోగం, న్యాయపరమైన వివాదాల నుండి విముక్తి. పారిశ్రామికవేత్తలు, వైద్యులు ఆత్మవిశ్వాసంతో కార్యాలను చక్కదిద్దుతారు. కళాకారులకు అవకాశాలకు లోటు ఉండదు. కొందరికి అవార్డులు సైతం రావచ్చు. వ్యవసాయదారులు రెండుపంటలూ అనుకూలించి ఉత్సాహంతో గడుపుతారు. మహిళలకు మానసికంగా మరింత బలం చేకూరుతుంది. చైత్రం, ఆషాఢం, ఆశ్వయుజ మాసాలు మినహా మిగతావి మరింత అనుకూలం. వీరు శనీశ్వరునికి తైలాభిషేకాలు, ఆంజనేయ స్వామికి అర్చనలు చేయడం ఉత్తమం.

**కుంభం : ఆదాయం-14, వ్యయం-14, రాజపూజ్యం-6, అవమానం-1.**


ఈ రాశివారికి ఆదాయవ్యయాలు సమాన స్థాయిలో ఉంటాయి. గురుడు మే 1వ తేదీ నుండి చతుర్థంలో సంచారం వల్ల ఆర్థికంగా బలపడడానికి కఠోర పరిశ్రమ చేయాల్సి ఉంటుంది. శని జన్మరాశి సంచారం మానసిక ఒత్తిడులు, వ్యయప్రయాసలు కలిగిస్తుంది. రాహు కేతువులు సామాన్యమైన ఫలితాలే ఇస్తారు. ఖర్చుల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. తల్లి లేదా ఆమె తరపు వారితో విరోధాలు. విద్యార్థులకు శ్రమానంతరం అనుకూల ఫలితాలు రావచ్చు. ఉద్యోగార్థుల యత్నాలు కొలిక్కి వచ్చే సమయంలో న్యాయపరంగా శ్రమానంతరం కొన్ని అనుకూల ఫలితాలు. ద్వితీయార్థంలోఇంటి నిర్మాణ యత్నాలు నెరవేరతాయి. ఒక సందర్భంలో కాస్త సమస్యలు, ఇబ్బందులు ఎదురై కుదుపునకు గురైనా, ఆత్మబలమే తోడ్పడుతుంది. వ్యాపారస్తులు క్రమేపీ లాభాల బాటపడతారు. ఉద్యోగస్తులకు ద్వితీయార్థంలో విశేష గుర్తింపు లభిస్తుంది. పారిశ్రామిక వేత్తలు, వైద్యులు సేవలు విస్తృతం చేసి సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. రాజకీయవేత్తలకు పదవులు దక్కినా కొంత అసంతృప్తితోనే గడుపుతారు. కళాకారులు అందిన అవకాశాలు సద్వినియోగం చేసుకునే దిశగా అడుగులు వేస్తారు. వ్యవసాయదారులకు రెండోపంట కలసివస్తుంది. మహిళలకు మనోనిబ్బరం పెరిగి తదనుగుణంగా ముందుకు సాగుతారు. చైత్రం, ఆషాఢం, భాద్రపద మాసాలు తప్ప మిగతావి సానుకూలం. వీరు శనీశ్వరునికి, రాహుకేతువులకు పరిహారాలు చేయాలి.

**మీనం : ఆదాయంల-11, వ్యయం-5, రాజపూజ్యం-2, అవమానం-4.**


ఈ రాశివారికి గురుడు మే 1 నుండి తృతీయ రాశిలో సంచారం, శని వ్యయస్థితి, జన్మరాహువు, సప్తమంలో కేతువు సంచారం నామమాత్రంగా ఉంటుంది. వీరు అన్నింటా తగు జాగ్రత్తలు పాటిస్తూ దైవాన్ని స్మరిస్తూ ముందుకు సాగడం మంచిది. ఆర్థిక విషయాలు గందరగోళంగా మారి అవసరాలకు కూడా ఇబ్బందిపడాల్సి వస్తుంది. ఇతరుల వ్యవహారాలలో జోక్యం ద్వారా మాటపడతారు. ఎవరినీ అతిగా విశ్వసించకుండా మీ ఆలోచనల మేరకు అడుగులు వేయడం మంచిది. ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు పాటిస్తూ, ఎప్పటికప్పుడు వైద్య సలహాలు స్వీకరిస్తూ ఉండాలి. కుటుంబంలో మీ మాటంటే అంతగా పట్టించుకోని వైనం. ఏ వ్యవహారం చేపట్టాలన్నా ధైర్యం చాలక వెనుకడుగు వేస్తారు. రాహువు కారణంగా శత్రుబాధలు, మానసిక ఒత్తిడులు పెరుగుతాయి. భార్యాపుత్రుల తోనూ వివాదాలు నెలకొన్నా సర్దుబాటు చేసుకునే విధంగా యత్నిస్తారు. అయితే ఆత్మవిశ్వాసం పెంచుకుని పట్టుదల, నేర్పుగా సాగితే కొన్ని సమస్యలు అధిగమిస్తారు. ఇంటి నిర్మాణాలను మధ్యలో నిలిపి వేసే అవకాశం. సోదరీసోదరులతో సత్సంబంధాలు దెబ్బతినకుండా తగు విధంగా నడుచుకోవడం మంచిది. విద్యార్థులు ఎంత కష్టించినా ఫలితం కొంత నిరాశ కలిగిస్తుంది.

వ్యాపారస్తులు గతం కంటే లాభాలు తగ్గి ఆందోళన చెందుతారు. ఉద్యోగస్తులకు ఉన్నతాధికారుల బెదిరింపులు, పనిలో భారం సవాలుగా మారవచ్చు. పారిశ్రామికవేత్తలు, వైద్యులు సహనంతో ఉంటే కొంత అనుకూలత పొందుతారు. కళాకారులు అందివచ్చిన అవకాశాలు సైతం వదులుకుంటారు. అలాగే, కొన్ని అగ్రిమెంట్లు రద్దు చేసుకుంటారు. వ్యవసాయదారులకు పంటలు సాధారణ స్థాయిలో ఉంటాయి. పెట్టుబడులకు ఇబ్బంది ఉండదు. మహిళలు మానసిక ఆందోళనతో గడుపుతారు. చైత్రం, ఆశ్వయుజం, పుష్యమాసాలు సామాన్యంగా, మిగతావి మిశ్రమంగా ఉంటాయి. వీరు నిత్యం ఆంజనేయస్వామి స్తోత్రాలు పఠించడం మంచిది.

**సర్వేజనాః సుఖినోభవంతు....**



పూజ్య డాక్టర్‌జీ
1889-1940





హిందూ బంధువులకు
ఉగాది మరియు శ్రీరామ నవమి
శుభాకాంక్షలు
డా॥ కొత్తపల్లి శ్రీనివాస్
బిజెపి జిల్లా అధ్యక్షులు
కొమరం భీం ఆసిఫాబాద్


With Best Compliments From
Since 1969
NATH PETERS HYGEIAN LIMITED
Manufacturers of Disinfectants & Antiseptics
HY-DIS
SCENTED
PHENYLE
Pinki
GLO
WONDER CLOTH
EXCELLENT ABSORBING CAPACITY
SODIUM HYPOCHLORITE
SOLUTION
Fantoosh
PRINCE
NATH PETERS
HYGEIAN LIMITED
(An ISO 9001:2008 Certified Company)
Regd. Office : # 17-1-200, SAIDABAD, Hyderabad - 500 059, T.S.
Phone : 24534-523/524/525, FAX : +91-40-24530299
email : nathpeters@rediffmail.com | Website : www.nathpeters.com

mohan

# ASTARA®
THEHOMELINENSTORE




**ALL YOUR PREMIUM HOME NEEDS UNDER ONE ROOF**

**BEDDING | TABLE LINEN | TOWELS | BLANKETS | ACCESSORIES**

**Now Premium Bedlinen starts from**

**₹ 999 - ₹ 19,999**

* T&C apply

## MOHAN SPINTEX INDIA LIMITED
SPINNING | WEAVING | PROCESSING | HOMETEXTILES

www.astarahome.com

Now Open at:

Phoenix Mall Bangalore | Sarath city Mall Hyderabad | Gayathri Nagar Vijayawada | LakshmiPuram Guntur

Open for Franchise
+91 94948 19589
hello@astarahome.com
Follow us

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 22

